




ESTD: 1999

www.voodayam.com

# ఉదయం

హైదరాబాద్ | 25-04-2026 శనివారం | సంపుటి : 27 | సంచిక : 53 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal

Follow us on








జై తెలంగాణ

జై జై తెలంగాణ

## నవతెలంగాణ అభివృద్ధి ప్రధాతగా..
## అణగారిన వర్గాల ఆత్మగౌరవ పతాకగా..







# కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం

25 ఏప్రిల్ 2026, ఉదయం 9 గంటలకు

అద్వయ కన్వెన్షన్, మునీరాబాద్, మేడ్చల్

# బిజెపిలోకి ఆప్ ఎంపిలు

మొదటి పేజీ తరువాయి

**ప్రజా సమస్యలపై రాఘవ్ చద్దా దృష్టి**

2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ ఓటమి తర్వాత, చద్దా ఇటీవల పార్టీ ప్రధాన అజెండాకు క్రమంగా దూరమవుతున్నట్లు కనిపిస్తున్నారు. పార్టీ అజెండాకు బదులుగా, ఆయన వేతనంతో కూడిన పితృత్వ సెలవు కోసం వాదించడం, విమానాశ్రయాలలో అధిక ఆహార ధరలను ఎత్తి చూపడం వంటి విస్తృత ప్రజా ప్రయోజన సమస్యలపై దృష్టి సారించారు. అంతేకాకుండా, ఆయన గిగ్ వర్కర్ల హక్కులు, భారతదేశంలోని ప్రధాన నగరాల్లో తీవ్రమవుతున్న ట్రాఫిక్ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. అదనంగా, ఆయన పార్లమెంటులో ఋతుస్రావ పరిశుభ్రతపై దృష్టిని ఆకర్షించి, దానిని ఆరోగ్యం, విద్య, సమానత్వానికి సంబంధించిన విషయంగా అభివర్ణించారు. ముఖ్యంగా అస్సాం ఎన్నికల కోసం ఆప్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా నుండి ఆయనను తొలగించిన తర్వాత, పార్టీ కీలక సమస్యలతో ఆయన ప్రమేయం తగ్గడం ఆయన పార్టీ నుండి వైదొలగవచ్చనే ఊహాగానాలకు ఆజ్యం పోసింది.



**చద్దాపై ఆప్ విమర్శల దాడి**

చద్దాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ఆప్ నాయకుడు సంజయ్ సింగ్, ఆమ్ ఆద్మీ పార్టీయే చద్దాను ఎమ్మెల్యేగా చేసి, ఆ తర్వాత పార్లమెంటు సభ్యుడిగా ఉన్నత స్థానానికి చేర్చిందని, పార్టీ అతనికి ఎంతో ఇచ్చిందని పేర్కొన్నారు. చద్దా ఇప్పటికే బీజేపీలో హాయిగా కుదురుకుపోయాడని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలో ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతలు, పార్టీ నాయకత్వానికి చద్దా దూరంగా ఉంటున్నట్లు కనిపిస్తుండటంతో, ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఊహాగానాలు పెరుగుతున్న నేపథ్యం లో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. రాజేందర్ గుప్తా, అశోక్ మిట్టల్, స్వాతి మాలివాల్‌ల చరిత్రను చూడం డి.. ఆ పార్టీ వారి కోసం ఎంతో చేసింది అని సం జయ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ఎంపీలందరూ పంజాబ్ ప్రభుత్వాన్ని, అక్కడి ప్రజలను మోసం చేశారని ఆరో పిస్తూ, పంజాబ్ ప్రజలు వారిని ఎప్పటికీ క్షమించరని అన్నారు.

# సమ్మెపై చర్చలు అసంపూర్ణం

మొదటి పేజీ తరువాయి

ఆ సమయంలో అప్పటి పాలకులు ఎంత కఠినంగా ప్రవర్తించారో మీరందరూ చూశారన్నారు. గత పాలకుల మాదిరిగా తాము వ్యవహరించబోమని హామీ ఇచ్చారు. బడ్జెట్ సమావేశాలు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా బిల్లు, ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను, ఇతర మంత్రులు బిజీగా ఉన్న సమయంలో.. అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. దీంతో ఒక కార్మికుడిని కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత బాధాకరమనీ ఆ కుటుంబానికి ఇది తీరని లోటని సానుభూతి తెలిపారు. ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ మరణించడం చాలా బాధాకరం అన్నారు. వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా సరే, ప్రాణం అనేది అత్యంత విలువైందన్న ఆయన శంకర్ గౌడ్ మరణంతో ఆ కుటుంబం మొత్తం తలకిందులైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తరపున తాము, కార్మిక సంఘాల నేతలుగా మీరు సమిష్టిగా కార్మికులకు పిలుపునిద్దామన్నారు. ఆర్టీసీ మనందరి సంస్థ అన్న భట్టి.. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ముఖ్యంగా పేదలు, మహిళలకు రవాణా పరంగా ఉన్న ఏకైక మార్గం ఆర్టీసీ అన్నారు. వారందరినీ దృష్టిలో పెట్టుకుని, సంస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చి నిలబెట్టుకోవాల్సిన సామాజిక బాధ్యత మనపై ఉందన్నారు. ఆర్టీసీకి సంబంధించిన పాలనాపరమైన, విధానపరమైన నిర్ణయాలపై ఖచ్చితంగా చర్చిద్దామన్నారు. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

**సుహృద్భావ వాతావరణంలో చర్చలు..**

మంత్రులు ,ఆర్టీసీ జేఏసి మధ్య సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి. మంత్రుల బృందం..అన్ని సంఘాల అభిప్రాయాలను సవివరంగా నమోదు చేసుకున్నది. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు కమిటీ కి తమ సమస్యలు విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తమ దశాబ్దాల పెండింగ్ సమస్యలు ప్రజా ప్రభుత్వం తీర్చిందన్నారు. గత ప్రభుత్వం లో 55 రోజుల సమ్మె చేసిన తమకు ఎలాంటి హామీ నెరవేర్చకపోయిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం రాగానే రెండేళ్ల లోనే 2013 బాండ్స్ 280 కోట్లు క్లియర్ చేసిందని ,2017 కి సంబంధించి పీఆర్సీ ఇచ్చిందని ,పెండింగ్ డీఏ లు లేకుండా చేసిందని , సర్వీసు నుండి శాశ్వతంగా రిమూవ్ అయిన వాటికి త్రిసభ్య కమిటీ ద్వారా 270 మందికి ఉద్యోగాలు ఇచ్చిందనీ ,సిసిఎస్, పిఎఫ్ బకాయిలు తీర్చిందని తెలిపారు. యూనియన్ లు లేకపోవడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం జరగలేదని మంత్రులకు వివరించారు.

## నర్సంపేటలో ఉద్రిక్తతలకు బండి సంజయ్ కారణం

**ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** నర్సంపేటలో ఉద్రిక్తతలకు కేంద్రమంత్రి బండి సంజయ్ యే కారణమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి హోదాలో కొనసాగుతూ శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.



గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా స్పందించిందో అందరికీ తెలుసన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా శంకర్ గౌడ్ కుటుంబాన్ని కలిసి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. శంకర్ గౌడ్ కుటుంబం పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని, చనిపోయిన ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటామని సర్కార్ ప్రకటించిందన్నారు. సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూస్తుంటే.. బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ విప్ మండిపడ్డారు. సీఎం, మంత్రివర్గం అంతా.. ఆర్టీసీ కార్మికులు తొందరపడవద్దని విజ్ఞప్తి చేశారన్నారు. సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తుంటే.. బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు మాత్రం ఓట్లు వెతుక్కుంటున్నారని విమర్శించారు. దయచేసి ఆర్టీసీ కార్మికులు ఇలాంటి క్షుద్ర రాజకీయ పార్టీలను, నాయకులను నమ్మొద్దని.. కచ్చితంగా కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

## చరిత్రలో చీకటి రోజు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలిపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు.తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోవద్దని ఆర్టీసీ కార్మికులను కోరారు. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ అందరం కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదని, ఇది ముమ్మాటికీ రేవంత్ సర్కార్ చేసిన హత్యేనని ఆరోపించారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసీ కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం దుర్మార్గ చర్య అసహనం వ్యక్తం చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు.. బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసి కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్ట్ చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలన్నారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వంతో కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం తోనే ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం నేడు తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని పేర్కొన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## 8,500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి

మేనేజర్ ధాన్యం కొనుగోళ్లు,ఫైనాన్స్,మార్కెటింగ్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగినందున అదే స్థాయిలో ముందెన్నడూ లేని రీతిలో ఈ రబీ సీజన్ లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు.ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు.20 జిల్లాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని,సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాలో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. క్షేత్రస్థాయి నుండి వస్తున్న సమాచారం ప్రకారం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గాను 12 లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచేందుకు వీలుగా గోదాములు గుర్తించామని,మరో 20 లక్షల బాయిల్డ్ రైస్ ను నిలువ ఉంచేందుకు గాను జిల్లాల వారీగా కేటాయింపులు జరిపినట్లు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలుకు గాను కొనుగోలు కేంద్రాలలో 16 కోట్ల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమను త్వరితగతిన కొలిచేందుకు వీలుగా ప్యాడి క్లినర్లు,డ్రైయర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ కుడా ఆలస్యం జరగకుండా చూసేందుకు గాను సరిపడా హమాలిలను నియమించాలన్నారు.తూకం ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు దొర్ల కుండా చూసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా ప్రాంతంలో ఉన్న మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాట్లను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యాం తరలి రాకుండా ఉండేలా అంతర్ రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిఘాను తీవ్రతరం చేస్తున్నామన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కు సర్కార్ అండ

**తక్షణ సాయంగా రూ.10 లక్షలు • కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు**

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (ఎఎంఎస్) :** టీజీఎస్ఆర్టీసీ సమ్మెలో భాగంగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకుంటామని ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. ఆయన మృతి ఆర్టీసీ కార్మికుల్లో తీవ్ర ఆవేదన నింపిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ మేరకు నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అధికారిక ప్రకటన చేశారు. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన ఆర్డీవో ఉమారాణి.. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అందించే సహాయ సహకారాలను అందిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబం కావడంతో శంకర్ గౌడ్ కుటుంబానికి ఒక ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన వ్యక్తిగతంగా మరో రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. కాగా, గత 25 ఏళ్లుగా ఆర్టీసీలో డ్రైవర్‌గా సేవలందించిన శంకర్‌కు భార్య హేమలత, కుమార్తె షామిలి, కుమారుడు హేమంత్ ఉన్నారు. భార్య హేమలత దివ్యాంగురాలిగా తెలిసింది. సొంతిల్లు లేకపోవటంతో కూతురు స్వగ్రామం నర్సంపేట మండలం ముత్తోజిపేటకు తరలించారు. అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి శంకర్ గౌడ్‌కు నివాళి అర్పించారు.

**ముత్తోజిపేటలో ఉద్రిక్తత**

శంకర్ గౌడ్ మృతితో ముత్తోజిపేటలో ఉద్రిక్తత నెలకొంది. ఆయన మృతదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులర్పిస్తామని ఆర్టీసీ కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సైతం కార్మికులతో కలిసి శంకర్ గౌడ్ మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డిని అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్తుండగా బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొద్దిసేపు పోలీసులకు, వారికి మధ్య తోపులాట జరిగింది. కార్మికుల ఆందోళనతో ముత్తోజిపేటలో ఉద్రిక్తత కొనసాగింది. మరోవైపు శంకర్ గౌడ్ బలవన్మరణంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దుఃఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని.. వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు.

## సిఇసి తొలగింపుకి రాజ్యసభలో తాజా నోటీసు

మొదటి పేజీ తరువాయి

జనరల్‌కు ఒక కొత్త తీర్మాన నోటీసును సమర్పించారు, అని రమేష్ ఎక్స్‌పై చేసిన పోస్టులో పేర్కొన్నారు. మార్చి 15, 2026న, ఆ తదనంతరం ఆయన చర్యలు, చేసిన పొరపాట్ల ఫలితంగా వెలుగు చూసిన నిరూపితమైన దుష్ప్రవర్తన ఆధారంగా ఈ డిమాండ్ చేస్తున్నాం. ఇది భారత రాజ్యాంగంలోని అధికరణం 124(4)తో కలిపి చదివినప్పుడు అధికరణం 324(5) పరిధిలోకి వస్తుంది. అంతేకాకుండా, 'ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023'లోని సెక్షన్ 11(2), 'న్యాయమూర్తుల (విచారణ) చట్టం, 1968' పరిధిలోకి కూడా ఇది వస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై ప్రస్తుతం తొమ్మిది నిర్దిష్ట ఆరోపణలు ఉన్నాయని, అవి అత్యంత వివరంగా నమోదు చేశామని, వాటిని తిరస్కరించడానికో లేదా అణచివేయడానికో వీలు లేదని కాంగ్రెస్ నాయకుడు పేర్కొన్నారు. ఆ పదవిలో ఆయన కొనసాగడం రాజ్యాంగంపై జరిగిన దాడితో సమానం. ప్రధాన మంత్రి, హోంమంత్రి ఆదేశాల మేరకు తన కార్యకలాపాలను కొనసాగించేందుకు వీలుగా, ఈ వ్యక్తి ఇంకా తన పదవిలో కొనసాగుతుండటం అత్యంత సిగ్గుచేటు, అని రమేష్ అన్నారు. రాజ్యాంగంలోని నిబంధనలు, ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం, 2023, న్యాయమూర్తుల (విచారణ) చట్టం, 1968 లను ప్రస్తావిస్తూ, కుమార్‌ను తొలగించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయాలని ఆ నోటీసు కోరుతోంది. సీఈసీ చేసినట్లు ఆరోపించిన అనేక చర్యలు, లోపాలను ఎంపీలు ఉదహరించారు. ఇవన్నీ కలిపి తీవ్రమైన దుష్ప్రవర్తన కిందకు వస్తాయని వారు వాదిస్తున్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్షపాతంగా అమలు చేయడం, ఒక రాజకీయ పార్టీని లక్ష్యంగా చేసుకుని బహిరంగ వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడం, పరిపాలనాపరమైన లోపాలు వంటి ఆరోపణలు ఇందులో ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున, ఏప్రిల్ 18న ప్రధానమంత్రి టెలివిజన్‌లో చేసిన ప్రసంగానికి సంబంధించిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు కీలకమైనవి. రాజకీయ పార్టీలు, సంబంధిత పౌరుల ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, ఈ నోటీసు జారీ చేసిన తేదీ నాటికి, జ్ఞానేష్ కుమార్ ఆ ఫిర్యాదులలో దేనికీ ఎటువంటి షో-కాజ్ నోటీసు, సలహా లేదా బహిరంగ స్పందన లేదు అని పేర్కొంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లలో ఓటర్ల జాబితా సవరణల నిర్వహణపై ఇది తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించడం, సందేహాస్పద ప్రమాణాలను ఉపయోగించడం వంటి ఆరోపణలను ప్రస్తావిస్తూ, దీనిని సామూహిక ఓటు హక్కు రద్దుగా అభివర్ణించింది. దీంతో పాటు, ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపైనా ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యలు రాజ్యాంగ అధికార పరిధిని అతిక్రమించాయని వారు ఆరోపించారు. కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ, డీఎంకే, వామపక్ష పార్టీలు, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ), ఆర్‌జేడీ, ఐయూఎంఎల్ వంటి ప్రతిపక్ష పార్టీలతో పాటు ఏకీభావం కలిగిన పార్టీల సభ్యులు ఈ నోటీసుపై సంతకాలు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. లోక్‌సభ, రాజ్యసభలలో ప్రతిపక్ష ఎంపీలు



సమర్పించిన ఇలాంటి నోటీసులను ఆయా సభల అధ్యక్షులు తిరస్కరించిన కొద్ది రోజులకే ఈ చర్య చోటుచేసుకుంది. పార్లమెంటులో ఒక సీఈసీని తొలగించాలని కోరుతూ నోటీసు సమర్పించడం ఇదే మొదటిసారి. తమ మునుపటి నోటీసులలో, ప్రతిపక్షం సీఈసీ కుమార్ స్వేచ్ఛ, రాజ్యాంగ విశ్వసనీయతను కాపాడటంలో విఫలమయ్యారని', 'కార్యనిర్వాహక వర్గం అదుపులో' పనిచేస్తున్నారని ఆరోపించింది. అయితే, దాదాపు ఇలాంటి ప్రతిస్పందనలలోనే, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఆ నోటీసులను తిరస్కరించారు. ఒకవేళ ఆ ఆరోపణలు నిజమని భావించినప్పటికీ, ఆయనను తొలగించడానికి అవసరమైన 'దుష్ప్రవర్తన' అనే ఉన్నత రాజ్యాంగ ప్రమాణానికి అవి సరిపోవని వారు పేర్కొన్నారు. కుమార్‌పై ఉన్న ఆరోపణలపై విచారణ జరిపేందుకు, ఆ నోటీసును స్వీకరించి, ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షం రాజ్యసభ ఛైర్మన్‌ను కోరింది. విచారణ ఫలితం వెలువడే వరకు ఎన్నికల సంబంధిత విధుల నుంచి కుమార్‌ను తప్పించాలని కూడా అది కోరింది. ఈ తీర్మానాన్ని స్వీకరించి, తదనంతరం పార్లమెంటు ఉభయ సభలు అవసరమైన ప్రత్యేక మెజారిటీతో ఆమోదిస్తే, అది సీఈసీ పదవి నుంచి కుమార్‌ను తొలగించడానికి దారితీయవచ్చు.

# బెంగాల్ హక్కులను హరించే కుట్ర

**కోల్‌కత, ఏప్రిల్ 23 (వుదయం):** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం బీజేపీపై విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రాజకీయాలను నియంత్రించడానికి, ప్రజలను విభజించడానికి, సంస్కృతిని వక్రీకరించడానికి ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, అటువంటి ప్రయత్నాలను ప్రతిఘటిస్తామని ఆమె స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో కీలకమైన అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ ముగిసిన మరుసటి రోజు, రాష్ట్ర గుర్తింపును కాపాడుకోవాలనే ప్రజల దృఢ సంకల్పం వల్లే అధిక సంఖ్యలో ఓటింగ్ నమోదైందని ఎక్స్‌పై చేసిన పోస్టులో పేర్కొన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై పరోక్ష దాడి చేస్తూ, రాష్ట్రాన్ని ఢిల్లీ నుండి నడపడం గానీ, శాసించడం గానీ జరగదని ఆమె నొక్కి చెప్పారు. బెంగాల్‌ను, దాని గుర్తింపును, దాని భవిష్యత్తును కాపాడుకోవడానికి చౌరంగీ, భవానీపూర్, జాదవ్‌పూర్, టోలీగంజ్‌లలో ప్రజలు స్పష్టమైన సంకల్పంతో, దృఢ నిశ్చయంతో, ఐక్యంగా తరలిరావడాన్ని నేను చూశాను. ఢిల్లీ నుంచి బెంగాల్‌ను పాలించగలమని, దాని రాజకీయాలను శాసించగలమని, దాని ప్రజలను విభజించగలమని, దాని సంస్కృతిని వక్రీకరించగలమని నమ్మే వారు తీవ్రంగా పొరబడుతున్నారు. ఈ నేలకు చిరకాల జ్ఞాపకశక్తి, బలమైన వెన్నెముక ఉన్నాయి, అని ఆమె ఎక్స్‌పై చేసిన పోస్టులో పేర్కొన్నారు. బెంగాల్‌ను బలహీనపరిచే ప్రయత్నాలకు ప్రజాస్వామ్య ప్రతిఘటన ఎదురవుతుందని ఆమె మరింతగా స్పష్టం చేశారు. బెంగాల్ హక్కులను లాక్కోవడానికి, ఒక అజెండాను రుద్దడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బెంగాల్ హక్కులను లాక్కోవడానికి, తమ అజెండాను రుద్దడానికి ఢిల్లీలో కూర్చుని కుట్రలు పన్నుతున్న వారు ఒక విషయం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. బెంగాల్ ప్రజలు గమనిస్తున్నారు, వారు తమ ఓటు ద్వారా స్పందిస్తారు. బెంగాల్‌ను బలహీనపరిచే ప్రతి ప్రయత్నానికి గట్టి ప్రజాస్వామ్య ప్రతిఘటన ఎదురవుతుంది. బెంగాల్‌ను బలహీనపరిచి, నియంత్రించేందుకు జరుగుతున్న వ్యవస్థీకృత ప్రయత్నాన్ని ప్రతిఘటించడమే ఈ ఎన్నికల ముఖ్య ఉద్దేశం, అని ఆమె అన్నారు.

అధికారంలో ఉన్న టీఎంసీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి బెనర్జీ మాట్లాడుతూ, నిరంతర అడ్డంకులు ఉన్నప్పటికీ బెంగాల్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ప్రజలు విభేదాలకు అతీతంగా ఎదిగి, బెంగాల్ గుర్తింపు కోసం మరోసారి టీఎంసీకి ఏకగ్రీవంగా ఓటు వేయాలని ఆమె కోరారు. నిరంతర ఆటంకాలు ఉన్నప్పటికీ బెంగాల్‌లో అభివృద్ధి ప్రతి గడపకు చేరింది. మా సంక్షేమ పథకాలు ప్రజల జీవనాధారం. ఏ శక్తీ దానిని ప్రజల నుండి దూరం చేయలేదు. పురోగతికి, శాంతికి, గౌరవానికి ప్రతీకగా బెంగాల్ నేడు గర్వంగా నిలబడింది. ప్రజల ప్రేమ, నమ్మకమే మా అతిపెద్ద బలం. అవే మమ్మల్ని ముందుకు నడిపిస్తాయి మరియు బెంగాల్‌ను బలహీనపరిచే ప్రతి ప్రయత్నాన్ని ఓడిస్తాయి, అని ఆమె తన పోస్టులో రాశారు.

ప్రతి పౌరుడు విభేదాలకు అతీతంగా, ఐక్యంగా నిలబడి, బెంగాల్ భాష, సంస్కృతి, భవిష్యత్తును పరిరక్షించడానికి ఓటు వేయాలని నేను కోరుతున్నాను. చౌరంగీలో నైనా బందోపాధ్యాయకు, జాదవ్‌పూర్‌లో దేబబ్రత మజుందార్‌కు, టోలీగంజ్‌లో అరూప్ బిస్వాస్‌కు ,ప్రతి 'మా-మాటి-మనుష్' అభ్యర్థికీ ఓటు వేయండి, అని ఆమె కోరారు. భారత ఎన్నికల సంఘం తాజా గణాంకాల ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ పోలింగ్‌లో 91.91 శాతం అత్యధిక ఓటింగ్ నమోదైంది. రెండవ దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## సొరంగమార్గం భద్రత పై నివేదిక సమర్పణ

ఇ ఎన్ సి రమేష్ బాబు సొరంగ మార్గం తవ్వకాల నిపుణుడు పరిక్షిత్ మెహ్రా,ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్త సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్.జి.ఆర్.ఐ రూపొందించిన నివేదిక పై మంత్రి మాట్లాడారు. ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకాల సమయంలో జరిగిన దురదృష్టకర సంఘటన పునరావృతం కాకుండా ఉండేందుకే తవ్వకాల సమయంలో అనుసరించాల్సిన భద్రతా ప్రమాణాలపై ఎన్.జి.ఆర్.ఐ తో సమగ్రంగా సర్వే నిర్వహినట్లు ఆయన తెలిపారు.తవ్వకాల సమయంలో ముందస్తుగా ప్రమాదవకాశాలను గుర్తించేందుకు వీలుగా ఈ సంస్థ సీస్మిక్ ఇమేజింగ్,ఎలక్ట్రికల్ రెసిస్టివిటి టొమోగ్రఫీ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించినట్లు ఆయన వివరించారు.సొరంగ మార్గం తవ్వకాలలో కార్మికుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మొదట ప్రాధాన్యతాంశంగా పెట్టుకుందన్నారు.అందుకు తగినట్లు గానే ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్తల మార్గదర్శనానికి అనుగుణంగానే సొరంగ మార్గం తవ్వకాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఎన్.జి.ఆర్.ఐ రూపొందించిన నివేదిక లో స్ట్రెస్ జోన్ లు,నీటి ఊరటలతో పాటు సొరంగమార్గం పై భాగం తదితర అంశాల పై ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్తలు సమగ్రంగా అధ్యయనం జరిపారని ఆయన తెలిపారు.

## మైనర్ గర్భం తొలగింపుకి సుప్రీం అనుమతి

మొదటి పేజీ తరువాయి

గర్భాన్ని కొనసాగించకూడదని, దానితో పాటు వచ్చే అన్ని వైద్యపరమైన ప్రమాదాలను ఎదుర్కొని గర్భాన్ని తొలగించుకోవాలని ఆమె తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించాలి. అంతేగానీ, అటువంటి గర్భిణీ స్త్రీని గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయకూడదు, అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసులలో కోర్టులు నిత్యం అనుమతి నిరాకరిస్తే, మైనర్లు అసురక్షిత, చట్టవిరుద్ధమైన అబార్షన్ పద్ధతులను ఆశ్రయించవచ్చని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. అవాంఛిత గర్భాన్ని బలవంతంగా కొనసాగించడం వల్ల మైనర్ మానసిక ఆరోగ్యం, విద్యావకాశాలు, సామాజిక హోదా, సమగ్ర అభివృద్ధిపై దీర్ఘకాలిక పరిణామాలు ఉంటాయని కూడా అది పేర్కొంది. ఎంపిటి చట్టం ప్రకారం నిర్దేశించిన చట్టబద్ధమైన కాలపరిమితి దాటిన తర్వాత వైద్యపరంగా గర్భవిచ్ఛేదం చేయడానికి అనుమతి కోరుతూ మైనర్ బాలిక తల్లి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. పరస్పర అంగీకారంతో ఇద్దరు మైనర్ల మధ్య సంబంధం కారణంగా గర్భం వచ్చినప్పటికీ, బాలిక గర్భాన్ని కొనసాగించడానికి ఇష్టపడకపోవడాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అందువల్ల, అవసరమైన అన్ని వైద్యపరమైన భద్రతా చర్యలకు లోబడి, న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో వైద్యపరంగా గర్భాన్ని తొలగించుకోవడానికి ఆమెకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మొదట 1971లో రూపొందించి, ఆ తర్వాత 2021లో సవరించిన ఎం.టి.పి చట్టం, 20 వారాల వరకు మహిళలందరూ చట్టబద్ధంగా గర్భవిచ్ఛేదం చేయించుకోవడానికి అనుమతిస్తుంది. మానసిక వేదన, అత్యాచారం, లైంగిక దాడి, ఆరోగ్య సమస్యలు మొదలైన కారణాల వల్ల మహిళలకు ఇది మరింత పొడిగింపును ఇస్తుంది.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసిందని చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చిందన్నారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసిందని అన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతో పాటు వారి సమస్యలు పరిష్కరించక పోవడంతోనే ఈ దారుణ పరిస్థితి ఎదురైందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం శంకర్ గౌడ్ కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలన్నారు. ఆర్టీసీ కార్మికులు ముందుగానే నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, భారతీయ జనతా పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసిందని రాంచందర్ రావు గుర్తు చేశారు. 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేశారన్నారు. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో 110 సీట్లు గెలుస్తాం

**కోల్‌కతా, ఏప్రిల్ 24 (వుదయం):** పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నిర్ణయాత్మక విజయం దిశగా పయనిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 152 స్థానాలలో 110 గెలుచుకొని రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నొక్కి చెప్పారు. తమను గెలిపిస్తే, బీజేపీ బెంగాలీ మాట్లాడే ముఖ్యమంత్రిని నియమిస్తుందని కూడా ఆయన అన్నారు. ఏప్రిల్ 23న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీగా పోలింగ్ నమోదైన తర్వాత షా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్గత సమాచారాన్ని ఉటంకిస్తూ, ఎన్నికల ఫలితాల స్వరూపం అప్పుడే రూపుదిద్దుకోవడం ప్రారంభమైందని షా పేర్కొన్నారు. మాకు అందిన సమాచారం ప్రకారం, బెంగాల్ ప్రజలు మొదటి దశలోనే తమ భవిష్యత్తును నిర్ణయించుకున్నారు. 16 జిల్లాల్లోని 52 స్థానాలకు 92.98 శాతం పోలింగ్ నమోదు కావడం అంటే—దీదీ ప్రభుత్వం దిగిపోవడం ఖాయమని, బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని, భయం తొలగిపోయి, విశ్వాసం నెలకొనబోతోందని అర్థం, అని ఆయన వ్యాఖ్యానించారు. నిన్న రాత్రి కమిటీ సభ్యులు నిర్వహించిన అంచనా ప్రకారం, 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా స్థానాలను గెలుచుకోబోతోంది అని ఆయన పేర్కొన్నారు. దీని అర్థం ఏమిటంటే, రెండో దశ ఎన్నికల తర్వాత, బెంగాల్‌లో మేము పూర్తిగా బీజేపీ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేయబోతున్నాం, అని షా జోడించారు.

**అధిక పోలింగ్ శాతం మార్పు కావాలన్న ఆకాంక్షకు సంకేతం**

మొదటి దశ పోలింగ్‌ను ప్రస్తావిస్తూ, ఓటర్లు భారీ సంఖ్యలో తరలిరావడం మార్పు కావాలన్న వారి ఆకాంక్షకు సంకేతమని హోం మంత్రి అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య మద్దతుదారులకు అధిక పోలింగ్ శాతం ప్రోత్సాహకరంగా ఉందని షా పేర్కొన్నారు మరియు పాల్గొన్న ఓటర్లను అభినందించారు. మీరు భయం నుంచి విశ్వాసం దిశగా చాలా విజయవంతమైన ప్రయాణాన్ని ప్రారంభించారు, రెండవ దశ ఓటర్లు కూడా ఈ భయం నుంచి విశ్వాసం దిశగా ప్రయాణాన్ని కొనసాగిస్తారు, అని ఆయన అన్నారు. పోలింగ్ ప్రక్రియను చాలావరకు శాంతియుతంగా నిర్వహించినందుకు ఎన్నికల సంఘం, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సిఎపిఎఫ్‌లు) , రాష్ట్ర యంత్రాంగాన్ని ప్రశంసిస్తూ షా పోలింగ్ నిర్వహణను కొనియాడారు. ఎందుకంటే, బెంగాల్ చరిత్రలో సుదీర్ఘ కాలం తర్వాత—(ఎన్నికల సమయంలో) ఒక్క వ్యక్తి కూడా మరణించలేదు. ఈ తరహా ఎన్నికలు జరగడం నిజంగానే ఒక అద్భుతం, అని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు పోలింగ్ శాతం పరంగా పశ్చిమ బెంగాల్ అగ్రస్థానంలో నిలిచింది. పలు జిల్లాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మిగిలిన నియోజకవర్గాల్లో ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.






ESTD: 1999

www.voodayam.com

# వుదయం








హైదరాబాద్ | 25-04-2026 శనివారం | సంపుటి : 27 | సంచిక : 53 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on


# సమ్మెపై చర్చలు అసంపూర్ణం

## సామరస్యంగా పరిష్కరించుకుందాం, ఆత్మహత్యలకు పాల్పడవద్దు : డిప్యూటీ సిఎం భట్టి

సిఎం సహా మేమంతా ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో ఉండగా సమ్మె నిర్ణయం తీసుకున్నారు • మాది ప్రజా పాలన, ఎవరినీ శత్రువులుగా చూడం • పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ చిన్నాభిన్నమైంది • గత పాలకులు ఎంత కఠినంగా ప్రవర్తించారో మీకు తెలుసు • శంకర్ గౌడ్ మరణంతో ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది • ప్రభుత్వం, కార్మిక నేతలు కలిసి ఇటువంటి విషాదాలను ఆపాలి • ఇటువంటివి మళ్లీ జరుగకుండా ప్రభుత్వం తరపున మేము, కార్మికుల తరపున మీరు కలిసి కార్మికులకు పిలుపునిద్దాం • కార్మిక సంఘాల నేతలతో మంత్రుల కమిటీ చర్చల తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి



### శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణం రూ. 10 లక్షలు

### ఒకరికి ఉద్యోగం

### ఇందిరమ్మ ఇల్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి తప్ప, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. సమస్య ఎంత క్లిష్టమైనదైనా సరే.. కూర్చుని మాట్లాడుకుంటే ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇది మన ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం. తెలంగాణలో ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం మా ప్రభుత్వానికి లేదన్నారు. ఆర్టీసీ అనేది మన రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అన్న భట్టి... ఇతర రాష్ట్రాల్లో సంస్థల పరిస్థితి వేరుగా ఉన్నా, మన సంస్థను మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల కమిటీ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క కార్మిక సంఘ నేతలతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు ఆర్టీసీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొందని చెప్పారు. పాలనాపరంగా సంస్థ చిన్నాభిన్నమైందన్న ఆయన. ఆనాడు పరిస్థితులను తట్టుకోలేక కార్మికులు సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు.


ముత్తోజిపేటలో శంకర్ గౌడ్ అంత్యక్రియలు

మిగతా 2లో

# మిలీనియం మార్చ్ కేసులు కొట్టివేత

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్‌లో 2011లో జరిగిన మిలీనియం మార్చ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై నమోదైన క్రిమినల్ కేసులను హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ తీర్పుతో వారికి న్యాయపరంగా పెద్ద ఊరట లభించింది. వివరాలలో కెళితే.. 2011 మార్చిలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మిలీనియం మార్చ్ పేరుతో భారీ ఆందోళన జరిగింది. ఈ నిరసన కార్యక్రమం సమయంలో కొన్ని మీడియా వాహ నాలు, కెమెరాలు, ఓబీ వ్యాన్లు ధ్వంసం అయ్యాయని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు సమయంలో ఆ ఉద్యమంలో పాల్గొన్న నేతలపై కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసు రాజకీయంగా కూడా పెద్ద చర్చకు దారి తీసింది. అయితే, వీరు ప్రత్యక్షంగా ఘటనల్లో పాల్గొన్నారని చెప్పేందుకు తగిన ఆధారాలు లేవని వారి తరఫు న్యాయవాదులు వాదించారు.

**కోర్టులో వాదనలు..** ఈ కేసులో న్యాయవాది రమణారావు వాదనలు వినిపిస్తూ, పిటిషనర్లకు ఈ ఘటనలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వారు ఆందోళనకు నాయకత్వం వహించినా, ఆస్తి నష్టం జరిగిన ఘటనలకు ప్రత్యక్ష బాధ్యత లేదని న్యాయస్థానానికి తెలిపారు. దీర్ఘకాల విచారణ అనంతరం, ఆయా ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. తాజా తీర్పులో, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో వారికి ఎలాంటి క్రిమినల్ బాధ్యత లేదని స్పష్టం చేసింది.

# నేడే కవిత పార్టీ అవతరణ




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మునీరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు పార్టీ జెండాను ఆవిష్కరించనున్న కల్వకుంట్ల కవిత ఆ తరువాత దాదాపు గంటన్నరపాటు ప్రసంగం సభ ప్రధాన ద్వారానికి ప్రజా కవి కాళోజీ పేరు, ఇతర ద్వారాలకు రాణిరుద్రమ, మారోజు వీరన్న, చాకలి ఐలమ్మల పేర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ప్రకటనకు సర్వం సిద్ధమైంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ (ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాంగణం) తెలంగాణ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించడానికి సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది. రెండు దశాబ్దాల క్రితం తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో సంస్కృతిక విప్లవానికి ఊతకర్రగా నిలుస్తూ తెలంగాణ జాగృతిని స్థాపించిన కల్వకుంట్ల కవిత 20 ఏళ్ల తన ప్రజా జీవితంలో ఎన్నో మైలు రాళ్లను చేరుకున్నారు.. మరెన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం స్వీయ రాజకీయ శక్తికి నేడు కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నారు. మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ సెంటర్ తో పాటు దానిని ఆనుకునే ఉన్న 20 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ సభా ప్రాంగణం నుంచి కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నారు.

**34 వంటకాలతో..** క్యాడర్, అతిథులకు 34 వంటకాలతో తెలంగాణ రుచులతో భోజనాలు నూతన పార్టీ ప్రకటన అనంతరం పార్టీ కార్యకర్తలు, అతిథులకు తెలంగాణ రుచులతో భోజనాలు వడ్డించనున్నారు. మధ్యాహ్న భోజనం కోసం 34 రకాల వంటకాలను సిద్ధం చేశారు.




**నాన్ వెజ్ లో..** తలకాయ కూర, బోటీ ఫ్రై, తెలంగాణ మటన్ కర్రీ, నాటు కోడి పులుసు, బొమ్మిడాయల పులుసు, హైదరాబాదీ చికెన్ దమ్ బిర్యానీ, మిర్చి కా సాలాన్, ఎగ్ ఇగురు వడ్డించనున్నారు. వెజిటేరియల్ లో బగరా బైంగన్ మసాలా కర్రీ, కందగడ్డ ఫ్రై, పాల కూర, మామిడి పప్పు, ఆలూ టామాటా, చామగడ్డ పులుసు, కట్ చారు సిద్ధం చేయనున్నారు. తెలంగాణ ప్రత్యేక వంటకాలుగా పేరుగాంచిన మక్క గారెలు, జొన్న రొట్టె, సర్వపిండి, బూరెలు, అరిసెలను కూడా మెనులో చేర్చారు. వీటితో పాటు బగరా రైస్, వైట్ రైస్, సాంబర్, రోటి పచ్చడి, దోస, ఆవకాయ, మిర్చి బజ్జి, పచ్చి పులుసు, పపడ్, పెరుగు, రైతా కూడా ఉండనున్నాయి. మజ్జిగ, రాగి అంబలి కూడా పార్టీ అవిర్భావ సభలో అందుబాటులో ఉంటాయి. డిజర్ట్‌లో బటర్ స్కాచ్ ఐస్క్రీమ్, షాహి తుక్ డా, జిలేబీ పెట్టనున్నారు.

# బిజెపిలోకి ఆప్ ఎంపిలు

## రాజ్యసభలోని ఆరుగురు సహచరులతో కమలం పార్టీలో చేరిన రాఘవ చద్దా

### బిజెపిలో చేరుతున్నట్టు ప్రకటన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (వుదయం) :** ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. రాజ్యసభ డిప్యూటీ నాయకుడిగా రాఘవ్ చద్దాను తొలగించి, మరొకరిని నియమించిన కొద్ది రోజులకే పార్టీ చీలిపోవడం అర్వింద్ కేజ్రీవాల్‌కి ఊహించని దెబ్బ. మరొక ఆరుగురు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలతో కలిసి రాఘవ్‌చద్దా పార్టీకి రాజీనామా చేసి, భారతీయ జనతా పార్టీలో (బిజెపి) విలీనం అవుతున్నట్టు ప్రకటించారు. సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్‌తో కలిసి విలేకరుల సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ, నా రక్తం, చెమటలతో నేను పోషించి, నా యవ్వనంలోని 15 ఏళ్లను అంకితం చేసిన ఆప్ పార్టీ, తన సూత్రాలు, విలువలు, మౌలిక నైతికత నుండి పక్కదారి పట్టింది. ఇప్పుడు ఈ పార్టీ దేశ ప్రయోజనాల కోసం కాకుండా, కేవలం తన స్వప్రయోజనాల కోసమే పనిచేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా, 'సరైన పార్టీలో లేని సరైన వ్యక్తిని' నేనని నాకు అనిపిస్తూ వచ్చింది. కాబట్టి, ఈ రోజు నేను ఆప్ నుండి వైదొలుగుతూ, ప్రజలకు మరింత చేరువవుతున్నానని ప్రకటిస్తున్నాను, అని పేర్కొ న్నారు. పార్టీకి చెందిన ఆరుగురు నాయకులు – స్వాతి మాలివాల్, హర్‌భజన్ సింగ్, సందీప్ పాఠక్, విక్రమ్ సాహ్నే, రాజేందర్ గుప్తా కూడా ఆప్‌కు రాజీనామా చేశారు.

### రాజ్యసభ ఉప నాయకుడిగా చద్దాను తొలగించిన ఆప్

ఈ నెల ఆరంభంలో, రాజ్యసభలో తమ పార్టీ ఉప నాయకుడిగా రాఘవ్ చద్దాను తొలగించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారికంగా రాజ్యసభ సచివాలయానికి తెలియజేసింది. సభలో మాట్లాడటానికి ఆయనకు సమయం కేటాయించవద్దని కూడా ఆ పార్టీ కోరింది. పంజాబ్ నుండి ఏడుగురు, ఢిల్లీ నుండి ముగ్గురు సభ్యులతో కలిపి, రాజ్యసభలో ఆప్ కు మొత్తం 10 మంది సభ్యులు ఉన్నారు.

మిగతా 2లో

## సొరంగ మార్గం భద్రత పై నివేదిక సమర్పణ

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం తవ్వకాలలో అనుకరించాల్సిన భద్రతా ఏర్పాట్లపై నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సమగ్రంగా రూపొందించిన నివేదికను ఎన్.జి.ఆర్.ఐ ప్రధాన శాస్త్ర వేత్త సత్యానారాయణ... రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుక్ర వారం రాష్ట్ర సచివాలయంలో అందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్.జి.ఆర్.ఐ సంస్థను అభినందించడంతో పాటుఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ పనుల పురోగతితో పాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో బాగమైన మేడి గడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ ల పునరుద్ధరణకు గాను ఎన్.జి.ఆర్.ఐ ఆధ్వర్యంలో భూపరిశోధన(సాయిలు టెస్ట్) భాగస్వామ్యం కావాలన్నారు. మిగతా 2లో

# 8,500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కొనుగోళ్లు వేగవంతం చేయండి

90 లక్షల మెట్రిక్ టన్నులు కొనడానికి సన్నద్ధం

ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మౌలిక సదుపాయాలతో సహా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించేందుకు రవాణ వసతి ఏర్పాటు : మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :** రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుతుండడంతో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు, జెనరల్

మిగతా 2లో

## సిఇసి తొలగింపుకి రాజ్యసభలో తాజా నోటీసు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (వుదయం):** కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష పార్టీలుప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ శుక్రవారం రాజ్యసభలో కొత్త నోటీసును సమర్పించాయి. కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్, టిఎంసి నాయకురాలు సాగరిక ఘోష్‌లు రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు సమర్పించిన నోటీసులో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 18న చేసిన జాతినుద్దేశించి ప్రసంగంపై వచ్చిన ఫిర్యాదుల పట్ల ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకపోవడంతో సహా, ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై (సిఇసి) కొత్త ఆరోపణలను ప్రస్తావించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ, భారత రాష్ట్రపతికి ఒక సవివరమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు రాజ్యసభలో 73 మంది ప్రతిపక్ష ఎంపీలు ఇప్పుడే తమ సెక్రటరీ

మిగతా 2లో

## పశ్చిమ బెంగాల్‌లో 110 సీట్లు గెలుస్తాం

• అధిక పోలింగ్ శాతం దానికే సంకేతం
• కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## చరిత్రలో చీకటి రోజు

• ఆర్టీసీ డ్రైవర్ల ఆత్మ హత్యయత్నాలు బాధాకరం
• ఇన్ని విషాదకర సంఘటనలు జరిగినా కాంగ్రెస్ పాలకుల్లో చలనం లేకపోవడం ఆందోళనకరం
• బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం



శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వమే కారణం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

## బెంగాల్ హక్కులను హరించే కుట్ర



• ప్రజలను విభజించడానికి, సంస్కృతిని వక్రీకరించడానికి బిజెపి ప్రయత్నిస్తోంది • బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ

# మైనర్ గర్భం తొలగింపుకి సుప్రీం అనుమతి

మహిళ ఇష్టానికి విరుద్ధంగా గర్భం కొనసాగింపజేయలేరు

బలవంతం చేయడం న్యాయం కాదు, ఏడు నెలలకు పైగా గర్భంతో ఉన్న 15 యేళ్ల బాలిక వైద్యపరంగా గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (వుదయం) :** ఏడు నెలలకు పైగా గర్భంతో ఉన్న 15 ఏళ్ల బాలికకు వైద్యపరంగా గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతిస్తూ, ఒక మహిళను తనకు ఇష్టం లేని గర్భాన్ని కొనసాగించేలా బలవంతం చేయలేమని సుప్రీం కోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ఏ న్యాయస్థానం కూడా ఒక మహిళను, ముఖ్యంగా మైనర్‌ను, ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా గర్భాన్ని పూర్తి కాలం మోయమని బలవంతం చేయకూడదని, అటువంటి ఒత్తిడి తీవ్రమైన మానసిక, భావోద్వేగ, శారీరక క్షోభకు కారణమవుతుందని న్యాయమూర్తులు బి.వి. నాగరాత్న, ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. వైద్యపరంగా గర్భాన్ని తొలిగించుకునేందుకు మైనర్‌కు అనుమతిస్తూ, అవాంఛిత గర్భాల విషయంలో దానిని కొనసాగించమని ఆదేశించడం ఆమె గౌరవాన్ని, స్వయంప్రతిపత్తిని, దీర్ఘకాలిక శ్రేయస్సును దెబ్బతీస్తుందని ధర్మాసనం పేర్కొంది. తీవ్రమైన మానసిక, శారీరక క్షోభకు కారణమయ్యే అవాంఛిత గర్భాల కేసులను ఎదుర్కొన్నప్పుడు, న్యాయస్థానాలు వైద్యపరమైన గర్భవిచ్ఛేద చట్టం (ఎంటిపి) కింద ఉన్న విధానపరమైన, చట్టపరమైన పరిమితుల కంటే గర్భిణీ స్త్రీ కోరికలకు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ధర్మాసనం అభిప్రాయపడింది. గర్భాన్ని కొనసాగించి, బిడ్డకు జన్మనివ్వమని ఆమెను బలవంతం చేస్తే, దాని పర్యవసానం ప్రతికూలంగా ఉంటుంది. అవాంఛిత గర్భం, గర్భిణీ స్త్రీ మనస్తత్వం పుట్టబోయే బిడ్డపై కూడా ప్రభావం చూపుతాయి. మిగతా 2లో




"నేను ఈ పార్టీ వ్యవస్థాపక సభ్యుడిని. మేము పూర్తి అంకితభావంతో పంజాబ్, ఢిల్లీ, ఇతర ప్రాంతాలలో ఈ పార్టీని స్థాపించాము. నేడు, ఆప్ అవినీతిమయమై, రాజీపడి పోయింది. ప్రస్తుత ఆప్, ఆనాటి పార్టీ కాదు. ఆప్ చేస్తున్న తప్పులలో నేను భాగస్వామిని కావాలనుకోవడం లేదు. నాకు రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి, ఒకటి రాజకీయాలను వదిలివేయడం లేదా సరైన పనులు చేయడం. నేను రెండవ మార్గాన్ని ఎంచుకున్నాను. రాజ్యసభలోని మూడింట రెండు వంతుల సిట్టింగ్ సభ్యులమైన మేం, బీజేపీలో విలీనమవుతాం. ఇప్పటి వరకు సరైన పార్టీలో లేని సరైన వ్యక్తిని నేను."

* రాఘవ్ చద్దా, రాజ్యసభ ఎంపీ

## వే'మన'పద్యం

**గొడ్డుటావు బితుక గుండగొంపోయిన**
**పండ్లనూడదన్ను బాలనిడదు**
**లోభివాని నడుగ లాభంబు లేదయా**
**విశ్వదాభిరామ వినురవేమ.**



## సంపాదకీయం

# నేపాల్ లో కొత్త శక్తుల తప్పటడుగులు

నేపాల్ కష్టాలకు అంతం లేకుండా పోయింది జెన్ జెడ్ ఉద్యమ నేత 35 సంవత్సరాల బాలేంద్ర షా నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై గట్టిగా నెల రోజులు పూర్తికా కుండానే అనూహ్య పరిణామాలు చోటు చేసుకుం టున్నాయి. అధికారం లోకి వచ్చిన కొద్ది రోజుల లోనే మాజీ ప్రధాని శర్మ ఓలి ని అరెస్ట్ చేయడం ఊహించని పరిణామం. అందుకు కారకుడైన హోమ్ మంత్రి సుధాన్ గురుంగ్ రాజీనామా చేశారు. జెన్ జెడ్ ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర వహించిన గురుంగ్ జెన్ జెడ్ వయసులోనివారు కారు. అంత కంటే పెద్దవాడు. అయినా ఉద్యమంలో ఆయన వహించిన పాత్రను దృష్టిలో ఉంచుకుని ఆయనను హోమ్ మంత్రిని చేశారు. ఆ పదవిని చేపట్టిన రెండో రోజునే ఆయన మాజీ ప్రధాని శర్మ ఓలిని అరెస్ట్ చేయించారు.ఇందుకు తీవ్ర నిరసన వ్యక్తమైంది. ప్రభుత్వం రాజకీయ కక్ష సాధిస్తున్నదని సి పి ఎన్ – యు ఎం ఎల్ పార్టీ ఆరోపించింది. నిరసనలు, ఘర్ష ణలు సంభవించాయి. ఏమైనా అంతకు ముందు ప్రధానిగా చేసిన వ్యక్తిని అరెస్టు చేయించడం సైనిక ప్రభుత్వాల ధోరణినే తలపిస్తుంది.హోమ్ మంత్రి రాజీనామాతో శర్మ ఓలి అరెస్టు తొందరపాటు చర్యే నని రుజువు అవుతున్నది. ప్రజల్లో ఎన్నో ఆశలు రేకెత్తించి వచ్చిన నూతన శక్తులు ప్రజల ఆశలను వమ్ము చేయరాదు. అయితే పేరుకుపోయి పేలడా నికి సిద్ధంగా ఉన్న పాత పాలకుల అవినీతే కొత్త శక్తుల ఆగమనానికి స్వాగత ద్వారమైంది.నెపో కిడ్స్ అని నేపాలీలు కసితో పిలుచుకునే మాజీ పాలకుల పిల్లలు, వారి జుగుప్సాకరమైన వైభవోపేత జీవన శైలి జెన్ జెడ్ ఉద్యమానికి అసాధారణ మద్దతును ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఆర్థిక నేరస్థులతో సంబంధా లున్నాయని బయటపడిన గురుంగ్ ను తొలగించి మంచిపని చేశారు.కొత్త ప్రభుత్వం దేశంలోని అవినీతి మూలాలను పెరికివేయాలని కోరుకుంటున్నారు. అలాగే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి యువతకు ఉద్యోగ అవకాశాలను కలిగించాలని ఆశిస్తున్నారు. రాజ్యాంగ సంస్కరణలు అమలు చేయాలని ఆకాంక్షి స్తున్నారు. వీటిని నెరవేర్చడంపై బాలేన్ షా ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేయాలి. కొత్త తరం చేతికి అధికారం అప్పగించిన నేపాల్ ప్రజల సాహసం గొప్పది. అది సార్థకం కాగలదని ఆశిద్దాం. నేపాల్ లోని జెన్ జెడ్ ప్రభుత్వ విజయం ప్రపంచానికి కొత్త రాజకీయ ఉషోదయం అవుతుంది.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసా లను, సంపాదక లేఖలను పంపించవల సిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# బీజేపీలో మహిళలు : మోడీ, అమిత్ షాక్

మహిళా రేజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజ నతో అనుసంధానం చేసి, రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చి, అభాసుపాలైన నరేంద్ర మోదీ ప్రభుత్వం తొలిసారి ఓ కీలకమైన బిల్లును నెగ్గించుకోలేక పోయామనే బాధను ఎక్కడా వ్యక్తం చేసినట్లు కనిపించడం లేదు. కనీసం ఆ విధంగా ఎందుకు జరిగిందో ఆత్మవిమర్శ చేసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. లోక్ సభలో బిల్లు వీగిపోగానే, తాము అందుకోసమే ఎదురు చూస్తు న్నాం అన్నట్లుగా పార్లమెంట్ లోనే మొత్తం ఎన్డీయే మహిళల ఎంపీలతో నిరసన ప్రదర్శన జరిపించారు. మరుసటి రోజే దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను "మహిళా వ్యతిరేకులు" అంటూ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా వెంటనే పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో ఎన్నికల ప్రచారంకు వెళ్లి మహిళలు పెద్ద సంఖ్యలో పార్లమెం టులోకి ప్రవేశింపకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నా యని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రతిప క్షాల పేర్లు, వాటి నాయకుల పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ వారంతా 'మహిళా వ్యతిరేకులు' అంటూ ముద్ర వేశారు. తమ కుటుంబ సభ్యులు మినహా ఇతర మహిళలు ఎవ్వరూ అధికార పదవులు చేపట్టడం వారికి ఇష్టం ఉండదు అంటూ చెప్పుకొచ్చారు. ఎన్నికల నియమావళి అమలులో ఉందని కూడా మర చిపోయి, ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రతిపక్షా లను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రసంగం చేశారు. ఈ విషయమై ఫిర్యాదును ఎన్నికల కమిషన్ లెక్కచే యక పోవడంతో ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు ముందుకు వెళ్ళింది.

ఈ విధంగా మహిళల సానుభూతి పొందడం ద్వారా, ఎస్ఐఆర్, ఎన్నికల కమిషన్ లను ఆలంబనగా చేసుకొని ఈ రెండు రాష్ట్రాలలో అసాధ్యం అనుకొం టున్న ఎన్నికల విజయాన్ని కైవసం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించారు. గత రెండు దశాబ్దా లుగా భారత దేశ ఎన్నికల ఎన్నికలలో మహిళల ఓటింగ్ శాతం పెరుగుతూ వస్తుండటం, పైగా వారి ఓట్లను ఆకట్టుకున్న పార్టీ అధికారం చేపట్టడం సులభం అనే సంకేతాలు వెలువడుతూ ఉండడంతో 2029 నాటికి మహిళలను బలమైన ఓటు బ్యాంకుగా మలచుకునేందుకు బిజెపి నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

మహిళల ఓట్ల మీద ఉన్న ఆసక్తి వారి రాజకీయ సాధికారికత పట్ల లేదని చాలా రాజకీయ పార్టీల తీరుతెన్నులు స్పష్టం చేస్తున్నాయి. చివరకు మహిళల నేతృత్వంలోని పార్టీలలో సహితం మహిళ లకు ప్రాధాన్యత అంతంత మాత్రమే అని చెప్పవచ్చు. కేవలం టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ మాత్రమే మహిళలకు ఎన్నికలలో మిగిలిన పార్టీలకన్నా మెరుగైన ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు. 'మహిళా విరో ధులైన పోటీలకు బుద్ధి చెప్పండి' అనే సందేశంతో దేశ వ్యాప్తంగా బీజేపీ 'మహిళా అక్రోశ్ (ఆగ్రహ) యాత్రలు' జరుపుతుంది. అయితే, ఇప్పుడు బీజేపీలో సర్వం తామే అన్నట్లు వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, హోమ్ మంత్రి అమిత్ షా పార్టీలో, తమ ప్రభుత్వా లలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యతల గురించిన ప్రశ్నలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గత జనవ రిలో బిజెపి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ ఏర్పర్చబోయే పార్టీ కార్యవర్గంలో మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ పార్టీ మహిళా నేతల నుండే ఎదురవుతుంది. దేశ వ్యాప్తంగా నిర్వహి స్తున్న 'మహిళా అక్రోశ్ యాత్ర'లలో మహిళా నాయకులకు నామమాత్రపు ప్రాధాన్యత మాత్రమే లభిస్తుంది. హైద రాబాద్ లో ఏప్రిల్ 23న జరిపిన యాత్రలో జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మినహా పార్టీ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మహిళా నాయకుల పేర్లే లేవు. ప్రసంగాలలో సహితం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామ చంద్రరావు, కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లతో పాటు పార్టీ ఎంపీలకే ప్రాధాన్యత లభించింది. మహిళలను వంచిస్తున్నా రని ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని ప్రచా రం చేస్తున్న సమయంలో తమ పార్టీలో పార్టీ నియమావళి నిర్దేశించిన విధంగా తమ సంస్థాగత విభాగాలలో మహిళలకు మూడింట ఒక వంతు ప్రాతినిధ్యం మహిళలకు కల్పించాలని పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెరుగు తుంది. "మేము మహిళా సాధికారికత గురించి ఇంత తీవ్రంగా ప్రచారం చేస్తున్న సమయంలో మా ప్రభుత్వాలలో కీలక పదవులతో పాటు పార్టీ లో సంస్థా గతంగా మహిళల సంఖ్యను పెంచేలా చూడటానికి పార్టీ నాయకత్వంపై ఒత్తిడి ఉంటుంది" అని పార్టీ సీనియర్ ఎంపీ ఒకరు స్పష్టం చేశారు. రాజ్యసభ, లోక్ సభలలో మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో సంబంధం లేకుండా మహిళలకు మూడింట ఒక వంతు కంటే ఎక్కువ సీట్లు కేటాయించాలని కూడా అంతర్గతంగా వత్తిడులు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుత లోక్‌సభలో, సభలోని మొత్తం మహిళా ఎంపీల సంఖ్యలో టీఎంసీ 39 శాతంతో అగ్రస్థానంలో ఉంది. బీజేపీ, కాంగ్రెస్ రెండింటిలోనూ మహిళా ఎంపీల వాటా వరుసగా 13 శాతం, 13.4 శాతంతో సమానంగా ఉంది. అయితే, కాంగ్రెస్ (13%) కంటే బీజేపీలో మహిళా అభ్యర్థుల నిష్పత్తి (16%) ఎక్కువగా ఉంది. మరో పెద్ద ప్రాంతీయ పార్టీ అయిన డీఎంకెకు లోక్‌సభలో కె. కనిమొళి నాయకత్వం వహి స్తున్నారు. కానీ దాని 22 మందిలో కేవలం ముగ్గురు మాత్రమే మహిళలు (13.6%). కొత్తగా ఎన్నికైన బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన బృందాన్ని ఏర్పాటు చేయనున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసు కుంది. మహిళల కేంద్రంగా బీజేపీలో సంస్థాగత పున ర్వ్యవస్థీకరణకు కసరత్తు చేయక తప్పని పరిస్థితులు నేడు ఏర్పడుతున్నాయి.

తమలాగా మరే ఇతర పార్టీ కూడా సంస్థాగతంగా మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం లేదని బీజేపీ నాయకులు ఇప్పటి వరకు పేర్కొంటు న్నారు. "జాతీయ, రాష్ట్ర స్థాయిలలో విభాగాలు కలిగిన మహిళా మోర్చాను పక్కన పెడితే, కేంద్రంలో, ప్రతి రాష్ట్రంలో మూడింట ఒక వంతు కార్యవర్గ సభ్యులు మహిళలే. కొన్ని చోట్ల ఖాళీలు ఏర్పడినా, వాటిని మహిళల తోనే భర్తీ చేస్తాం," అని బీజేపీ ప్రధాన కార్యదర్శి ఒకరు తెలిపారు. అయితే, బీజేపీ అధి కారిక వెబ్‌సైట్ ప్రకారం, 396 మంది జాతీయ కార్యవర్గ సభ్యులలో కేవలం 37 మంది, అంటే 9 శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు. ఒక పార్టీలో అత్యున్నత నిర్ణ యాధికార సంస్థ అయిన 12 మంది సభ్యుల పార్లమెంటరీ బోర్డులో సుధా యాదవ్ ఒక్కరే మహిళ ఉన్నారు. 12 మంది జాతీయ ఉపాధ్యక్షులలో ఐదుగురు మహిళలు ఉన్నప్పటికీ, బీజేపీలో కీలకమైన ఏడుగురు ప్రధాన కార్య దర్శులలో మహిళలు ఎవ్వరూ లేరు. అలాగే 11 ను జాతీయ కార్యదర్శులలో ఇద్దరు మహిళలు ఉన్నారు. పార్లమెంట్ లో చర్చల సందర్భంగా బీజేపీ ముఖ్యమంత్రు లతో ప్రస్తుతం మహిళలు ఎవ్వరూ లేరని, ఢిల్లీ ముఖ్య మంత్రిగా ఓ మహిళా ఉన్నప్పటికీ అది కేంద్ర పాలిత ప్రాంతం కావడంతో అధికారాలు అన్ని లెఫ్టనెంట్ జనరల్ చేతిలో కేంద్రీకృతమైనా ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పటి వరకు బీజేపీ అధ్యక్ష పదవిలో మహిళలు ఎవ్వరూ లేరు. బిజెపి ఏర్పడినప్పుడు మొదటి అధ్యక్ష పదవికి విజయరాజే సింధియా పేరు ప్రతిపాదనలోకి వచ్చినా, ఆమె అనారోగ్యం కారణం చూపి వాజపేయికి మార్గం సుగమం చేశారు. బిజెపి అధ్యక్షునిగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మొదటి సారిగా పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెంచడం గురించి దృష్టి సారించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో మహిళల ప్రాతినిధ్యాన్ని ఎలా పెంపొం దించవచ్చో పరిశీలించడానికి, దివంగత పార్టీ నాయ కురాలు సుష్మా స్వరాజ్ నేతృత్వంలో ఒక ఏడుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. జూన్ 2007లో న్యూఢిల్లీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో తన అధ్యక్ష ప్రసంగంలో సింగ్ ఇలా అన్నారు: "పార్టీకి మహిళల మధ్య విస్తృతమైన మద్దతు ఉంది. శాసనస భలలో వారి సరైన ప్రాతినిధ్యాన్ని పెంపొందించాలని మనం భావిస్తున్నాము. దీని కోసం, పార్టీలో మహిళల సరైన ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. పార్టీ సంస్థాగత నిర్మాణంలో మహిళలకు 33% రిజ ర్వేషన్ దక్కాలని నేను విశ్వసిస్తున్నాను." స్థానిక స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి విభాగం లోనూ మహిళలకు మూడింట ఒక వంతు ప్రాతినిధ్యం కల్పించడం బీజేపీ రాజ్యాంగం ప్రకారం తప్పనిసరి అని, అలా లేకపోతే ఆ విభాగం చట్టబద్ధం కాదని సుష్మా స్వరాజ్ కమిటీ స్పష్టం చేసింది.


**ఆ కమిటీ ఇలా అంది:** "అదే విధంగా, 80 మంది జాతీయ కార్యవర్గ సభ్యులలో 12 మంది మహిళలను నామినేట్ చేయడం సెక్షన్ 20 ప్రకారం తప్పనిసరి. కానీ వివిధ స్థాయిలలో ఈ రిజర్వేషన్ పరిమాణం మొత్తంగా 12% నుండి 15% వరకు మాత్రమే ఉంటుంది. దీనిని 33% వరకు పెంచాలని జాతీయ అధ్యక్షుడు ఆకాంక్షించారు. రిజర్వేషన్‌లో ఈ పెంపు కేవలం ఆమోదయోగ్యమే కాదు, అత్యవసరం కూడా అని కమిటీ భావిస్తోంది."పార్టీ సంస్థాగత పదవులలో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం ఇవ్వాలని బిజెపి నియమావళి స్పష్టం చేస్తున్నా పార్టీ అధ్యక్ష పదవులు, ప్రధాన కార్యదర్శి పదవులు వంటి కీలకమైన కార్యని ర్వాహక పదవులకు ఈ నియమం వర్తింపదు. కేవలం కార్యవర్గ సభ్యులకు మాత్రమే వర్తిస్తుంది. ఈ మధ్య కాలంలో కార్యవర్గంలో వందల సంఖ్యలో సభ్యులు ఉంటున్నారు. వాటి సమావేశాలు చాలా అరుదుగా జరుగుతున్నాయి. దానితో ఆ పదవులు అలంకార ప్రాయంగా మారిపోతున్నాయి.

తెలుగు రాష్ట్రాల నుండి కేంద్ర మంత్రివర్గంలో ఐదుగురు ఉన్నప్పటికీ వారిలో మహిళలు ఎవ్వరూ లేరు. బిజెపి చరిత్రలో మొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్ కు ఓ మహిళగా డి పురందేశ్వరిని పార్టీ అధ్యక్షురా లిగా నియమించారు. కానీ ఆమెను పూర్తికాలం ఆ పదవిలో ఉండనీయలేదు. రెండు రాష్ట్రాలలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలలో మహిళలు ఎవ్వరూ లేరు. రాజ్యసభ సభ్యులలో మహిళలు లేరు. లోక్ సభ సభ్యులలో డీకే అరుణ, పురందేశ్వరి మాత్రమే ఉన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇప్పటికే గవర్న ర్లుగా ఐదుగురికి అవకాశం ఇచ్చారు. వారిలో ఒక్కరు కూడా మహిళా లేకపోవడం గమనార్హం. గతంలో విజయరాజే సింధియా, సుష్మా స్వరాజ్, ఉమా భారతి, వసుంధర రాజే వంటి పార్టీలో, ప్రజలలో విస్తృతంగా పనిచేసిన మహిళా నాయకులు బీజేపీలో అన్ని స్థాయిలలో ఉండేవారు. వారు నేరుగా ఎన్నిక లలో పోటీచేసి గెలుపొందేవారు. కానీ, ప్రస్తుతం అటువంటి మహిళా నాయకులు బీజేపీలో దాదాపుగా కనుమరుగయ్యారు. కేంద్ర మంత్రివర్గంలో పేరొందిన మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ ఒక్కరే కనిపిస్తారు. కానీ ఆమె ఏనాడూ ఎన్నికలలో పోటీచే యలేదు. ప్రజల మధ్య పనిచేసిన అనుభవం కూడా ఆమెకు లేదు. మహిళా సాధికారికత అంటే వారికి నిర్ణయాధికారం భాగస్వామ్యం కల్పించాలి. పరిపాలన నిర్వహణలో క్రియాశీలత అవకాశం ఇవ్వాలి. సంస్థాగత వ్యవహారాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. అదేమీ లేకుండా అలంకార ప్రాయమైన పదవులకు పరిమితం చేయడం ద్వారా మహిళలకు కిరీటాలు సమర్పిస్తున్నా మని ప్రచారం చేసుకోవడం వల్లన ప్రయోజనం ఉండదు. ఈ జాగురత నేడు మహిళా నాయకులలో పెరుగుతూ ఉండడంతో వారి ఆకాంక్షలను ఏవిధంగా నెరవేర్చే ప్రయత్నం బీజేపీ నాయకత్వం చేస్తుందో చూడాల్సి ఉంది.

> మహిళల ఓట్ల మీద ఉన్న ఆసక్తి వారి రాజకీయ సాధికారికత పట్ల లేదని చాలా రాజకీయ పార్టీల తీరుతెన్నులు స్పష్టం చేస్తున్నాయి. చివరకు మహిళల నేతృత్వంలోని పార్టీలలో సహితం మహిళలకు ప్రాధాన్యత అంతంత మాత్రమే అని చెప్పవచ్చు. కేవలం టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ మాత్రమే మహిళలకు ఎన్నికలలో మిగిలిన పార్టీలకన్నా మెరుగైన ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు. 'మహిళా విరోధులైన పోటీలకు బుద్ధి చెప్పండి' అనే సందేశంతో దేశ వ్యాప్తంగా బీజేపీ 'మహిళా అక్రోశ్ (ఆగ్రహ) యాత్రలు' జరుపుతుంది.



> రాజ్యసభ, లోక్ సభలలో మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో సంబంధం లేకుండా మహిళలకు మూడింట ఒక వంతు కంటే ఎక్కువ సీట్లు కేటాయిం చాలని కూడా అంతర్గతంగా వత్తిడులు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుత లోక్‌సభలో, సభలోని మొత్తం మహిళా ఎంపీల సంఖ్యలో టీఎంసీ 39 శాతంతో అగ్రస్థానంలో ఉంది. బీజేపీ, కాంగ్రెస్ రెండింటిలోనూ మహిళా ఎంపీల వాటా వరుసగా 13 శాతం, 13.4 శాతంతో సమానంగా ఉంది. అయితే, కాంగ్రెస్ (13%) కంటే బీజేపీలో మహిళా అభ్యర్థుల నిష్పత్తి (16%) ఎక్కువగా ఉంది.



చలసాని నరేంద్ర
9849569050

# 'దేవభూమి', భూతల స్వర్గం కేరళ

భారతదేశంలో అభివృద్ధి అంటే చాలా మందికి ముందుగా గుర్తుకొచ్చేది మెట్రో నగరాలు, ఐటీ పార్కులు, పెద్ద పరిశ్రమలు. కానీ, నిజమైన అభివృద్ధి అంటే ఏమిటి? ప్రతి పౌరుడి జీవన ప్రమాణం మెరుగుపడితేనే కదా! ఈ ప్రశ్నకు సమాధానంగా నిలిచిన రాష్ట్రం Kerala. పేద రికాన్ని దాదాపు పూర్తిగా నిర్మూలించి, సామాజిక అభివృద్ధిలో దేశానికి మార్గదర్శ కంగా నిలిచిన కేరళ కథ నిజంగా ఒక ప్రేర1. పేదరిక నిర్మూలన – కేవలం గణాంకం కాదు, ఒక ఉద్యమం. కేరళలో పేదరికం తగ్గుదల ఒక్క రోజులో జరిగిన అద్భుతం కాదు. ఇది దశాబ్దాల పాటు కొనసాగిన సంకల్పం. భూమి సంస్కర ణలు (Land Reforms), పేదలకు భూమి పంపిణీ, సామాజిక సమానత్వం – ఇవే ఆ పునాది. 1970లలో ప్రారంభమైన ఈ సంస్కర ణలు, "ఎవరికీ భూమి లేకుండా ఉండకూడదు" అనే లక్ష్యంతో సాగాయి. ఇది పేదరికాన్ని మూలం నుండి తగ్గించే ప్రయత్నం.

**విద్య, అభివృద్ధి యొక్క అసలు ఆయుధం**


కేరళలో అక్షరాస్యత రేటు దాదాపు 100%కి చేరుకోవడం యాదృచ్ఛికం కాదు. ప్రతి గ్రామంలో పాఠశాలలు, ప్రభుత్వ పెట్టుబడులు, ప్రజల చైతన్యం – ఇవన్నీ కలిసి ఒక విద్యా విప్లవం సృష్టించాయి. "విద్య ఉంటే అవకాశాలు వస్తాయి" అనే సూత్రాన్ని కేరళ బలంగా నమ్మింది. ఫలితంగా, పేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరుకున్నారు.

**ఆరోగ్యం – అందరికీ అందుబాటులో**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ స్థాయి సేవలు – కేరళ ఆరోగ్య రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచింది. చిన్న పిల్లల మరణాల రేటు తక్కువగా ఉండటం, ఆయుర్దాయం ఎక్కువగా ఉండటం – ఇవి కేవలం గణాంకాలు కాదు, ప్రభుత్వ సంకల్పా నికి నిదర్శనం.

**మహిళల శక్తి – అసలు మార్పు కారకులు**

**కేరళ విజయానికి కీలకమైన శక్తి మహిళలు.** Kudumbashree వంటి కార్యక్రమాలు మహి ళలను ఆర్థికంగా స్వావలంబన కలిగించాయి.



లక్షలాది మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు ప్రారంభించి, కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీశారు.

**ప్రవాస భారతీయుల పాత్ర – ఆర్థిక బలం**


కేరళకు ఒక ప్రత్యేకమైన బలం – విదేశాల్లో పనిచేస్తున్న కేరళవాసులు. గల్ఫ్ దేశాల్లో పనిచేసే కార్మికులు పంపే డబ్బు (Remit-tances) రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెద్ద మద్దతు. ఇది కుటుంబాల ఆదాయాన్ని పెంచి, పేదరి కాన్ని తగ్గించింది.

**వికేంద్రీకరణ – ప్రజల చేతుల్లోనే అభివృద్ధి**

కేరళలో స్థానిక సంస్థలకు అధిక అధికారాలు ఇచ్చారు.గ్రామ పంచాయతీలు, మున్సిపాలి టీలు – ఇవే అభివృద్ధి నిర్ణయాలు తీసుకునే కేంద్రాలు అయ్యాయి. ప్రజల అవసరాలను ప్రజలే నిర్ణయించుకోవడం వల్ల అభివృద్ధి మరింత సమర్థవంతంగా జరిగింది.

**సమానత్వం – కేరళ మోడల్ హృదయం**


కేరళ అభివృద్ధి వెనుక ఉన్న అసలు తత్వం – "సమానత్వం". జాతి, మతం, లింగం అనే తేడాలు లేకుండా అందరికీ అవకాశాలు కల్పించడం. ఇది కేవలం ప్రభుత్వ విధానం కాదు, ఒక సామాజిక సంస్కృతి. కేరళ మనకు నేర్పింది ఏమిటి?. కేరళ కథ ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది: అభివృద్ధి అంటే కేవలం GDP కాదు – అది మనుషుల జీవన ప్రమాణం. పెద్ద పరిశ్రమలు లేకపోయినా, సహజ వనరులు పరిమితంగా ఉన్నా, సరైన విధానాలు, ప్రజల భాగస్వామ్యం, సమానత్వం ఉంటే – పేదరికాన్ని జయించవచ్చు. మన రాష్ట్రాలకు ఒక ప్రశ్న... కేరళలా మనం కూడా చేయలేమా? విద్య, ఆరోగ్యం, మహిళా శక్తి, సమానత్వం – ఇవే మార్గం కాదా? కేరళ మోడల్ కేవలం ఒక రాష్ట్ర కథ కాదు.. భారత దేశం మొత్తం అనుసరించాల్సిన మార్గదర్శకం.



శ్యాంమోహన్
9440595858

# విలువల కోసం పాటు పడిన బి.పి.మండల్

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి, తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాల కైనా సిద్ధమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలో నూ ప్రదర్శింపక భారత దేశ చరిత్ర లో ప్రత్యేక స్థానాన్ని పొందిన మాన వతా వాది బి.పి.మండల్ గా ప్రసిద్ధులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా , బీహార్ ముఖ్య మంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గా, పదవులేవైనా , లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శ నీయులు అయినా రాయన. ధనిక జమీందారీ కుటుం బంలో జన్మించినా, వెనక బడిన వర్గా ల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పర పోరాటాలు చేసి, బీ సీ ల బాంధవునిగా చిర స్థాయిగా నిలిచి పోయారు మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లోని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుం బంలో జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను, దర్భాంగాలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలి పెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్ కు , 1945 – 51 మధ్య మాధేపురాలో జీతం లేకుండా స్వచ్ఛందం గా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు. జాతీయ కాంగ్రెస్ లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు . బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్ లోని కుర్మీలనే బీసీలపై రాజపు త్రుల దాడిని నిరసించి, తమ నియోజక వర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనా రిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి మాటా డాలని మండల్ భా వించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని సిఎం ఆదేశిస్తే, నమ్మిన



విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా , జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించ డానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకే పరిమితంగా ఉన్న పార్టీకి 1967 లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపిం చడానికి వెనకాడలేదు. కమిషన్ నివేదికను బయట పెట్ట రాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడితో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వా సం, ఫలితంగా రాజీ నామా చేయాల్సి వచ్చినా వెరవలేదు. "ఓ ట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని" స్పష్టం చేసిన ధీశాలి, నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణ గారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వ విద్యాలయంలో కింది స్థాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, జయ ప్రకాశ్ నారాయణ్ నేతృ త్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమం లో కీలక పాత్ర పోషిం చారు. 1977లో జనతా పార్టీ పక్షాన లోకసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు. ఎమర్జెన్సీ అనం తరం అధి కారానికి వచ్చిన జనతా ప్రభు త్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతి రేకించారు. ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా, సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వర్గాల సమానత్వాన్ని ఆయన స్వప్న సాకారానికి అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యా మూలాలను కనుగొని, బీసీ కులాల వారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పిం చాలని కృషి చేశారు. 1979 జనవరి 1 న నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా, మండల్ చైర్మన్ గా, 1980 డిసెం బర్ 31న నివేదిక అందజేశారు. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగ తులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరా దనే సుప్రీం కారు ఆదేశాలను అనుస రించి, ఎస్సీ ఎస్టీ లతో కలిపి 49 శాతం ఉండేలా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక పో గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది. 1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు. భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భా రతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలలో మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపు రానిది, చారిత్రక మైనది. మండల్ వర్ధంతి సందర్భంగా వెనక బడిన వర్గాల మార్గ దర్శకులైన మండల్ కు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.



సంగనబట్ల
9440595494



# జాతీయం-అంతర్జాతీయం



## పశ్చిమ బెంగాల్‌లో 110 సీట్లు గెలుస్తాం

### అమిత్‌షా ధీమా



**కోల్‌కతా, ఏప్రిల్ 25 (ఉదయం) :** పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నిర్ణయాత్మక విజయం దిశగా పయనిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 152 స్థానాలలో 110 గెలుచుకొని రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నొక్కి చెప్పారు. తమను గెలిపిస్తే, బీజేపీ బెంగాలీ మాట్లాడే ముఖ్యమంత్రిని నియమిస్తుందని కూడా ఆయన అన్నారు.

ఏప్రిల్ 23న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీగా పోలింగ్ నమోదైన తర్వాత షా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్గత సమాచారాన్ని ఉటంకిస్తూ, ఎన్నికల ఫలితాల స్వరూపం అప్పుడే రూపుదిద్దుకోవడం ప్రారంభమైందని షా పేర్కొన్నారు.

మాకు అందిన సమాచారం ప్రకారం, బెంగాల్ ప్రజలు మొదటి దశలోనే తమ భవిష్యత్తును నిర్ణయించుకున్నారు. 16 జిల్లాల్లోని 52 స్థానాలకు 92.98 శాతం పోలింగ్ నమోదు కావడం అంటే దీదీ ప్రభుత్వం దిగిపోవడం ఖాయమని, బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని, భయం తొలగిపోయి, విశ్వాసం నెలకొనబోతోందని అర్థం, అని ఆయన వ్యాఖ్యానించారు.

నిన్న రాత్రి కమిటీ సభ్యులు నిర్వహించిన అంచనా ప్రకారం, 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా స్థానాలను గెలుచుకోబోతోంది అని ఆయన పేర్కొన్నారు.

దీని అర్థం ఏమిటంటే, రెండో దశ ఎన్నికల తర్వాత, బెంగాల్‌లో మేము పూర్తిగా బీజేపీ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేయబోతున్నాం, అని షా జోడించారు.

**అధిక పోలింగ్ శాతం మార్పు కావాలన్న ఆకాంక్షకు సంకేతం**

మొదటి దశ పోలింగ్‌ను ప్రస్తావిస్తూ, ఓటర్లు భారీ సంఖ్యలో తరలిరావడం మార్పు కావాలన్న వారి ఆకాంక్షకు సంకేతమని హోం మంత్రి అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య మద్దతుదారులకు అధిక పోలింగ్ శాతం ప్రోత్సాహకరంగా ఉందని షా పేర్కొన్నారు మరియు పాల్గొన్న ఓటర్లను అభినందించారు.

మీరు భయం నుంచి విశ్వాసం దిశగా చాలా విజయవంతమైన ప్రయాణాన్ని ప్రారంభించారు, రెండవ దశ ఓటర్లు కూడా ఈ భయం నుంచి విశ్వాసం దిశగా ప్రయాణాన్ని కొనసాగిస్తారు, అని ఆయన అన్నారు. పోలింగ్ ప్రక్రియను చాలావరకు శాంతియుతంగా నిర్వహించినందుకు ఎన్నికల సంఘం, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సిఎపిఎఫ్‌లు) , రాష్ట్ర యంత్రాంగాన్ని ప్రశంసిస్తూ షా పోలింగ్ నిర్వహణను కొనియాడారు.

ఎందుకంటే, బెంగాల్ చరిత్రలో సుదీర్ఘ కాలం తర్వాత (ఎన్నికల సమయంలో) ఒక్క వ్యక్తి కూడా మరణించలేదు. ఈ తరహా ఎన్నికలు జరగడం నిజంగానే ఒక అద్భుతం, అని ఆయన పేర్కొన్నారు.

గురువారం నాడు పోలింగ్ శాతం పరంగా పశ్చిమ బెంగాల్ అగ్రస్థానంలో నిలిచింది. పలు జిల్లాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. మిగిలిన నియోజకవర్గాల్లో ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## హైకోర్టులో పవన్ ఖేడాకు చుక్కెదురు



**గువాహతి, ఏప్రిల్ 25 (ఉదయం) :** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ భార్య రినికి భూయాన్ శర్మ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధించి కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను గౌహతి హైకోర్టు గురువారం తిరస్కరించింది. ఆమె బహుళ పాస్‌పోర్ట్‌లు కలిగి ఉన్నారన్న ఆరోపణలకు సంబంధించి ఈ కేసు నమోదైంది.

ఇరుపక్షాల వాదనలను క్షుణ్ణంగా విన్న అనంతరం, ఏప్రిల్ 21న తన తీర్పును రిజర్వ్ చేసిన జస్టిస్ పార్థివజ్యోతి సైకియా నేతృత్వంలోని ధర్మాసనం ఈ నిర్ణయాన్ని వెలువరించింది. తన నిర్ణయానికి గల కారణాలను వివరిస్తూ కోర్టు ఇంకా వివరణాత్మక ఉత్తర్వులను విడుదల చేయలేదు.

**ఆరోపణల స్వభావంపై వాదనలు**

ఖేడా తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడిపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ, ఈ కేసు రాజకీయ కక్షతో కూడుకున్నదని వాదించినట్లు లైవ్ లా పేర్కొంది.

ఈ విషయం గరిష్ఠంగా క్రిమినల్ పరువు నష్టం కిందకు వస్తుందని, దీనిని పోలీసు కేసు కాకుండా ప్రైవేట్ ఫిర్యాదు ద్వారానే పరిష్కరించుకోవాలని సింఘ్వీ వాదించారు.

అయితే, ఈ ఆరోపణలు పరువు నష్టం పరిధిని దాటి ఉన్నాయని వాదిస్తూ, అస్సాం అడ్వకేట్ జనరల్ దేవాజిత్ లోన్ సైకియా ఉపశమనాన్ని వ్యతిరేకించారు. ఈ కేసులో పత్రాలు, టైటిల్ డీడ్‌లను తప్పుగా సృష్టించడం వంటి తీవ్రమైన నేరాలు ఉన్నాయని, మోసం, ఫోర్జరీ అనేవి ఎఫ్ఐఆర్‌కు ప్రధానాంశాలుగా ఉన్నాయని ఆయన వాదించారు.

**వివిధ కోర్టులలో న్యాయ పోరాటం**

వివిధ కోర్టులలో జరిగిన వరుస న్యాయ విచారణల తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఏప్రిల్ 10న, తెలంగాణ హైకోర్టు ఖేడాకు ఒక వారం పాటు ట్రాన్సిట్ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఉపశమనం కోసం తగిన కోర్టును ఆశ్రయించేందుకు అతనికి అవకాశం కల్పించింది.

ఆ తర్వాత, అస్సాం పోలీసులు ఈ ఉత్తర్వును సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఏప్రిల్ 15న, సుప్రీంకోర్టు తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై స్టే విధించి, ట్రాన్సిట్ బెయిల్‌ను నిలిపివేసింది.

ఏప్రిల్ 17న, స్టేను ఎత్తివేయాలన్న లేదా ట్రాన్సిట్ బెయిల్ కాలాన్ని పొడిగించాలన్న ఖేడా అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఖేడా ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గౌహతి హైకోర్టు జరిపే విచారణను తెలంగాణ హైకోర్టు పరిశీలనలు గానీ, తమ మధ్యంతర ఉత్తర్వులు గానీ ప్రభావితం చేయకూడదని కూడా ధర్మాసనం స్పష్టం చేసింది.

**ఎఫ్ ఐఆర్ వివరాలు, అభియోగాలు**

గువాహతి క్రైమ్ బ్రాంచ్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఈ ఎఫ్ ఐఆర్‌లో, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) కింద పలు నిబంధనలను ప్రస్తావించారు. వీటిలో సెక్షన్లు 175 (ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రకటన చేయడం), 318 (మోసం), 338 (విలువైన పత్రాల ఫోర్జరీ), 337 (ప్రభుత్వ రికార్డుల ఫోర్జరీ), 340 (ఫోర్జరీ పత్రాలను అసలైనవిగా వినియోగించడం), 352 (ఉద్దేశపూర్వక అవమానం), 356 (పరువు నష్టం) తదితర సెక్షన్లు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో, ఖేడా ముందస్తు బెయిల్ కోరుతూ గౌహతి హైకోర్టును ఆశ్రయించారు; అయితే, ఆయన దాఖలు చేసిన ఈ పిటిషన్ ప్రస్తుతం తిరస్కరించబడింది.

## బెంగాల్ హక్కులను లాక్కోవాలని కుట్ర పన్నుతున్నారు

***తొలి దశ పోలింగ్ మరు రోజే బీజేపీపై మమత పరోక్ష దాడి***



**కోల్‌కత, ఏప్రిల్ 23 (ఉదయం) :** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం బీజేపీపై విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రాజకీయాలను నియంత్రించడానికి, ప్రజలను విభజించడానికి, సంస్కృతిని వక్రీకరించడానికి ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, అటువంటి ప్రయత్నాలను ప్రతిఘటిస్తామని ఆమె స్పష్టం చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో కీలకమైన అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ ముగిసిన మరుసటి రోజు, రాష్ట్ర గుర్తింపును కాపాడుకోవాలనే ప్రజల దృఢ సంకల్పం వల్లే అధిక సంఖ్యలో ఓటింగ్ నమోదైందని ఎక్స్‌పై చేసిన పోస్టులో పేర్కొన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై పరోక్ష దాడి చేస్తూ, రాష్ట్రాన్ని ఢిల్లీ నుండి నడపడం గానీ, శాసించడం గానీ జరగదని ఆమె నొక్కి చెప్పారు.

బెంగాల్‌ను, దాని గుర్తింపును, దాని భవిష్యత్తును కాపాడుకోవడానికి చౌరంగీ, భవానీపూర్, జాదవ్‌పూర్, టోలీగంజ్‌లలో ప్రజలు స్పష్టమైన సంకల్పంతో, దృఢ నిశ్చయంతో, ఐక్యంగా తరలిరావడాన్ని నేను చూశాను. ఢిల్లీ నుంచి బెంగాల్‌ను పాలించగలమని, దాని రాజకీయాలను శాసించగలమని, దాని ప్రజలను విభజించగలమని, దాని సంస్కృతిని వక్రీకరించగలమని నమ్మే వారు తీవ్రంగా పొరబడుతున్నారు. ఈ నేలకు చిరకాల జ్ఞాపకశక్తి, బలమైన వెన్నెముక ఉన్నాయి, అని ఆమె ఎక్స్‌పై చేసిన పోస్టులో పేర్కొన్నారు.

బెంగాల్‌ను బలహీనపరిచే ప్రయత్నాలకు ప్రజాస్వామ్య ప్రతిఘటన ఎదురవుతుందని ఆమె మరింతగా స్పష్టం చేశారు. బెంగాల్ హక్కులను లాక్కోవడానికి, ఒక అజెండాను రుద్దడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

బెంగాల్ హక్కులను లాక్కోవడానికి, తమ అజెండాను రుద్దడానికి ఢిల్లీలో కూర్చుని కుట్రలు పన్నుతున్న వారు ఒక విషయం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. బెంగాల్ ప్రజలు గమనిస్తున్నారు, వారు తమ ఓటు ద్వారా స్పందిస్తారు. బెంగాల్‌ను బలహీనపరిచే ప్రతి ప్రయత్నానికి గట్టి ప్రజాస్వామ్య ప్రతిఘటన ఎదురవుతుంది. బెంగాల్‌ను బలహీనపరిచి, నియంత్రించేందుకు జరుగుతున్న వ్యవస్థీకృత ప్రయత్నాన్ని ప్రతిఘటించడమే ఈ ఎన్నికల ముఖ్య ఉద్దేశం, అని ఆమె అన్నారు.

అధికారంలో ఉన్న టీఎంసీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి బెనర్జీ మాట్లాడుతూ, నిరంతర అడ్డంకులు ఉన్నప్పటికీ బెంగాల్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ప్రజలు విభేదాలకు అతీతంగా ఎదిగి, బెంగాల్ గుర్తింపు కోసం మరోసారి టీఎంసీకి ఏకగ్రీవంగా ఓటు వేయాలని ఆమె కోరారు.

నిరంతర ఆటంకాలు ఉన్నప్పటికీ బెంగాల్‌లో అభివృద్ధి ప్రతి గడపకు చేరింది. మా సంక్షేమ పథకాలు ప్రజల జీవనాధారం. ఏ శక్తీ దానిని ప్రజల నుండి దూరం చేయలేదు. పురోగతికి, శాంతికి, గౌరవానికి ప్రతీకగా బెంగాల్ నేడు గర్వంగా నిలబడింది. ప్రజల ప్రేమ, నమ్మకమే మా అతిపెద్ద బలం. అవే మమ్మల్ని ముందుకు నడిపిస్తాయి మరియు బెంగాల్‌ను బలహీనపరిచే ప్రతి ప్రయత్నాన్ని ఓడిస్తాయి, అని ఆమె తన పోస్టులో రాశారు.

ప్రతి పౌరుడు విభేదాలకు అతీతంగా, ఐక్యంగా నిలబడి, బెంగాల్ భాష, సంస్కృతి, భవిష్యత్తును పరిరక్షించడానికి ఓటు వేయాలని నేను కోరుతున్నాను. చౌరంగీలో నైనా బందోపాధ్యాయకు, జాదవ్‌పూర్‌లో దేబబ్రత మజుందార్‌కు, టోలీగంజ్‌లో అరూప్ బిస్వాస్‌కు ,ప్రతి 'మామాటి మనుష్' అభ్యర్థికీ ఓటు వేయండి, అని ఆమె కోరారు.

భారత ఎన్నికల సంఘం తాజా గణాంకాల ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ పోలింగ్‌లో 91.91 శాతం అత్యధిక ఓటింగ్ నమోదైంది.

రెండవ దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## రెండో విడత 'పది' పరీక్షలు..

**ఆ ఒక్క సబ్జెక్టుకే 4.74లక్షల మంది దరఖాస్తు!**

**ఢిల్లీ:** సీబీఎస్ఈ పదో తరగతి రెండో విడత పరీక్షలకు షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. మే 15 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షలకు మొత్తంగా 6,68,854 మంది దరఖాస్తు చేసుకున్నట్లు బోర్డు అధికారులు వెల్లడించారు. రెండో విడతలో మార్కుల ఇంప్రూవ్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 4,74,491 మంది ఒక్క సైన్స్ సబ్జెక్టునే ఎంచుకోవడం గమనార్హం. అలాగే, మొత్తంగా మార్కుల మెరుగుకోసం 5,26,655 మంది దరఖాస్తు చేసుకోగా.. 85,285 మంది కంపార్టుమెంట్ పరీక్షలకు; 57,914 మంది విద్యార్థులు కంపార్ట్‌మెంట్, ఇంప్రూవ్‌మెంట్‌కు కలిపి దరఖాస్తు చేసుకున్నారని వివరించారు.

## మూడింట రెండు వంతుల ప్రాముఖ్యత

## రాఘవ్ చద్దాను కాపాడిన చట్టం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (ఉదయం) :** భారత రాజ్యాంగంలో, పదవ షెడ్యూల్‌లో పొందుపరిచిన ఫిరాయింపుల నిరోధక చట్టంలా రాజకీయంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన, తరచుగా వివాదాస్పదమయ్యే నిబంధనలు చాలా తక్కువ. నేడు, రాఘవ్ చద్దా నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి చెందిన రాజ్యసభ సభ్యుల బృందం పార్టీ నుండి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించినప్పుడు, ఆ వ్యవస్థ పరీక్షకు గురైంది. ఇది, మూడింట రెండు వంతుల కచ్చితమైన సంఖ్యా పరిమితిపై ఆధారపడిన ఒక రాజ్యాంగ రక్షణ కవచంపై దృష్టిని కేంద్రీకరింపచేసింది.

1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం, పదవి లేదా అధికారం కోసం జరిగే రాజకీయ ఫిరాయింపులను అరికట్టడానికి రూపొందించారు. పార్టీలు మారినందుకు శాసనసభ్యులను ఏ పరిస్థితులలో అనర్హులుగా ప్రకటించవచ్చో ఇది నిర్దేశిస్తుంది.

అయితే, ఈ చట్టం విలీనాలకు సంబంధించిన నిర్దిష్ట మినహాయింపులను కూడా అందిస్తుంది.

ఈ నిబంధన ప్రకారం, ఒక రాజ్యసభ సభ్యుని అసలు రాజకీయ పార్టీ మరో పార్టీలో విలీనమైనప్పుడు, వారు ఆ విలీనం తర్వాత ఏర్పడిన కొత్త పార్టీలో చేరినా లేదా ఒక ప్రత్యేక బృందంగా పనిచేయడానికి ఎంచుకున్నా, వారు అనర్హులు కారు.

ముఖ్యంగా, శాసనసభ పార్టీలోని సభ్యులలో కనీసం మూడింట రెండు వంతుల మంది అంగీకరిస్తేనే అటువంటి విలీనం చట్టబద్ధంగా గుర్తింపు పొందుతుంది. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ స్పష్టంగా పేర్కొన్న ప్రకారం, సంబంధిత శాసనసభ పార్టీలోని మూడింట రెండు వంతుల కంటే తక్కువ కాకుండా సభ్యులు అటువంటి విలీనానికి అంగీకరించినప్పుడే ఆ విలీనం చెల్లుబాటు అవుతుంది.

**మూడింట రెండు వంతులు ఎందుకు ముఖ్యం?**

ఒకవేళ 37 ఏళ్ల చద్దా ఒంటరిగా, లేదా ఒక చిన్న బృందంలో భాగంగా అయినా రాజీనామా చేసి ఉంటే, ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఆయన తక్షణమే అనర్హతకు గురయ్యేవారు. ఆయన రాజ్యసభ సభ్యత్వం ప్రమాదంలోపడి ఉండేది. దానికి బదులుగా, ఆప్ రాజ్యసభ ఎంపీలలో కనీసం మూడింట రెండు వంతుల మంది ఐక్యంగా వ్యవహరించేలా చూడటం ద్వారా, ఆ బృందం అనర్హత నుండి తమను తాము సమర్థవంతంగా కాపాడుకుంది. రాజ్యాంగపరంగా చూస్తే, వారి ఈ చర్య ఫిరాయింపుగా కాకుండా, పదవ షెడ్యూల్ కింద గుర్తించిన విలీనం లేదా చీలికగా పరిగణించడం జరుగుతుంది.

చద్దా కఠినమైనదైనప్పటికీ తప్పనిసరి అయిన నిర్ణయంగా అభివర్ణించిన ఈ పరిణామంలో, ఆప్‌కి చెందిన పది మంది రాజ్యసభ సభ్యులలో ఏడుగురు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు.

ఈ బృందంలో చద్దా, స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, రాజేందర్ గుప్తా, విక్రమ్ సాహ్నీ ఉన్నారు.

రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీకి 10 మంది ఎంపీలు ఉన్నారు. ఈ చొరవలో వారిలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మాకు మద్దతుగా నిలుస్తున్నారు, అని చద్దా శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. వారు ఇప్పటికే సంతకాలు చేశారు. ఈ ఉదయం, సంతకాలు చేసిన లేఖలు, ఇతర అధికారిక పత్రాలతో సహా అవసరమైన డాక్యుమెంటేషన్ మొత్తాన్ని మేము రాజ్యసభ ఛైర్మన్‌కు సమర్పించామని వివరించారు.

ఒకప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అత్యంత ప్రముఖ జాతీయ ముఖాల్లో ఒకరిగా వెలుగొందిన చద్దా, పార్టీ తన విలువల నుండి పక్కదారి పట్టిందని అభివర్ణిస్తూ దానికి ప్రతిస్పందనగానే తాను పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.

## వాషింగ్టన్‌లో తాజా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు

**ఉదయం డెస్క్, ఏప్రిల్ 24 :** ఈ నెల 20 నుంచి 23 వరకు వాషింగ్టన్ డిసిని సందర్శించిన భారత ప్రతినిధి బృందం, ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) పై అమెరికాతో నిర్మాణాత్మకమైన, భవిష్యత్తు దృక్పథంతో కూడిన చర్చలు జరిపిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది.

ఈ సమావేశాలు సానుకూల, నిర్మాణాత్మక స్ఫూర్తితో జరిగాయని, ఇరుపక్షాలు విస్తృత శ్రేణి అంశాలపై అర్థవంతమైన చర్చలు జరిపాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీటిలో మార్కెట్ ప్రవేశం, సుంకేతర చర్యలు, వాణిజ్యానికి సాంకేతిక అడ్డంకులు, కస్టమ్స్, వాణిజ్య సౌలభ్యం, పెట్టుబడుల ప్రోత్సాహం, ఆర్థిక భద్రతా సమన్వయం, డిజిటల్ వాణిజ్యం వంటి అంశాలు ఉన్నాయి.

మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం, ఈ చర్చలు అనేక కీలక అంశాలపై పురోగతిని సాధించడానికి వీలు కల్పించాయి, చర్చలు ముందుకు సాగుతున్న కొద్దీ ఈ ఊపును కొనసాగించడానికి ఇరుపక్షాలు నిమగ్నమై ఉండటానికి అంగీకరించాయి. ముఖ్యమైన విషయాలపై పురోగతిని సాధించేందుకు వీలు కల్పించే అర్థవంతమైన, భవిష్యత్ దృష్టితో కూడిన చర్చలతో, ఈ సమావేశాలు నిర్మాణాత్మక, సానుకూల స్ఫూర్తితో జరిగాయి. పురోగమిస్తున్న క్రమంలో ఈ ఊపును కొనసాగించడానికి ఇరుపక్షాలు నిమగ్నమై ఉండటానికి అంగీకరించాయి అని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఈ ఏడాది ఫిబ్రవరి 7న భారత్, అమెరికా దేశాలు జారీ చేసిన సంయుక్త ప్రకటన నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది. ఈ ప్రకటనలో, పరస్పర, ఉభయతారక వాణిజ్యాన్ని లక్ష్యంగా చేసుకున్న మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ఒక చట్రంపై ఇరు దేశాలు అంగీకరించాయి. విస్తృత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలను ముందుకు తీసుకెళ్లాలనే తమ నిబద్ధతను కూడా ఈ చట్రం పునరుద్ఘాటించింది.

ఈ ప్రక్రియలో భాగంగా, మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన వివరాలను ఖరారు చేయడానికి, విస్తృత బిటిఎ (ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం) చట్రం పరిధిలోని చర్చలను ముందుకు తీసుకెళ్లడానికి, భారత ప్రతినిధి బృందం తమ అమెరికా సహచరులతో ప్రత్యక్ష సమావేశాల నిమిత్తం వాషింగ్టన్ డిసిని సందర్శించింది.

మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ఒక ముసాయిదా చట్రాన్ని తాము రూపొందించుకున్నట్లు భారతదేశం , అమెరికా ఫిబ్రవరి 7న ప్రకటించాయి. కాగా, ఈ ఒప్పందం అదనపు మార్కెట్ ప్రవేశ కల్పన హామీలను కలిగి ఉంటుందని, అలాగే ఇరు దేశాల మధ్య మరింత పటిష్టమైన సరఫరా లంకెల అభివృద్ధికి తోడ్పడుతుందని భావిస్తున్నారు. విస్తృత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 13, 2025న ప్రారంభించారు. పరస్పర ప్రయోజనాలు, నిర్దిష్ట ఫలితాల ఆధారంగా, సమతులమైన, పరస్పర వాణిజ్యం పట్ల ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తూ, ప్రతిపాదిత మధ్యంతర ఒప్పందం భారతదేశంఅమెరికా ఆర్థిక సంబంధాలలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడంలో పురోగతి కొనసాగుతున్నట్లు సూచిస్తూ, చర్చలను కొనసాగించి, ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా కృషి చేస్తామన్న తమ ఉద్దేశాన్ని ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి.

## కువైట్, ఇజ్రాయెల్ తమ గగనతలాన్ని తెరవడంతో

## పశ్చిమ ఆసియాలో మెరుగుపడిన విమానయాన పరిస్థితి ఎంఇఎ



**ఉదయం డెస్క్, ఏప్రిల్ 24 :** పశ్చిమాసియా, గల్ఫ్ ప్రాంతాలలో విమాన రాకపోకల పరిస్థితి మెరుగుపడుతూ ఉండటంతో, ఇజ్రాయెల్, కువైట్ గగనతలాలను ఇప్పుడు తెరిచారని, త్వరలోనే రెండు విమానయాన సంస్థలు కువైట్ నుండి భారతదేశానికి పరిమిత స్థాయిలో విమాన సర్వీసులను తిరిగి ప్రారంభిస్తాయని ఒక సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు.

శుక్రవారం జరిగిన వివిధ మంత్రిత్వ శాఖల సంయుక్త విలేకరుల సమావేశంలో, విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్. మహాజన్ ఈ వివరాలను వెల్లడించారు.

ఈ ప్రాంతం నుంచి భారతదేశంలోని వివిధ గమ్యస్థానాలకు అదనపు విమానాలు నడుస్తుండటంతో, మొత్తం విమానయాన పరిస్థితి మెరుగుపడుతూనే ఉంది. ఫిబ్రవరి 28 నుంచి ఈ ప్రాంతం నుండి భారతదేశానికి 12,38,000 మంది ప్రయాణికులు ప్రయాణించారు, అని మహాజన్ అన్నారు.

కువైట్ గగనతలం ఇప్పుడు తెరుచుకుంది. జజీరా ఎయిర్‌వేస్, కువైట్ ఎయిర్‌వేస్ త్వరలో కువైట్ నుండి భారతదేశానికి పరిమిత విమాన కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించాయి. వారు సౌదీ అరేబియాలోని దమ్మామ్ విమానాశ్రయం నుండి భారతదేశంలోని వివిధ గమ్యస్థానాలకు షెడ్యూల్ లేని వాణిజ్య విమానాలను కొనసాగిస్తున్నారు. ఇజ్రాయెల్ గగనతలం తెరుచుకుంది, ఈ ప్రాంతంలోని గమ్యస్థానాలకు పరిమిత విమాన కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి, వీటిని భారతదేశానికి తదుపరి ప్రయాణం కోసం ఉపయోగించుకోవచ్చు, అని ఆయన వివరించారు.

యూఏఈ, భారతదేశం మధ్య కార్యాచరణ, భద్రతా అంశాల ఆధారంగా విమానయాన సంస్థలు పరిమిత కమర్షియల్ విమానాలను నడపడం కొనసాగిస్తున్నాయని అదనపు కార్యదర్శి తెలిపారు.

నేడు యూఏఈ నుంచి భారతదేశానికి సుమారు 110 విమానాలు నడుస్తాయని అంచనా. సౌదీ అరేబియా, ఒమన్‌లోని వివిధ విమానాశ్రయాల నుంచి భారతదేశంలోని వేర్వేరు గమ్యస్థానాలకు విమానాలు నడుస్తున్నాయని ఆయన అన్నారు.

ఖతార్ గగనతలం పాక్షికంగా తెరిచి ఉంది. ఖతార్ ఎయిర్‌వేస్ భారతదేశంలోని వివిధ గమ్యస్థానాలకు విమానాలను నడుపుతోంది. బహ్రెయిన్ గగనతలం తెరిచి ఉంది. గల్ఫ్ ఎయిర్‌వేస్ బహ్రెయిన్ నుంచి భారతదేశంలోని వివిధ గమ్యస్థానాలకు విమానాలను నడుపుతోంది. ఇరాక్ గగనతలం ఆ ప్రాంతంలోని గమ్యస్థానాలకు పరిమిత విమాన కార్యకలాపాలతో తెరిచి ఉంది, దీనిని భారతదేశానికి తదుపరి ప్రయాణం కోసం ఉపయోగించుకోవచ్చు. ఇరాన్ గగనతలం కార్గో, చార్టర్డ్ విమానాల కోసం పాక్షికంగా తెరిచి ఉంది. భారత పౌరులు ఇరాన్‌కు ప్రయాణించకుండా ఉండాలని, ఇరాన్‌లో ఉన్న భారతీయులు భూ సరిహద్దు మార్గాల ద్వారా బయలుదేరాలని తెహ్రాన్‌లోని మా రాయబార కార్యాలయం నిన్న తన మునుపటి సలహాను పునరుద్ఘాటించింది, దీనికి రాయబార కార్యాలయం సౌకర్యం కల్పిస్తూనే ఉంది, అని మహాజన్ తెలిపారు.

ఇప్పటివరకు, భారత రాయబార కార్యాలయం 2,432 మంది భారత జాతీయులను ఇరాన్ నుండి అర్మేనియా, అజర్‌బైజాన్‌లకు తరలించడంలో సహాయపడిందని ఆయన పేర్కొన్నారు. వీరిలో 1,096 మంది భారతీయ విద్యార్థులు, 657 మంది భారతీయ మత్స్యకారులు ఉన్నారు.

పత్రికా సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, ఇరాన్, పొరుగు దేశాలలో తీవ్రమైన పరిస్థితి కొనసాగుతోందని పేర్కొన్నారు. తన బృందంతో ప్రజలకు నిశితంగా సహాయం అందిస్తూనే, కార్యకలాపాలను కొనసాగిస్తూ అందరికీ స్ఫూర్తినిస్తున్నందుకు తెహ్రాన్‌లోని భారత రాయబారిని, రాయబార కార్యాలయాన్ని ఆయన ప్రశంసించారు.

ఈ ప్రాంతంలోని భారతీయ నావికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, స్థానిక అధికారులు, సంస్థలతో సమన్వయం, కాన్సులర్ సహాయం కల్పించడం, స్వదేశానికి తిరిగి వచ్చే అభ్యర్థనలలో సహకరించడం వంటి అన్ని రకాల సహాయాలను అక్కడి భారతీయ మిషన్లు వారికి అందిస్తున్నాయని మహాజన్ నొక్కి చెప్పారు.

గల్ఫ్, పశ్చిమ ఆసియా ప్రాంతంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను విదేశాంగ మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉందని, ఈ ప్రాంతంలో నివసిస్తున్న భారీ సంఖ్యలోని భారతీయ సమాజ భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించడంపైనే ప్రభుత్వ ప్రయత్నాలు కేంద్రీకృతమై ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు.

భారత పౌరులు, వారి కుటుంబాల సందేహాలకు స్పందించేందుకు మంత్రిత్వ శాఖలో ప్రత్యేక నియంత్రణ విభాగం పనిచేస్తోందని, స్థానిక ప్రభుత్వ మార్గదర్శకాలు, విమాన, ప్రయాణ పరిస్థితులు, కాన్సులర్ సేవలు, సమాజం కోసం చేపడుతున్న వివిధ సంక్షేమ చర్యలకు సంబంధించిన సమాచారంతో సహా తాజా సలహాలు జారీ చేస్తున్నారని ఆయన తెలిపారు.




# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల అభివృద్ధికి పునాది



**అమ్మవడి మొదటి బడి గా నిలుస్తున్న అంగన్వాడి కేంద్రాలు**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 24(వుదయం జిల్లా ప్రతినిధి)**

అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల అభివృద్ధికి పునాది వేస్తూ 'అమ్మవడి మొదటి బడి'గా నిలుస్తున్నాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భూపాలపల్లి డివిజన్ అంగన్వాడి టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం, సంక్షేమ వారోత్సవాల సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాల జాబితాను సమర్పించాలని, వాటికి స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి భవనాల నిర్మాణం చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడిల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు గ్రామ స్థాయిలో సేవలందించే సైనికులని పేర్కొంటూ, గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి సేవలు ఎంతో దోహదపడు తున్నాయని అన్నారు. ప్రతి బిడ్డకు కనీసం ఆరు నెలలు తల్లిపాలు అందేలా చూడాలని, పోషకాహారం తీసుకునేలా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులను చైతన్యపరచాలని సూచించారు అంగన్వాడి సేవలను మరింత పారదర్శకంగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగా స్మార్ట్‌ఫోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ సర్వేల్లో అంగన్వాడి సిబ్బంది భాగస్వాములు అవుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూపాలపల్లి డివిజన్‌లోని 418 మంది అంగన్వాడి సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పోషణ మాసం నిర్వహించినట్లు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ రాజబాబు,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, కౌన్సిలర్లు, ఆర్టీఐ సభ్యులు రామచంద్రయ్య పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కల నెరవేరడం ఆనందంగా ఉంది



**– ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**హనుమకొండ, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగాశుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్లలోని 256 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, తోట వెంకటేశ్వర్లు, ఏనుగుల మానస రాంప్రసాద్, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2,000 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 20.80 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా రూ. 42.03 కోట్లు విడుదల చేయడం జరుగుతోందని అన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఉచిత విద్యుత్తు, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటివరకు 80 శాతం హామీలను నెరవేర్చామని, మిగిలిన వాటిని కూడా దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు జీ ప్లస్ త్రీ విధానంలో ఇండ్లు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వ భూములను గుర్తించి త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్లు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారుల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై ఉద్రిక్తత

**శంకర్ గౌడ్‌కు నివాళులర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.**
**మృతదేహాన్ని డిపోకు తరలింపుపై ఆందోళనలు, ఉద్రిక్తత**
**రోడ్డుపై రెండు గంటలపాటు బైఠాయించిన కేంద్ర మంత్రి**
**న్యాయం జరిగే వరకు కదిలేది లేదు బండి సంజయ్.**
**10 లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించిన బండి సంజయ్.**



**వరంగల్ జిల్లా /నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 23.**

నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శంకర్ గౌడ్ మృతదేహాన్ని ఆర్టీసీ డిపోకు తరలించడంపై కార్మికులు, ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉత్కంఠభరితంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నర్సంపేటకు చేరుకుని శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలాంటి విషాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన విమర్శించారు. శంకర్ గౌడ్ మృతదేహాన్ని ఆర్టీసీ డిపోకు తరలించడాన్ని నిరసిస్తూ బండి సంజయ్ స్వయంగా రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా రోడ్డుపై కూర్చొని న్యాయం కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "శంకర్ గౌడ్ కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు నేను ఇక్కడి నుంచి కదిలేది లేదు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగ భరోసా కల్పించాలి. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు. బండి సంజయ్ 10 లక్షలు రూపాయలను శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రకటించారు. శంకర్ గౌడ్ మృతి నేపథ్యంలో కార్మిక సంఘాలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతుండగా, నర్సంపేట ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు భారీగా మోహరించారుఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, ధర్మారావు, శ్రీధర్, వెంకటరమణ, చాడ శ్రీనివాసరెడ్డి, రావు పద్మ, సంతోష్ రెడ్డి, రావుల కిషన్, బాకమ్ హరి శంకర్, కుమార్ యాదవ్, నరసింహ రాములు, రేపు శ్రీను, సందీప్, రామచంద్ర రెడ్డి, అంబేద్కర్, వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు జిల్లా నుండి అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు

## అర్హులైన మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు




**సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి**
**జిల్లా కలెక్టర్/జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ స్నేహ శబరీష్**
**మహబూబాబాద్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :**

జిల్లాలో 20262028 సంవత్సరానికి సంబంధిచిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్ఓను అడిగి తెలుసుకున్నారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా (447) ఆన్లైన్ దరఖాస్తులు వచ్చాయని, అట్టి దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి కార్లు అందించాలని,ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని,బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో డీపీఆర్ఓ పి. రాజేంద్ర ప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సి.హెచ్ శ్రీనివాస్, ఈరగాని బిక్షం, వేముల అయోధ్య రామయ్య, నవాబ్, , షేక్ అక్రం, ఎం.మోహన్ రెడ్డి, గాడిపెల్లి శ్రీహరి, ఉమ్మగాని మధు, ఉప్పల రంగ, సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంతోనే మలేరియా రహిత

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ర్యాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశం.**
**జనగామ, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :**

మలేరియా రహిత జిల్లాగా మార్చేందుకు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రపంచ మలేరియా దినోత్సవం (ఏప్రిల్ 25) ఏర్పాట్లు, నివారణా చర్యలపై వైద్యారోగ్య శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మలేరియా నియంత్రణ కేవలం మందులతోనే కాకుండా, ఇంటింటి అవగాహన మరియు పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యమని స్పష్టం చేశారు.కలెక్టర్ సూచించిన కీలక చర్యలు: నిఘా, వైద్యం జిల్లాలో జ్వరాల పట్ల నిరంతర నిఘా ఉంచాలి. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లు అందుబాటులో ఉంచాలి.ముందస్తు ప్రణాళిక, గత ఏడాది నమోదైన కేసులను విశ్లేషించి, ఈసారి కేసులు పెరగకుండా హాట్‌స్పాట్ ఏరియాల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి.పారిశుద్ధ్యం, గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. మురుగు కాల్వల శుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు, గుంతలను పూడ్చడం వంటి పనులపై పంచాయతీ, మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.దోమల నియంత్రణ: ఫాగింగ్, ఇతర నివారణ చర్యలను క్రమం తప్పకుండా నిర్వహించాలి. ఏప్రిల్ 25న ఉదయం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతను ఒక సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీపీఓ వెంకట్ రెడ్డి, జెడ్పీ సీఈవో రంగా రావు, మున్సిపల్ మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి




**- బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్**

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం జిల్లా ప్రతినిధి : ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు మద్దతుగా యాదగిరి గుట్ట డిపో వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులను ఆగం చేస్తోందని మండిపడ్డారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా కార్మికుల సమస్యలను పట్టించుకున్న నాథుడే లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై ఆయన స్పందిస్తూ.. అది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. తక్షణమే బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు తమ హక్కుల కోసం శాంతియుత పోరాటం కొనసాగించాలని, బీజేపీ పార్టీ వారికి పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల, పట్టణ నాయకులు ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్చలతో సమస్యలు పరిష్కారం



**ఆర్టీసీ ఉద్యోగస్తులు ఆత్మహత్యలు వద్దు**
**తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**
**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఏప్రిల్ 25:**

నల్గొండ పట్టణ కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆర్ .టి.సి. కార్మికులు , ప్రభుత్వం పట్టుదలతో వెళ్లకుండా ప్రజల పక్షాన ఆలోచన చేసి , సమ్మెను విరమించే దిశగా ఆలోచన చేయండి . ఆర్టీసీ కార్మికుడు శంకరయ్య గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తున్నాను. కేవలం చర్చల ద్వారా మాత్రమే సమస్యలకు పరిష్కారం అవుతాయి. ఆత్మహత్యల వలన కుటుంబాలు నష్టపోతాయి. యసంగి కొనుగోళ్ల విషయంలో కొనుగోళ్లు వేగంగా సాగుతున్నాయి. ఈ సారి తాలు సమస్య ప్రధానంగా ఇబ్బంది ఉంది. సీడ్స్ ద్వారానే తాలు సమస్య వస్తుందని అధికారులు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులు తరలించే కార్యక్రమాన్ని వేగంగా చేయాలని కోరుతున్నాం , అకాల వర్షాలతో రైతులు నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వానికి విజ్ఞప్తి , మిగతా రాష్ట్రాల్లో పండిన ధాన్యాన్ని ప్రభుత్వాలు కొనడం లేదు. అందువల్ల మిగిలిన రాష్ట్రాల రైతులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి అక్కడి కన్నా ఎక్కువ రేట్ కి తెలంగాణ లో అమ్ముకొని వెళుతున్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నష్టం చేసేలా ఉంది.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్లు కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో సాయం చేయాలని కోరారు . అయిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయడం లేదు.

వాస్తవాలను పక్కన పెట్టి ప్రతిపక్షాలు రాజకీయం చేయడం తప్పు. ప్రజలను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలి అని చూడవద్దు.సెక్షన్ 8 ప్రకారం నోటీసులు ఇవ్వలేదు కాబట్టి హరీష్ రావు , కేసీఆర్ గార్లపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించవద్దు అని హై కోర్ట్ తెలిపింది. యువత రాజకీయాల్లోకి రావాలి , వారికి అవకాశాలు రావాలి అనే నేను కోరుకుంటున్నాను.

నేను పోటీ చేసే విషయం అప్పటి రాజకీయ పరిస్థితులు బట్టి నిర్ణయం తీసుకుంటాం

## గ్రామాభివృద్ధియే దేశ ప్రగతికి సోపానం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :**

గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని, దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు.

శుక్రవారం రోజున జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధతలభించిందని, 1993 ఏప్రిల్ 24 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చినందున ప్రతి ఏటా ఈ రోజును జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కేవలం నినాదంగా మిగలకుండా, ములుగు జిల్లాలోని ప్రతి పల్లెలోనూ ఆచరణలోకి తేవాలని సూచించారు. అందుకోసం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామాల సమస్యలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించాలన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో పనిచేసి నిధులను సక్రమంగా వినియోగించుకుని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, పారదర్శకత, జవాబుదారీతనంతో పరిపాలన అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద



**జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన**
**జిల్లాలో ఘనంగా పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)**

శుక్రవారం నాడు స్థానిక సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నందు గల మీటింగ్ హాల్లో జిల్లా మహిళా ,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి జె.స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమము, అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే,అక్షరభ్యాసం, అన్నప్రసనా, గర్భిణీలకు శ్రీమంతాలు, జిల్లా స్థాయిలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి సిడిపివోలకు, సూపర్వైజర్లకు, పోషణ అభియాన్ సిబ్బందికి, అంగనవాడి టీచర్లకు మేమేంటో,ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విద్యచందన మాట్లాడుతూ ఆరోగ్యవంతులైనా పౌరులే దేశానికి అసలైన సంపద అని మనం తీసుకునే ప్రతి ముద్ద మన ఆరోగ్యానికి పెట్టుబడి కావాలన్నారు. ఈ పోషణ పక్వాడా స్ఫూర్తిని ఈ 15 రోజులే కాకుండా, ఏడాది పొడవునా కొనసాగించే విధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందించి అంగన్వాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని కోరారు.2026 పూర్తి అయ్యే నాటికి మన జిల్లా పోషకాహార లోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలనే లక్ష్యంగా పెట్టుకొని క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేయాలని కేవలం ఆహారం తినడం వేరు, శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు అందేలా 'పోషక విలువలు' ఉన్న ఆహారం తీసుకోవడం వేరు అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినా మాట్లాడుతూ పోషణ పక్వాడ 2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 2061 అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులతో పాటు ప్రజలలో కూడా పౌష్టికాహార విలువల పై అవగాహన పెంపొందించామని తెలిపారు.ఒక బిడ్డ ఆరోగ్యం తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే మొదలవుతుందని గర్భిణీ స్త్రీలు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లతో పాటు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల ఆ బిడ్డకు జీవితాంతం అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుంది అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో కాలానుగుణంగా సామూహిక వేడుకలైన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు నిర్వహించినట్లయితే పౌష్టికాహార విలువలపై ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలపై మరింత అవగాహన కల్పించినట్లయితే ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యులవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యాభ్యసించిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంతోపాటు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం , శ్రీమంతాలు , పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలు , సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీలత, వైద్య విద్య శాఖ అధికారులు సతీష్, డాక్టర్ రాకేష్, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, జిల్లా మహిళా సాధికారిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నైపుణ్యంతోనే యువతకు నవవసంతం

### – జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**టాస్క్ సెంటర్ ద్వారా 250 మందికి ఉపాధి,**
**శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ.**
**ములుగు, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :**

యువత నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన సంక్షేమ వారోత్సవాల్లో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ఆయన అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంకుచిత భావనలు వీడి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకా శాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ములుగు యువత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు 10 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామని, తద్వారా 250 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన వెల్లడించారు ఉచిత శిక్షణ, టాస్క్, ఐటీడీఏ, డీఆర్డీఏ,

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి మార్గాలను ప్రభుత్వం చూపుతోంది ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదు: కష్టాలను అధిగమిస్తూ లక్ష్యం వైపు సాగాలని, సమయాన్ని వృథా చేయకుండా ఏదో ఒక రంగంలో స్థిరపడాలని కలెక్టర్ సూచించారు ఐటీడీఏ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొందిన మహిళలకు కలెక్టర్ ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు, ఐటీడీఏ ఏపీవో నాగోరావు, డీఆర్డీఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు



**ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించి ఆర్థిక స్వావలంబన సాధించాలి – జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన "నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్" ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్‌ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## 'ఉపాధి' లక్ష్యాలను చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**కోరుట్ల (వుదయం ప్రతినిధి)** కథలాపూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంపుపై ప్రత్యేకంగా చర్చించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో మరిన్ని కూలీలను ఉపాధి హామీ పనుల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో పనుల అందుబాటును పెంచాలని ఆదేశించారు పనుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు పనుల ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలన్నారు కూలీల హాజరు నమోదు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు మస్టర్ రోల్స్ లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు పనుల తీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు ఉపాధి హామీ పనులలో మహిళలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు ప్రతి పనిని ఫోటో క్యాప్చరింగ్ ద్వారా ఎన్ఎంఎంఎస్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకమని పేర్కొన్నారు ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు వేసవి కాలం అయినందున ఉపాధి హామీ పనులకు వచ్చే వారికి తగిన ఏర్పాట్లు చేయాలని షేడ్ నెట్ లు తగిన నీడ త్రాగు నీరు ఓఆర్ఎస్ ప్రథమ చికిత్స తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి డిఆర్డిఓ రఘువరన్ తహసీల్దార్ ఎంపీడీఓ ఏపిఏ లు ఈసీ లు టీఏ లు కంప్యూటర్ ఆపరేటర్ లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాద్, వుదయం ప్రతినిధి :** అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయం కోసం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ ప్రాంతంలో ఎంపిక చేసిన స్థలాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళ నిర్మాణానికి ఈ స్థలాన్ని ఖరారు చేసినందున, శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే పనులు ప్రారంభించి, నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీ.ఈ రాందాస్, తహసీల్దార్ విఠల్, అధికారులు ఉన్నారు.

## సమ్మెను శాంతియుతంగా కొనసాగించాలి

### జిల్లా ఎస్పీ నికిత పంత్

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ కార్మికులు సమ్మెను శాంతియుతంగా కొనసాగించాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నికిత పంత్ అన్నారు ఆసిఫాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం సందర్శించారు. సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు సమ్మెను శాంతియుతంగా కొనసాగించాలని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు.



## అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మాట్లాడుతూ, అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జిఓ ననుసరించి నియమ నిబంధనలు తప్పకుండ పాటించాలని అన్నారు.మీడియా ప్రతినిధులు ప్రజలకు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. మీడియా రంగంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రిడిటేషన్ ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, డిపిఆర్వో తిరుమల, కమిటీ సభ్యులుగా వి.రజనీకాంత్, మంత్రి ఆంజనేయులు, వుక్కల్కర్ రాజేందర్‌నాథ్, వేణుగోపాల చారి, సయ్యద్ కౌసర్ అలీ, వి.శశిధర్, షేక్ మొయినుద్దీన్, బొక్కల వేణు, గంట చంద్రశేఖర్, మహమ్మద్ ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా..

## అక్రిడిటేషన్ల జారీకి కుట్ర

- జీవో 252 బుట్ట దాఖలు చేస్తున్న సమాచార శాఖ - పెద్ద పత్రికలకు ఉదారత చిన్న పత్రికలపై వేటు
- జీవో ప్రకారం ఇవ్వకపోతే న్యాయపోరాటం తప్పదు
- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్



**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ పూర్తి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252 అపహాస్యం పాలవుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక సంఘానికి సంబంధించిన నేతల ఒత్తిళ్లకు తలవొగ్గిన సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సాక్షాత్తు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తుంగలో తొక్కడం ఎంత మేరకు సమర్థనీయం కాదన్నారు.సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం జారీ చేసే అక్రిడిటేషన్లకు సంబంధించి జరిపిన సమావేశాలలో ప్రభుత్వ జీవోకు విరుద్ధంగా నిర్ణయాలు జరిగాయని, జీవోకు విరుద్ధంగా జారీచేసే క్రిడిటేషన్ల ప్రక్రియను అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. అక్రిడిటేషన్ జీవో కచ్చితంగా అమలు చేయాల్సి ఉండగా, అందులో మార్పులు చేర్పులు చేసే అవకాశం, అధికారం రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీకి, సమాచార శాఖ కమిషనర్ కు, మీడియా అకాడమీ చైర్మన్ కు లేదని కరుణాకర్ స్పష్టం చేశారు. అలా మార్పులు చేసే అవకాశం లేనప్పుడు రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో జీవో కు విరుద్ధంగా నిర్ణయాలు ఎందుకు జరిగాయని ఆయన ప్రశ్నించారు. జీవో ఎంఎస్ 252 ఆధారంగానే జరుగుతున్నదా? అలా అయితే, ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ ఆమోదిత సర్క్యులేషన్ సర్టిఫికేట్లు లేని పెద్ద, మధ్యతరహా వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లు ఎలా మంజూరు చేయబడుతున్నాయని, దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత సమాచార శాఖ అధికారులపైనే ఉందన్నారు. జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం, పెద్ద పత్రికల కేటగిరి లోని దినపత్రికలు ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ సర్క్యులేషన్ సర్టిఫికేట్ సమర్పించకపోతే, ఏ ప్రాతిపదికన వాటికి అక్రిడిటేషన్లు ఇవ్వబడుతున్నాయో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద, మధ్యతరహా వార్తాపత్రికలతో పోలిస్తే చాలా తక్కువగా అక్రిడిటేషన్లు పొందుతున్న చిన్న వార్తాపత్రికలకు మాత్రమే సదరు జీవోను వర్తింప చేయడం చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం చేసినట్లేనని ఆయన అన్నారు.జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ 25000 కంటే ఎక్కువ ఉంటే ఏబీసీ/పీజీఆర్ఐ/ ఆర్ఎన్ఐ ఆమోదిత ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. సదరు జీవోను ఉల్లంఘిస్తూ, అక్రిడిటేషన్ కమిటీ పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లను ఆమోదించినట్టుగా తమకు సమాచారం ఉందన్నారు. జీవో ఎంఎస్ 252ను ఉల్లంఘించి, దానికి వ్యతిరేకంగా ఆమోదాలు ఇచ్చే అధికారం అక్రిడిటేషన్ కమిటీకి ఉందా? అని ఆయన ప్రశ్నించారు. జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ సర్టిఫికేట్‌ను ధృవీకరించుకోకుండా, పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు ఏ ప్రాతిపదికన అక్రిడిటేషన్ ఇస్తున్నారని ప్రశ్నించారు.కొన్ని పెద్ద,మధ్యతరహా వార్తాపత్రికలు డీఏవీపీ/సీబీసీలో అతి తక్కువ సర్క్యులేషన్‌ను చూపిస్తూ, సమాచార శాఖలో మాత్రం ప్రకటనల రేట్లు, అక్రిడిటేషన్ ప్రయోజనాల కోసం అంతకు పెద్ద సంఖ్యలో సర్క్యులేషన్ వివరాలు చూపిస్తున్నాయన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఏజెన్సీలకు వేర్వేరు సర్క్యులేషన్‌ను చూపిస్తూ మోసం చేస్తున్న పత్రికల విషయంలో సమాచార శాఖ నిబంధనలు ఎందుకు పాటించడం లేదని ఆయన అన్నారు.

## ప్రజలకు తెలిసేలా వాస్తవాలను ప్రచురించాలి

**-జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్**



**మంచిర్యాల /ఏప్రిల్ 24, 2026(వుదయం ప్రతినిధి)**

మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలు ప్రచురించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలు, న్యూస్ చానళ్లు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని తెలిపారు. 202628 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252, ఆర్.టి. 103 ప్రకారం అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సరైన గుర్తింపు, అర్హత లేనివారు పాత్రికేయులుగా చలామణి కావడంతో అసలైన పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్ లైన్ లో అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి, గొల్లపల్లి సిద్ధార్థ, పార్వతి సురేష్ కుమార్, దేగ సత్యనారాయణ, మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్, రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, అయినంపూడి నవీన్ కుమార్, గొల్లన నరేష్, బెక్కం సదానందం, మొదంపురం సంతోష్, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్, జి.రవితేజ, మంత్రి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారానే భూ సమస్యలు పరిష్కారం

### రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆదేశం

**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే ప్రక్రి యను గ్రామ సభల ద్వారా పారదర్శ కంగా,వేగవం తంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ధర్మపురి మండ లంలోని గాదెపల్లి గ్రామంలో నిర్వ హించిన భూముల రీసర్వే అవ గాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ,భూ యజమానుల హక్కులను సురక్షితం చేసేందుకే ప్రభుత్వంఈ బృహత్తర కార్యక్ర మాన్ని చేపట్టింద న్నారు.సర్వే అండ్ బౌండరీ యాక్ట్ 1923 లోని ముఖ్యాంశాలను ప్రజలకు వివరి స్తూ, చట్టపరిధిలోనే సర్వే ప్రక్రియ కొనసాగు తుందని స్పష్టం చేశా రు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే ఈ సర్వే ద్వారా సరిహద్దు తగాదాలకు శాశ్వత పరిష్కారం లభి స్తుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల. దినేష్,ఆర్డీవో పి. మధుసూదన్,ఎడి కిషన్ ప్రసాద్,తహ శీల్దార్ ఎరుకొండ. శ్రీనివాస్,ఎఎంసి వైస్ చైర్మన్ సంగ. నరసింహులు,గాదేపల్లి సర్పంచ్ సురేష్,మండల డిప్యూ టీ సర్వేయర్ ఎ న్ . ర మ్య , మం డ ల గి ర్దా వ ర్ భాస్కర్ రావు,రెవెన్యూ ఇన్‌స్పె క్టర్లు, పంచాయితీ కార్యద ర్శులు, ప్రజాప్రతి నిధులు, నూతనంగా నియ మితులైన సర్వేయర్లు,ప్రజలు పాల్గొన్నారు.




## సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తాం

**వేములవాడలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్,**
**భీమారంలో పోలీస్ స్టేషన్ కృషి**
**రుద్రంగిలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి**
**డీజీపీ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన**
**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**
**డీజీపీ బీ శివధర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, వుదయం:** రాష్ట్రంలో సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని డీజీపీ బీ శివధర్ రెడ్డి తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో రూ.2 కోట్ల 50 లక్షలతో ఎకరం స్థలంలో ఆధునిక హంగులతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డీజీపీ బీ శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డీజీపీ బీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. మావోయిజం అంతమైందని స్పష్టం చేశారు. రాష్ట్ర పోలీసింగ్ లో నూతన మార్పులు తీసుకువస్తామని వెల్లడించారు. ప్రజల కేంద్రగానే సేవలు అందించేలా పోలీసులకు శిక్షణ ఇస్తామని, అదే స్థాయిలో విస్తృత సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ కోసం.. తమ కుటుంబ సంక్షేమం కోసం హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. హత్యలు, ఇతర కారణాలతో రాష్ట్రంలో ఎక్కువ మరణాలు జరగడంలేదని, రోడ్డు ప్రమాదాల్లోనే వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. పౌరులు బాగుంటే రాష్ట్రం.. దేశ అభివృద్ధి సాధ్యమని, ఇందులో భాగంగానే అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, భీమారంలో పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, వేములవాడలో ఆలయ భద్రత సిబ్బంది సంఖ్యను పెంచాలని డీజీపీని కోరారు. రుద్రంగి, భీమారంలో రెవెన్యూ, పరిషత్ భవనాలు ఇస్తానని మినిస్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామి కావడం అదృష్టమని పేర్కొన్నారు. రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్లు పుష్పలత, జయంత్ కుమార్, సీఐ వెంకటేశ్వర్లు, పోలీస్ హౌసింగ్ బోర్డ్ అధికారులు సుందర్, రాజశేఖర్, వినేయ్ , సుదర్శన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### జనరల్ హాస్పిటల్‌లో

## ఆపరేషన్ల సంఖ్య పెంచాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)** గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు గోదావరిఖని జనరల్ హాస్పిటల్ పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆపరేషన్ల సంఖ్యను పెంచాలని, ఆపరేషన్ థియేటర్‌లో సర్జరీలను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ కేర్ ఐసీయూలో సర్జరీలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని గమనించి, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య సిబ్బంది విధులను కచ్చితంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్, డి సి హెచ్ ఎస్ శ్రీధర్, హెచ్‌ఓడీ డాక్టర్. మంజూష, డాక్టర్ లు అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

### శిక్షణలో నేర్చుకున్న అంశాలతో..

## గ్రామీణ అభివృద్ధికి ముందడుగు వేయాలి

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాదులో 6 వారాల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న ఎంపీడీవో లు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శిక్షణలో పొందిన జ్ఞానం అనుభవాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా పని చేయాలని కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచుతూ ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు శిక్షణ ద్వారా నేర్చుకున్న పలు అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఎంపీడీవో లకు కలెక్టర్ బి సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు జెడ్పీ సీఈఓ బి గౌతమ్ రెడ్డి శిక్షణ పూర్తి చేసుకున్న ఎంపీడీవో లు పాల్గొన్నారు



# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు



## సిద్ధిపేట ఓయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆర్. చత్రపతి

- యాదవ్‌కు సన్మానం

**సిద్దిపేట బ్యూరో, ఏప్రిల్ 24 (వుదయం):**

ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ కళాశాల, సిద్దిపేటకు ప్రిన్సిపాల్‌గా ఆర్. చత్రపతి యాదవ్ నియమితులైన సందర్భంగా పూర్వ విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పల్లెటూరి ప్రసాద్, బాయికాడి లక్ష్మణ్ తదితరులు కళాశాల ఆవరణలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2012లో సిద్దిపేటలో పీజీ కళాశాల స్థాపనకు చత్రపతి యాదవ్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఆ కృషికి గుర్తింపుగా ఇప్పుడు ప్రిన్సిపాల్ పదవి దక్కడం గర్వకారణమని అన్నారు. జర్నలిజం విభాగంలో అసి



స్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందించిన ఆయనకు పదోన్నతి రావడం ఆనందదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమేష్ పాల్వాయి, మచ్చ శ్రీహరి, గణేష్, బాబు, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు నైపుణ్య అభివృద్ధి అవసరం

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

యువత తాము ఎంచుకున్న రంగంలో రాణించాలంటే చదువుతోపాటు ఆయా రంగాలపై నైపుణ్య అభివృద్ధి ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో శుక్రవారం గద్వాల ఏటిసి (అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్) వద్ద విద్యావంతులైన నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధిపై ఇస్తున్న శిక్షణ, ఉపాధి అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) నర్సింగరావు తో కలిసి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు చేస్తున్న వృత్తులు, వ్యవసాయం, తదితర పనులకు ఖాళీ సమయాల్లో సహకరిస్తే వారికి ఆయా రంగాలపై పట్టు రావడమే కాక సామాజిక పరిస్థితులపై అవగాహన కలుగుతుందన్నారు. ఏటిసిలో ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నత చదువుల అనంతరం విద్యార్థులు ఉద్యోగాలు



వచ్చే వరకు ఖాళీగా ఉండకుండా ఏదో ఒక పని చేస్తూ ఉంటేనే మెదడు చురుగ్గా పనిచేస్తుందని, తద్వారా ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండవచ్చన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి చూపేందుకు కల్పిస్తున్న వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగడమే కాక మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలపై విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామన్నారు. గద్వాలలో ఏర్పాటు చేసిన ఏటీసీలో 172 సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో కూడా త్వరలో ఏటిసి ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. ఒకప్పుడు ఇంజనీరింగ్ చదువులకు డిమాండ్ ఎక్కువగా ఉండేదని ప్రస్తుతం పాలిటెక్నిక్ కోర్సులతోనూ మంచి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉండడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. యువత ఏఐ టెక్నాలజీపై కూడా అవగాహన పెంపొందించుకుంటే సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. తాము ఒకరి వద్ద పనిచేయడమే కాక సబ్సిడీ రుణాలతో సొంతంగా వ్యాపారాలు చేస్తూ, పరిశ్రమలు స్థాపిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పించేలా విద్యార్థులు ఎదగాలన్నారు. అంతకుముందు ఏటిసీలో వివిధ అంశాలపై ఇస్తున్న శిక్షణ గురించి విద్యార్థులకు అక్కడి ట్రైనర్స్ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సుచిత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, డీఈవో విజయలక్ష్మి, డిడబ్ల్యుఓ సునంద, ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్, డిఐఈఓ హృదయ రాజ్, ప్రత్యేక అధికారి నూకరాజు, ఏఎస్పిడిఓ నాగరాజు, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, వసతి గృహ వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి మాజీ డిప్యూటీ స్పీకర్

- గౌడ సంఘం సభ్యుల ఆహ్వానం అందజేత.
- ఎల్లమ్మ దేవి కళ్యాణానికి హాజరు కావాలని విజ్ఞప్తి

**మెదక్ జిల్లా (వుదయం ప్రతినిధి)**

మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఆహ్వానిస్తూ గౌడ సంఘం సభ్యులు ఆహ్వానం పత్రికను అందజేశారు.మే 3 నుండి 5 తేదీ వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద జరుగనున్న ఈ మహోత్సవాలకు రావాల్సిందిగా గౌడ సంఘం సభ్యులు శుక్రవారం రోజున హైదరాబాద్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.ఈ సందర్భంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు బజారు సిద్ద గౌడ్, బజారు స్వామి గౌడ్, జీడిరామాగౌడ్, బజారు రంజిత్ గౌడ్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, లచ్చపేట రాములు గౌడ్, జీడి చంద్రకాంత్ గౌడ్, పరిపాటి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుకు వ్యతిరేకత

- మహిళలను అవమానించినట్టే పాయల్ శంకర్

**సంగారెడ్డి వుదయం**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కాంగ్రెస్, ఇండియా కూటమిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం దేశంలోని మహిళలందరినీ అవమానించినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ జనాభాలో సగం ఉన్న మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. అలాంటి బిల్లును కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యతిరేకించడం వారి మహిళా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తమ కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే రాజకీయ అవకాశాలు




కల్పిస్తుందని, సామాన్య మహిళలు రాజకీయాల్లోకి రావడాన్ని అడ్డుకుంటోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్యలో ఉన్న వ్యత్యాసాలను దృష్టిలో ఉంచుకుని, డీలిమిటేషన్ ప్రక్రియను శాస్త్రీయంగా చేపట్టి పార్లమెంట్ స్థానాలను పెంచి మహిళలకు అధిక ప్రాతినిధ్యం కల్పించాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పమని తెలిపారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాబోయే రోజుల్లో మహిళల ఆగ్రహాన్ని తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని పాయల్ శంకర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ విఠల్, దేశ్‌పాండే, వెంకట నరసింహారెడ్డి, మాణిక్ రావు, మీనా గౌడ్, జోష్న, తేజశ్రీ, అరుణ, దోమల విజయకుమార్, మందుల నాగరాజ్, శ్రీకాంత్, గిరిధర్, నరేన్, ప్రవీణ్, ఆదిత్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరున భారీగా పోలీస్ ల బదిలీలు?

- కొత్త డీజీపీ సీవీ ఆనంద్ నియామకంతో పాటే ఐపీఎస్ ల బదిలీలకు కసరత్తు
- భద్రతా విభాగం సలహాదారుగా డీజీపీ
- శివధర్ రెడ్డి నియామకం
- బదిలీలపై కసరత్తుకు సీఎం రేవంత్రెడ్డి శ్రీకారం?
- నిఘా విభాగం చీఫ్ గా సజ్జనార్ సిటీ సీపీగా బడుగుల సుమతి?
- హోం శాఖ ఫ్యూచర్ సిటీ
- ముఖ్య కార్యదర్శిగా సౌమ్యా మిశ్రా

**వికారాబాద్,ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ పోలీసువిభాగంలో భారీ ప్రక్షాళనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాయత్తమవుతున్నట్టు ఉన్నత స్థాయి వర్గాల సమాచారం. తెలంగాణ పోలీసు విభాగం అధిపతి (డీజీపీ) బత్తుల శివధర్ రెడ్డి ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తున్నారు. డీజీపీగా ఎవరిని నియమించాలన్న అంశంపై ఇప్పటికే స్పష్టత రాగా, ఈ పదవిలో సీవీ ఆనందన్ను నియమిస్తూ నాలుగైదు రోజుల్లో ఉత్తర్వులు వెలువరించే అవకాశాలున్నట్టు సీఎం కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. డీజీపీగా ఉద్యోగ విరమణ చేయనున్న శివధర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ భద్రతా విభాగ సలహాదారుగా నియమించేందుకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. ఎస్పీలు, పోలీసు కమిషనర్ల బదిలీలకు సంబంధించి ఆయా జిల్లాల ఇన్చార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు ఆయనకు సన్నిహితంగా ఉండే ఇరువురు మంత్రులు చెప్పారు. ప్ర భుత్వ ఆశయాలకు, విధానాలకు అనుగుణంగా పని చేసే అధికారులకు పోస్టింగ్లో ప్రథమ ప్రాధాన్యమివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్టు తెలుస్తోంది.

**అదనపు డీజీపీల స్థానాల్లో కొత్త డీజీపీలు**

అదనపు డీజీపీల స్థానాల్లో కొత్తగా డీజీపీలుగా పదోన్నతి పొందిన అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి కార్యాలయం సమాలోచనలు జరుపుతున్నట్టు చెబుతున్నారు. పౌరసరఫరాల కమిషనర్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ(టీ జీ ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్, ఫైర్ సర్వీసెస్ విభాగాల చీఫ్ లుగా అదనపు డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారులు పనిచేస్తున్నారు. ఈ విభాగాల్లో డీజీపీ స్థాయి అధికారులను నియమించాలన్న ప్రతిపాదనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యయనం చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) సీఐడీ, రైల్వే, జైళ్ళ శాఖకు సమర్థులైన అధికారులను నియమించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ గా ఉన్న సజ్జనార్ను నిఘా విభాగం(ఇంటెలిజెన్స్) అధిపతిగా ఎంపిక చేయాలని సీఎం భావిస్తున్నట్టుసమాచారం. సజ్జనార్ ను నిఘా విభాగం అధిపతిగా నియమించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తే హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్గా 1999 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన స్టీఫెన్ రవీంద్ర పేరును పరిశీలించే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు. స్టీఫెన్ ప్రస్తుతం పౌర సరఫరాల శాఖ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హోం శాఖ కార్యదర్శిగా ఉన్న సీవీ ఆనంద్ డీజీపీ గా బాధ్యతలు చేపట్టనుండడంతో ఆ స్థానంలో 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి డాక్టర్ సౌమ్య మిశ్రాను నియమించే అవకాశాలున్నట్టు ప్రచారం జరుగుతోంది. శాంతి భద్రతల విభాగం అదనపు అధికారి మహేష్ మురళీధర్ భగవత్ను కీలకమైన పదవిలో నియమించే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఖమ్మం, నిజామాబాద్, రామగుండం, సిద్ధిపేట, కరీంనగర్ పోలీసు కమిషనర్లతో సహా నిర్మల్, మహబూబ్ నగర్, సిరిసిల్ల, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మెదక్, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, జనగాం జిల్లాల ఎస్పీలకు, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీసీపీలకు కూడా స్థానచలనం ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది.

## సాంకేతిక శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళ సాంకేతిక శిక్షణ సంస్థలో 202627 సంవత్సరానికి గాను మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి .ఎల్.రాజేందర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికలు, ఇతర నిరాశ్రయ బాలికలు (అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు) దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ డిప్లొమా (డి సి ఈ) 60 సీట్లు,ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిప్లొమా (డి ఈఈఈ) 60 సీట్లు,కంప్యూటర్ ఇంజినీరింగ్ డిప్లొమా (డి సి ఎం ఈ) 60 సీట్లు,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ డిప్లొమా (డి ఈ డి ఈ) 60 సీట్లు,కొత్తగా సెమీకండక్టర్ టెక్నాలజీ డిప్లొమా (డి ఎస్ సి టి) 60 సీట్లు,ల్యాండ్ స్కేప్ డిజైన్ డిప్లొమా (డి ఎల్ డి) 60 సీట్లురాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కోర్సులో 60 సీట్లకు గాను మొత్తం 360 సీట్లలో 70 శాతం సీట్లు వీరికి కేటాయిస్తామని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని తెలిపారు. ఎంపికైన బాలికలకు ఉచిత విద్యతోపాటు, వసతి సౌక ర్యం కల్పిస్తారని చెప్పారు. దరఖాస్తుతో పాటుకుల ధృవపత్రం, (అనాథలకు వర్తించదు),ఆదాయ ధృవపత్రం (అనాథలకు వర్తించదు),తల్లిదండ్రుల మరణ ధృవపత్రం (అనాథల విషయంలో), హాస్టల్,హోమ్ నుండి సంబంధిత సూపరిం టెండెంట్,అధికారిచే జారీ చేసిన డిక్లరేషన్ ,బోనా ఫైడ్ సర్టిఫికేట్,ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ , స్టడీ సర్టిఫికేట్, పదోతరగతి మార్క్స్ మెమో కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలనీ తెలిపారు.దరఖాస్తు ఫారాలను మే నెల22 తేదీలోగా జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్, మోనప్పగుట్ట, కలెక్టర్ ఆఫీస్ పక్కన, నారాయణపేట యందు సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలకు జిల్లా బాలల పరిరక్షణ అధికారిని సంప్రదించవచ్చని తెలిపారు.

## అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి




- కేంద్ర, రాష్ట్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పక్కాగా అందించాలి,
- బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల ఉపాధి అవసరాలకు మరింత సమర్థవంతంగా స్పందించాలి,
- నాగర్ కర్నూల్
- పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యానికి తావులేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ(దిశా) కమిటీ ఛైర్మన్ డాక్టర్ మల్లు రవి, అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రదాన సమావేశ మందిరంలో దిశా సమావేశానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, పాల్గొన్నారు. ఉపాధి సృష్టి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలులో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పీఎంఈజీపీ) వంటి పథకాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి బ్యాంకు తమ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఎమ్ఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ రుణాల మంజూరులో వేగం పెంచాలని చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రధానమంత్రి ముద్ర యోజన (ముద్ర యోజన), ప్రధాన మంత్రి విశ్వకర్మ (పీఎం విశ్వకర్మ) వంటి పథకాల కింద అర్హులైన వారికి తక్షణమే రుణాలు అందించాలన్నారు.అదేవిధంగా, ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద ఆమోదం పొందిన రుణ దరఖాస్తులకు ఆశించిన స్థాయిలో రుణాలు అందించకపోవడం పట్ల ఎంపీ మల్లు రవి అసంతృప్తి వ్యక్తం చేశారు.

సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలకు వెంటనే పరిష్కరించి, లబ్ధిదారులు తమ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్యాంకర్లు కేవలం రుణాల మంజూరుకు మాత్రమే పరిమితం కాకుండా, లబ్ధిదారులకు మార్గదర్శకత్వం కూడా అందించాలని ఎంపీ మల్లు రవి సూచించారు. వ్యాపార ప్రణాళికలు రూపొందించడం, రుణ వినియోగం, తిరిగి చెల్లింపు విధానాలపై అవగాహన కల్పించడం ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ,సమగ్రంగా చూస్తే, ఉపాధి సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకింగ్ రంగం చురుకుదనం ప్రదర్శించాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎంపీ డాక్టర్ మల్లు రవి జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై పలు కీలక శాఖల అధికారులతో విస్తృత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

జరిగిన దిశ ఈ సమావేశంలో బ్యాంకింగ్ రంగం నుండి జాతీయ రహదారులు, రోడ్లు & భవనాల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, నీటిపారుదల శాఖ ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ శాఖ పనితీరుపై అధికారులు సమగ్ర నివేదికలు సమర్పించారు. మిషన్ భగీరథ అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎంపీ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యా రంగానికి సంబంధించిన అంశాలపై కూడా సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ గురుకుల పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఫలితాలు, మౌలిక సదుపాయాలపై ఎంపీ సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో పాటు, వసతి, ఆహారం, భద్రత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన వసతి గృహాల పరిస్థితిపై కూడా ప్రత్యేకంగా చర్చిస్తూ, అక్కడి పరిస్థితులను తరచుగా పర్యవేక్షించాలని సూచించారు.సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తూ ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖల పనితీరును పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా, సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ గారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్యాంకింగ్ రంగం ద్వారా రుణాల మంజూరు, స్వయం ఉపాధి అవకాశాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వైద్య ఆరోగ్యశాఖ, మెడికల్ కళాశాల, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలపై కూడా ఎంపీ గారు సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది లభ్యత, ఔషధాల సరఫరా, పరికరాల వినియోగం, అత్యవసర సేవల సామర్థ్యంపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పనులపై సమీక్ష నిర్వహిస్తూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పల్లె ప్రగతి కార్యక్రమాలు, ఉపాధి హామీ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువుల్లో పూర్తి కావాలని, పనుల నాణ్యతపై రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు.ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ, అధికారులు తమ పరిధిలోని పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీ కృష్ణ, రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలు తమతమ నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సౌకర్యాలను కల్పించేలా బాధ్యత యుతంగా అధికారులు పనిచేయాలని, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని కోరారునాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, దిశా కమిటీ సభ్యులు ఏం భగవంతు రెడ్డి, చెన్నయ్య, మణెమ్మ , డాక్టర్ వెంకట్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు పాల్గొన్నారు.

## మిరుదొడ్డిలో సాగునీటి గోస

- అడుగట్టిపోతున్న బోర్లు, ఎండిపోతున్న పంటలు

**దుబ్బాక, వుదయం (ఏప్రిల్ 24) :**

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలో రైతన్నలు సాగునీటి కష్టాలతో సతమతమవుతున్నారు. తీవ్ర ఎండలకు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లు నీరందక వెలవెలబోతున్నాయి. దీంతో ఖరీఫ్ సీజన్‌కు సిద్ధమవుతున్న రైతుల్లో ఆందోళన మొదలైంది. మిరుదొడ్డి మండల వ్యాప్తంగా గత నెల రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. దీని ప్రభావం నేరుగా వ్యవసాయంపై పడింది. మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయి అడుగంటాయి. పంట పొలాలకు నీళ్లు పె




ట్టేందుకు రైతులు వేసిన బోర్లు సైతం నీళ్లు లేక విఫలమవుతున్నాయి. వందల ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు సాగునీరు అందక వాడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక్క పంట చేతికి అందుతుందో లేదో అనే భయం వెంటాడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు పశువులకు సైతం తాగునీరు కరువైంది.ఈ నేపథ్యంలో మిరుదొడ్డి మండల రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్న సాగర్ కాలువల ద్వారా తమ మండలంలోని చెరువులను నింపాలని డిమాండ్ చేస్తున్నారు. యుద్ధప్రాతిపదికన కాలువ పనులు పూర్తి చేసి నీళ్లు విడుదల చేస్తేనే తమకు ఉపశమనం లభిస్తుందని రైతులు కోరుతున్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- తాసిల్దార్ కార్తీక్ కుమార్

**వెల్దండ, ఏప్రిల్ 24 (వు దయం):**

మండలంలోని వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ మరియు శృతిలయ కల్చరల్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వేసవి శిక్షణ పోస్టర్ లు తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఆవిష్కరించారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.మండలంలోని మోడల్ హైస్కూల్లో ఏప్రిల్ 25 నుండి మే 15 వరకు 20 రోజులు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించుచున్న సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని వారు వివరించారు. వేసవి సెలవులను వృధా చేయకుండా విద్యార్థులు ఒక మంచి చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ప్రాచీన కాలం



నాటి సాంస్కృతిక కార్యక్రమాలు నేటి సమాజంలో కనుమరుగైపోవడం వలన ఈ వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ శృతిలయ కల్చరల్ అకాడమీ వారు నిర్వహిస్తున్న ఈ యొక్క కార్యక్రమం చాలా అద్భుతం అని వారు పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా వివరించారు.. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి శ్రీరామ్ బ్రాంచ్ ఇన్చార్జిలు గోరేటి మల్లేష్ రవళి పావని శ్రీకళ పాల్గొన్నారు.

## వాగవతలి గ్రామాల రైతుల నెరవేరిన సాగు నీటి కల

- విజవంతం అయిన ఘన్ పూర్ పంప్ హౌస్ ట్రయిల్ రన్
- ఘన్ పూర్ పంప్ హౌస్ ద్వారా 4వేల ఎకరాల ఆయకట్టకు సాగు నీరు.
- 4 గ్రామాలకి, 13 చెరువులకు అందనున్న సాగు నీరు
- ఘన్ పూర్ పంప్ హౌస్ ట్రయిల్ రన్ సందర్భంగా సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు.

**నంగనూరు, ఏప్రిల్ 24 (వుదయం):**

సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం ఘనపూర్ వద్ద నిర్మించిన ఘనపూర్ పంప్ హౌస్ నేడు అధికారులు ట్రయిల్ నిర్వహించిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గం లోని వాగవతలి గ్రామాలకి సాగు నీటి కోసం నాడు కెసిఆర్ ఆశీస్సులతో నీటి పారుదల శాఖ మంత్రి గా ఉన్న సమయం లో గండిపల్లి రిజర్వాయర్ ద్వారా సిద్దిపేట నియోజకవర్గం



లోని ఈ వాగవతలి గ్రామాలకి నీటిని ఇవ్వాలని ప్రతిపాదన ఉండేదన్నారు. కానీ ఇక్కడి రైతులకు మేలు జరగదనే ఉద్దేశ్యం తో నాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఘన్ పూర్ పంప్ హౌస్ ) ను మంజూరు చేశామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే పంప్ హౌస్ పనుల చివరి దశ వరకు పూర్తి అయ్యాయని కొద్దీ పనులు మిగిలిపోయాయాని ఈ ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టడం లో కొంత ఆలస్యం అయినప్పటికీ నేడు ట్రయిల్ రన్ చేయడం విజయవంతం కావడం వాగవతలి ప్రాంత రైతులకు శుభవార్త అని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా పెద్దవాగుకు చేరే నీటిని ఘనపూర్ పంప్ హౌస్ కు 24 మీటర్ల ఎత్తు నుండి లిఫ్ట్ చేస్తామని, ఘన్ పూర్ పంప్ హౌస్ నుండి 24 మీటర్ల ఎత్తు నుండి కెనాల్ కు నీటిని పంప్ చేసి కెనాల్ ద్వారా వాగు అవతలి గ్రామాలకు సాగు నీరు అందనుందన్నారు. ఇలాంటి గొప్ప కల సాకారం కావడం సంతోషం గా ఉందన్నారు. ఈ పంప్ హౌస్ కెనాల్ ద్వారా ఘనపూర్, అక్కనపల్లి, గట్ల మాల్యాల, ఖాతా గ్రామాలలో 4142 ఎకరాల ఆయకట్టకు, ఘన్ పూర్ లో 4 చెరువులు, అక్కెనపల్లి లో 4 చెరువులు, గట్ల మాల్యాల లో 5 చెరువులకు నీరు రానున్నాయని చెప్పారు. వాగు అవతలి గ్రామాల కల ఫలించిందని, సాగు నీటి కల సాకారం అయిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పంప్ హౌస్ భూ సేకరణకు సహకరించిన వారందరికీ పాదాభివందనాలని తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం



- రాయపోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పిట సుధాకర్
- వీరారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**దౌల్తాబాద్, ఏప్రిల్ 24(వుదయం):**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పిట సుధాకర్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ రొయ్యల సుగుణ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన స్థాయిని మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి మౌలిక అవసరమని, గృహహీనులకు గౌరవప్రదమైన జీవితం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అర్హుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థులు ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని పనులను వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అలాగే విద్యుత్, తాగునీరు, రహదారులు, కాలువలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణువర్ధన్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు గొల్ల వసంత, రాగి పోచమ్మ, గిరిపల్లి మహిపాల్, రేషన్ డీలర్ గొల్ల శ్రీనివాస్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలి



**– ఎండల నేపథ్యంలో జాగ్రత్తలు, కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి**
**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :**

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు శుక్రవారం రోజున జనగామ మండలం ఓబుళ కేశవ పురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు పద్ధతిని పరిశీలించారు

ఇప్పటి వరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోలు అయిన ధాన్యం ఎంత, మిల్లు లకు రవాణా చేసినది ఎంత అని మొదలుగు వివరాలను కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు తేమ శాతం రాగానే టోకెన్ పద్ధతి ద్వారా ధాన్యం కొనుగోలు జరగాలని, సరిపడ గన్ని బ్యాగులని అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, వెంట వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని... అలాగే వేసవి ఎండల దృష్ట్యా ప్రతీ కేంద్రంలో రైతుల సౌకర్యర్థం మౌలిక వసతులు ఉండాలని కలెక్టర్ తెలిపారు

# ఆర్టిసికార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ.

**ఏప్రిల్ 24 భూపాలపల్లి వుదయం ప్రతినిధి).**



ఆర్టీసీకార్మికులు చేస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండివైఖరి వీడి ఆర్టీసీ కార్మికుల యొక్క డిమాండ్ పరిష్కరించాలని అన్నారు.

కార్మికుల యొక్క డిమాండ్స్ పరిష్కరించాలి వారు విధుల్లోకి వచ్చేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని,భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ గా, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము దీనికి గల కారణం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ ఎగ్జామ్స్ రాసే సమయంలో వారికి సకాలంలో బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ నేపథ్యంలో

జరగవలసిన డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్స్ వాయిదా వేయడం జరిగింది. దీనికి సంబంధించి ప్రధానమైనటువంటి కారణం ఆర్టీసీ కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని వారు సమ్మె చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ తెలియజేశారు,ఏదైతే ఆర్టీసీకార్మికుల యొక్క 32 న్యాయమైనటువంటి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి వారిని విధుల్లోకి వచ్చేలాగా చూడాలని వారు ఈ సందర్భంగా అన్నారు.. ఏదైతే ఆర్టీసీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెకు సంబంధించి ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అని వారు తెలియజేశారు, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఎగ్జామ్స్ ఇలా వాయిదా పడితే డిగ్రీ తర్వాత క్యాంపస్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థిని విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వారితో చర్చలు జరిపి వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాల్సిన దిశగా ప్రభుత్వం వెళ్లాలని ఈ సందర్భంగా మేము కోరుతున్నాము.

# పర్ష నాయక్ తండాలో భారీ అగ్నిప్రమాదం ఆరు ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం

**వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 24.**



నర్సంపేట పట్టణంలోని 16వ వార్డు పరిధిలోని పర్ష నాయక్ తండాలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర అగ్నిప్రమాదం సంభవించి సుమారు 6 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. కోతకు సిద్ధంగా ఉన్న ఈ పంట బానోతు సమ్మయ్య, మేహా, రవి, కిషన్, నారాయణ, సారయ్య, హరి సింగ్, వీరస్వామి రైతులకు చెందింది. స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో మిగిలిన పొలాలకు ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న స్థానిక కౌన్సిలర్ భానోత్ నవీన్ నాయక్ ఘటనాస్థలానికి చేరుకుని రైతులను పరామర్శించారు. ఆయన చొరవతో రెవెన్యూ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే పంచనామా నిర్వహించారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.10 లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ సందర్భంగా నవీన్ నాయక్ మాట్లాడుతూ, కోతకు సిద్ధంగా ఉన్న పంట కాలిపోవడం రైతులకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ కార్మికులు ఆత్మబలిదానాలు సరికాదు ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి

**జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్.**

**వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 24.**



ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల కోసం జరుగుతున్న సమ్మె సందర్భంగా కోల శంకర్ ఆత్మబలిదానం చేసుకోవడం తీవ్ర విషాదకరమని తెలిపారు. గురువారం ముత్తోజిపేటలో అమరుడు కోల శంకర్ భౌతికదేహానికి అంబటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికులు ఆవేశానికి లోనై ప్రాణత్యాగాలకు పాల్పడకుండా ఉద్యమ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో ఆర్టీసీ కార్మిక నాయకులతో ప్రభుత్వం చర్చలు కొనసాగుతున్నాయని, అవి సఫలమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మృతుడు కోల శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటి రామచందర్, మహబూబ్ అలీ, ఎడితాల రాజేష్, గుంటి సంజీవ, సాయికుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరుపల్లి చరిత్రలో సరికొత్త అధ్యాయం



**జిల్లాలోనే తొలి 100% హెల్మెట్ ధారణ గ్రామంగా ఆవిర్భావం**

**చిట్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)**

ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం 2026లో భాగంగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గుంటూరుపల్లి గ్రామంలో 'అరైవ్ ఆలివ్' ప్రోగ్రాం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ద్విచక్ర వాహనదారులకు 100 హెల్మెట్లను పంపిణీ చేశారు. తద్వారా జిల్లాలోనే మొదటి 100% హెల్మెట్ ధారణ గ్రామంగా, అలాగే "నో హెల్మెట్ నో ఎంట్రీనినాదంతో ఆదర్శ గ్రామంగా గుంటూరుపల్లి నిలిచింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. 2025 గణాంకాల ప్రకారం మన జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాల సంఖ్య ఆందోళనకరంగా ఉందని హెల్మెట్ ధరించకపోవడమే మెజారిటీ మరణాలకు ప్రధాన కారణం అని గుంటూరుపల్లి గ్రామం నేడు తీసుకున్న ఈ నిర్ణయం జిల్లా వ్యాప్తంగా మార్పుకు నాంది కావాలి అని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం అనేది కేవలం చట్టం కోసం కాదు, అది మీ కుటుంబానికి ఇచ్చే భద్రత. గుంటూరుపల్లి గ్రామస్థుల చొరవను చూసి జిల్లాలోని మిగతా గ్రామాలు కూడా స్ఫూర్తి పొందాలి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణ కోసమే పనిచేస్తుందని, యువత వేగాన్ని నియంత్రించుకొని హెల్మెట్‌ను కవచంగా మార్చుకోవాలని సూచించారు సీఐ మల్లేష్ మాట్లాడుతు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నో ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు

ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్, టేకుమట్ల ఎస్ఐ అమూల్య, మొగుళ్ళపల్లి ఎస్ఐ సురేష్, చిట్యాల ఎస్ఐ3 ఈశ్వరయ్య తో పాటు పాశం వీరశంకర్,శాకమూరి అమర్,మన్నెం పద్ద తిరుపతయ్య,మక్కెన అవినాష్, గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం పాలాభిషేకం

**తొర్రూరు ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికికి పాలాభిషేకం చేసిన తొర్రూరు ఆర్యవైశల ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్.ఆర్య వైశ్యులు.. తదుపరి గౌరీ శంకర్ మాట్లాడుతూ, వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాల నీ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ లో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకంనిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు రేవంత్ రెడ్డికి రుణపడి ఉన్నాము,అని తెలిపారురాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ కృషి వల్ల ఈ అరుదైన అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జాల. అనిల్ కుమార్, సామ. రామ్మూర్తి, తమ్మి రమేష్,దారం.కుమారస్వామి, నాళం. కృష్ణమూర్తి కుమారస్వామి,దారం.మధు,మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుమహంకాళి. వెంకటేశ్వర్లు.పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేషమైన స్పందన

**లెఫ్టినెంట్ ప్రొ. బి. చంద్రమౌళి**

**కాజీపేట, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :**



పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల, ఆటోనోమస్ హనుమకొండలో జాబ్ మేళా ఘనంగా జరిగిందని ఈ జాబ్ మేళాకు విశేషమైన స్పందన లభించిందనీ వివిధ కళాశాలల నుండి దాదాపు 290 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకొని, జాబ్ మేళాకు హాజరు అయ్యారని, అందులో 80 మందిని షార్ట్ లిస్ట్ చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అన్నారు. ఈ జాబ్ మేళాలో 45 మందికి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందనీ అందులో 27 మంది పింగిళి కళాశాల విద్యార్థులు ఉండడం సంతోషించ దగినదని,ఇంకా రెండవ,మూడవ దశలో జరిగే సెలక్షన్స్ లలో మరొక 70 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభిస్తాయని ఇది కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ అన్నారు. పే టి ఎం, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్ కాన్, హెటిరో మొదలైన సంస్థలలో ఉద్యోగాలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ రాకేష్ ఈసందర్భంగా అన్నారు. టి ఎస్ కే సి కో ఆర్డినేటర్ పి డి సుజాత, టి ఎస్ కే సి మెంటార్ రఫీ ఆధ్వర్యంలోఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు వివిధ సంస్థలలో ఉద్యోగాలకు ఎంపిక కావడం నిజంగా అభినందనీయమని నిర్వాహకులు అన్నారు.

కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా జి సుహాసిని,ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్డా.సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం .అరుణ, వివిధ విభాగాల అధిపతులు, భోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ జాబ్ మేళా లో వివిధ సంస్థల ఉద్యోగాలకు ఎంపిక కావడం తమకు చాలా సంతోషంగా ఉందని కొత్తగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఆనందంగా అన్నారు.

# బచ్చల ఎర్రన్నకు కొమురంభీం పోరాటమే స్ఫూర్తి



**పోడుభూములకు పట్టాలు ఎర్రన్న పోరాట ఫలితమే**
**బచ్చల ఎర్రన్న కుటుంబానికి అండగా నిలుస్తా**
**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మహాముత్తారం ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి)**

జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆనాడు అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేసిన కొమురంభీం పోరాట స్ఫూర్తితోనే బచ్చల ఎర్రన్న ముందు కుసాగారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.శుక్రవారం మహాముత్తారం మండలం మాదారం గ్రామంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు బచ్చల ఎర్రయ్య కుటుంబాన్ని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి తో కలిసి ఆయన పరామర్శించి ఎర్రన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బచ్చల ఎర్రన్న 2008నుంచి గిరిజన నాయకుడిగా తనకు పరిచయం ఏర్పడిందని, ఆనాడు ఎర్రన్నతో పాటు పలువురు గిరిజన నేతలతో కలిసి కొమురంభీం విగ్రహం పెట్టడానికి ప్రయత్నం చేస్తే ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆయన గుర్తు చేశారు. కొమురంభీం పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని, ఆయన పేరు లేకుండా తెలంగాణ లేదన్నారు. బచ్చల ఎర్రన్న లాంటి వాళ్లు అనేక మంది గిరిజనుల పోరాటంతో పోడు భూముల పట్టాలు సాధించుకున్నామని, ఈ పోడుభూములకు రైతుబంధు కూడా వచ్చినట్లు రైతులు చెప్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరకుంటున్నరంటే ఎర్రన్నలాంటి నాయకులే కారణంమన్నారు. అయితే 55ఏండ్లుగా నాయకులు, ప్రజల మధ్యలో ఉండి ఒక ఇల్లు లేకుండా ఉండటం ఆయన నీతికి నిజాయితీకి నిదర్శనమన్నారు. ఆనాడే మన పెద్దలకు మహనీయులు అర్థం అయి ఉండి రాజ్యాంగం తెలిసి ఉంటే ఈనాడు అకలితో ఉండేవాళ్లం కాదన్నారు. మన కోసం గొప్పగా మార్గం చూపినా ఆ మార్గం మనకు తెలువకుండా అడ్డుకుని ఇక్కడి నాయకులను మనకు దేవుళ్లుగా చూపించిండ్లు కనుకనే ఇవ్వాల్టికి ఎర్రన్నకు ఇల్లు లేదన్నారు. అంబేద్కర్ అర్థమై రాజ్యాంగంలోని హక్కులు తెలిసి ఉండే అభివృద్ధి చెందేవాళ్లమని, ఇలాంటి పరిస్థితులు తెలిసి తాను మహనీయుల గురించి రాజ్యాంగం గురించి చెప్తున్నట్లు వివరించారు. ఆనాడు ఎర్రన్న అనారోగ్యంతో ఉన్నప్పుడు చెప్పుకోలేకపోయాడని, ముందే తనను ఒత్తిడి చేసి ఉంటే ఎర్రన్నను బతికించుకునేవాళ్లం కావచ్చనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఎవరికి ఆపద వచ్చిన పక్కవాళ్లు సాయం చేసుకోవాలని, డబ్బు అధికారం ఎప్పుడు శాశ్వతం కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఎర్రన్న కుటుంబానికి తాను అండగా నిలుస్తానని, వారికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలోనాయకులు జక్కు రాజేష్, శ్రీపతి బాపు,మహిళా నాయకురాలు కేదారి గీత, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఆత్మహత్య కాదు ఇది ప్రభుత్వ హత్య




**ఆర్టీసీ కార్మికుల అన్ని డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలి**

**కొత్తగూడ ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

ఆర్టీసీ కార్మికుల అన్ని డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ మండల కార్యదర్శి బుర్కా బుచ్చి రాములుఅన్నారు.శుక్రవారం కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి ఆర్టీసీ కార్మికులు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తూ తనకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తరఫున నివాళులు అర్పించారు. ఈసందర్భంగాబూర్కాబుచ్చి రాములు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ మండల కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన 32 డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నాం అని 41 రోజుల ముందుగా ప్రభుత్వానికి సమ్మె నోటీస్ అందించింది దానిపై సరైన సమాధానం ప్రభుత్వం నుండి రాక దీనిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల మనస్థాపానికి గురై నిన్న ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయాత్నానికి పాల్పడ్డాడు 80 శాతం కాలిన గాయాలతో వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ కు తరలించగా మృతి చెందాడు ఇది ప్రభుత్వ హత్యఅని ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని ఆరోపించారు. ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్న, ఇ శ్రీశైలం, మండల నాయకులు తాళ్ల పెల్లి ప్రభాకర్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ మాజీ వైస్ ఎంపీపీ భూక్య శంకర్, భూక్య పూర్ణ చందర్,ఈర్య పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి



**వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా**
**మృతిచెందిన శంకర్ గౌడ్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్రే ఇవ్వాలి**

**రాయపర్తి ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణలో ఆర్టీసి కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులకు మద్దతు నిరసన చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు జాతీయ రహదారిపై వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. ఆర్టీసీ కార్మికుల కొంతకాలం గా తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎలాంటి పక్షపాతం లేకుండా కార్మికులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఇటీవల నర్సంపేట డిపోకు లో మృతి చెందిన ఆర్టీసీ కార్మికులకు శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణం 10 లక్షల ఎక్స్రే చెల్లించాలని ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం కల్పించాలని ఆ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.

కార్మికుల జీవిత బత్యాల పెంపు ఉద్యోగ భద్రత పిఎఫ్ పెన్షన్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు రోడ్డున .పడేయడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, చందు రామ్ సంధి దేవేందర్ రెడ్డి, పెండ్లి సుధాకర్ రెడ్డి, కంది ప్రభాకర్, చిన్నల ఉప్పలయ్య, కుమార్, కుంట రాంబాబు,సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, ఎనగందుల యాదగిరి, పాము మనోహర్,జీవన్, రవి, చందు లక్ష్మన్, భూక్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సమ్మేళనాని విజయవంతం చేద్దాం



**గడప లోపలే కులం....**
**గడప దాటితే హిందువులం..**
**అనే నినాదంతో హిందూ సమ్మేళన కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరవుదాం**

పరకాల, ఏప్రిల్ 24, పరకాల (వుదయం ప్రతినిధి): ఈనెల 28న పరకాల పట్టణంలోని గొర్ల అంగడి ప్రాంతంలో నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హిందువులు తరలి రావాలని కోరారు.శుక్రవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో కమిటీ అధ్యక్షుడు కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యపరిచి ఒక తాటిపైకి తీసుకురావడమే సమ్మేళన లక్ష్యమని తెలిపారు.ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, కోశాధికారి సీఏ యుగేంద్ర చారి, కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ ,గాజుల నిరంజన్, ఆకుల శ్రీధర్, అడగాని జనార్ధన్ రావు, మడికొండ సంపత్, పల్నాటి సతీష్ , బోయిన విజయ్, పావుశెట్టి అనిల్ కుమార్,సుమలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ మృతి పట్లతీవ్ర దిగ్భ్రాంతి

**వ్యక్తం చేసిన టిఆర్పి మండల అధ్యక్షుడు.**

**ఏప్రిల్ 24 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి టిఆర్పి మండల అధ్యక్షుడు బోనగిరి రాజేష్ పటేల్ నర్సంపేటకు చెందిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి పట్ల టీఆర్పీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనను ఆయన ఆత్మహత్యగా కాకుండా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగినదిగా అభివర్ణించారు. మృతుడి కుటుంబానికి రూ. 1 కోటి పరిహారం అందించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ప్రభుత్వం మొండి వైఖరి వీడి ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి వారిని విధుల్లోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.

# మృతదేహానికి నివాళులు అర్పించడం నేరమా..



**పోలీసులు అత్యుత్సాహంతో రాణాను అరెస్టు చేయడం సిగ్గుచేటు.**
**బిజెపి జిల్లా నాయకుడు ఆబోతు రాజు యాదవ్.**

**ఖానాపురం, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వము ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులు ధర్నా చేస్తూ గురువారం ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని నిప్పంచుకోగా చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతి చెందగా మృతి చెందిన శంకర్ గౌడ్ మృతదేహానికి మృతుని స్వగ్రామంలో ఇంటి వద్ద మృతదేహానికి నివాళు అర్పించడానికి వస్తున్న భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డిని పోలీసులు ముందస్తుగా అత్యుత్సాహంతో అరెస్టు చేయడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు ఆబోతు రాజు యాదవ్ ప్రభుత్వంపై పోలీసులపై తీవ్రంగా మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని సందర్శించే నైతిక హక్కు ఎవరికైనా ఉందని అలాంటి హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు అణిచివేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రభుత్వాన్ని పోలీసులను ప్రశ్నించారు. బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, పోలీసుల అన్యాయ

చర్యలపై సమగ్ర విచారణ జరపాలని బీజేపీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# ముకత్ భారత్ అభియాన్ వైద్య శిబిరాన్ని సద్వినియోగ చేసుకోవాలి.



**ఎక్సరే ద్వారా టీబీ పరీక్షలు.**
**గ్రామ సర్పంచ్ దాసరి రమేష్.**

**ఖానాపురం, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముకత్ భారత్ అభియాన్ (టీబీఎంబీఏ) 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరమును గ్రామ ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఎక్సరే ద్వారా టీబీ పరీక్షల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని వైద్య బృందంతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని ప్రజలకు ఎక్సరే ద్వారా టీబీ పరీక్షలను 52 మందికి ఎక్సరే ద్వారా టీబీ పరీక్షలను టీబీ సూపర్వైజర్లు నిర్వహించినట్లు తెలుపుతూ, వీరి రిపోర్టులను సంబంధిత ల్యాబ్ లో పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎవరికీ టీబీకి సంబంధించిన వ్యాధి ఉందో లేదో అనే విషయాలని రెండు మూడు రోజుల్లో రిపోర్ట్ ఆధారంగా తెలిపి ఉన్నవారికి సంబంధిత వైద్య బృందం సలహా సూచన మేరకు మందులను అందజేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్లు అశోక్, నరేష్, శ్రీధర్, ఏఎన్ఎంలు రాగం సునీత, బి పరోషిని, ఆశా కార్యకర్తలు సునీత, సంధ్య, దేవేంద్ర, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి

**చిట్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)**



వ్యాపార దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి తీసుకోవాలని చిట్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం,చిట్యాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉండబడిన ప్రతి దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ ను తప్పిన సరిగా తీసుకోవాలని కొత్తగా అప్లై చేసుకునే వారు సంబంధిత డాక్యుమెంట్స్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలలలో అప్లై చేసుకోవాలని మరియు రెన్యువల్ చేసుకునేవారు కూడా త్వరగా చేసుకోవాలని తెలిపారు.ఒకవేళ ట్రేడ్ లైసెన్స్ లు తీసుకొని యెడల పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం


**రాయపర్తి ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):**



మండల పరిధిలోని 40 పంచాయితీలలో కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ శ్రీమతి స్వప్న సంతోష్ కందికట్ల అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామ సభలో అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమంపై సమావేశానికి ముఖ్య అతిథులుగా డి.ఎల్.పి. వేదవతి , ఎం.పి.ఓ. కె. ప్రకాష్ హాజరయ్యారు. కూరపాటి ఫౌండేషన్ తరపున మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ కూరపాటి రాధిక స్వయంగా పాల్గొని సుమారు 300 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.వైకుంఠ రథం: కీ.శే. పాతూరి శివరామయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి శ్రీమతి పాతూరి తులశమ్మ, మనవరాలు యార్లగడ్డ అపర్ణ మౌని వైకుంఠ రథాన్ని విరాళంగా ఇచ్చారు.ఫ్రీజర్ బాక్స్: కీ.శే. మైనేని నరసింహారావు జ్ఞాపకార్థం వారి సతీమణి మైనేని ఝాన్సీ దేవి, కుమారులు గంగారావు, సుబ్బారావు మరియు కీ.శే. మైనేని శేషగిరిరావు కుటుంబ సభ్యులు ఫ్రీజర్ బాక్స్‌ను డొనేట్ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ స్థాయి అధికారులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## డీహైడ్రేషన్‌ను సూచించే ప్రధాన లక్షణాలు



రోజూ నీళ్లను ఎక్కువగా తాగాలని అందరికీ తెలుసు. అయినప్పటికీ రోజంతా చాలామంది తెలియకుండానే స్వల్పంగా డీహైడ్రేషన్ (దేహంలో నీరు తగ్గిపోవడం)తో ఉంటారు. ముఖ్యంగా దాహం ఎక్కువగా అనిపించని వారు లేదా పనుల్లో బిజీగా ఉండి నీరు తాగడం మర్చిపోయే వారికి ఇది సాధారణంగా జరుగుతుంది. డీహైడ్రేషన్ పెద్దగా కనిపించని సమస్యలా అనిపించినా, ఇది చిన్న చిన్న మార్గాల్లో శరీరంపై ప్రభావం చూపుతుంది. సరైన హైడ్రేషన్ ఉంటే పరిష్కరించగలిగే అనేక సమస్యలకు ఇది కారణమవుతుంది. డీహైడ్రేషన్ కు గురి అయినప్పుడు శరీరం కొన్ని లక్షణాలను తెలియజేస్తుంది. శరీరం డీహైడ్రేషన్‌ను సూచించే 5 ముఖ్య లక్షణాల గురించి వైద్యులు వివరిస్తున్నారు.మూత్రం రంగు, చర్మం స్థితి..మొదటగా మూత్రం రంగును గమనించడం చాలా ముఖ్యమైన సూచన. సాధారణంగా లైట్ యెల్లో లేదా దాదాపు పారదర్శకంగా ఉంటే శరీరంలో నీరు సరిపడేలా ఉన్నట్లు భావించాలి. అయితే గాఢమైన పసుపు రంగులో ఉంటే అది డీహైడ్రేషన్‌కు సంకేతం. ఎప్పుడూ గాఢంగా ఉంటే శరీరం నీటిని నిల్వ చేసేందుకు ప్రయత్నిస్తున్నదని అర్థం. రెండవది, కారణం లేకుండా తరచూ అలసటగా అనిపించడం కూడా నీటి కొరత వల్ల వస్తుంది. శరీరానికి సరిపడా ద్రవాలు అందకపోతే కణజాలాలు సరిగా పనిచేయవు. దీనివల్లనీరసం, అలసట, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు ఎదురవుతాయి. మూడవ లక్షణంగా చర్మం, పెదవులు, నోరు ఎక్కువగా ఎండిపోవడం కనిపిస్తాయి. ముఖ్యంగా వేసవిలో కూడా చర్మం నిర్జీవంగా, పొడిగా అనిపిస్తే అది శరీరానికి నీరు తక్కువగా ఉందనే సంకేతం. నాలుగవది తరచూ తలనొప్పి రావడం. డీహైడ్రేషన్ వల్ల మెదడులోని ద్రవ సమతుల్యత కొంతమేరకు దెబ్బతింటుంది. ఇది తలనొప్పికి కారణమవుతుంది. అటువంటి సమయంలో వెంటనే మందులు తీసుకోవడం కంటే ముందుగా నీరు తాగడం మంచిది. ఐదవ లక్షణం తరచూ ఆకలి వేయడం. చాలా సందర్భాల్లో శరీరం దాహం, ఆకలిని వేరు చేయలేకపోతుంది. అందుకే త్వరగా ఆకలి వేస్తే, ముందుగా ఒక గ్లాస్ నీరు తాగి చూడటం ఉత్తమం.కొద్ది కొద్దిగా ఎక్కువగా తాగాలి. ఇక 5 సులభమైన మార్గాలను ఉపయోగించి శరీరాన్ని సులభంగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవచ్చు. రోజంతా నీరు తాగడంలో తొందరపడకూడదు. ఒకేసారి ఎక్కువగా తాగడం కంటే కొద్దికొద్దిగా తరచూ తాగడం మంచిది. ఇది శరీరానికి నీరు సరిగా అందేలా చేస్తుంది. అలాగే ప్రతిరోజూ ఉదయం లేవగానే టీ లేదా కాఫీకి ముందుగా ఒక గ్లాస్ నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. రాత్రంతా నిద్ర తర్వాత శరీరం స్వల్పంగా డీహైడ్రేట్ అవుతుంది. ఈ అలవాటు శరీరానికి శక్తిని అందించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అదే విధంగా ఆహారంలో కూడా నీటి శాతం ఎక్కువగా ఉండే పదార్థాలను చేర్చడం మంచిది. పుచ్చకాయ, దోసకాయ, నారింజ పండ్లు, టమటాలు వంటి వాటి ద్వారా శరీరానికి సహజంగా నీరు అందుతుంది. ఎలక్ట్రోలైట్స్ కూడా అవసరమే.. అలాగే ఎక్కువగా చెమట పట్టే పరిస్థితుల్లో కేవలం నీరు మాత్రమే కాకుండా ఎలక్ట్రోలైట్స్ కూడా అవసరం అవుతాయి. ఇందుకోసం ఒక లీటర్ నీటిలో ఒక టీ స్పూన్ ఉప్పు, ఆరు టీ స్పూన్ల చక్కెర కలిపి ఇంట్లోనే ఓఆర్ఎస్ తయారు చేసుకోవచ్చు. మరొక ముఖ్యమైన విషయం, నీరు తాగడం మర్చిపోకుండా ఉండటం.

## కళ్లజోడు మచ్చలు తగ్గాలంటే..!

అదేపనిగా కళ్లజోడు పెట్టుకోవడం వల్ల కొంతమందికి ముక్కు మీద మచ్చలు పడుతుంటాయి. అయితే ఇంట్లోనే సహజసిద్ధంగా లభించే కొన్ని పదార్థాలను ఉపయోగించి వీటిని తగ్గించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అందుబాటులో ఉండే సహజమైన పదార్థా ల్లో కలబంద కూడా ఒకటి. కళ్లద్దాల వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలను తగ్గించడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుందట. కలబంద రసం లేదా అందులో ఉండే జిగురు లాంటి పదార్థాన్ని (జెల్)



తీసుకుని మచ్చలు ఉన్న చోట అప్లై చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందట. ఫేషియల్స్ వేసుకున్నప్పుడు కళ్లు విశ్రాంతి పొందడానికి, చల్లగా ఉండటానికి కళ్ల పైన కీరాదోస ముక్కలు పెడతాం. అయితే ఇదే కీరా వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలు కూడా తగ్గే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కీరా దోస ముక్కతో మచ్చలు ఉన్న చోట రుద్దుకోవచ్చు లేదా కీరా రసానికి బంగాళాదుంప, టమాటా రసం కలిపి ఈ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట రాయాలి. బాగా ఆరనిచ్చి తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవడం వల్ల కూడా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

## 14 రోజులపాటు రోజూ ఒక కోడిగుడ్డును తింటే కనిపించే మార్పులు ఇవే..!



గుడ్లు రోజువారీ ఆహారంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే పదార్థాల్లో ఒకటి. వీటిని తేలికగా వండుకోవచ్చు, ఎన్నో వంటకాలలో కలిపి తినవచ్చు. ముఖ్యంగా ప్రోటీన్ కోసం చాలా మంది గుడ్లపై ఆధారపడుతుంటారు. కొందరికి ఇవి ప్రతి రోజు బ్రేక్ ఫాస్ట్‌లో తప్పనిసరి కాగా, మరికొందరికి కొలెస్ట్రాల్ గురించి సందేహాలు ఉంటాయి. అయితే గుడ్లు కేవలం సులభమైన ఆహారం కాదు, ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మెదడు పనితీరు, శక్తి స్థాయిలు, చర్మం, జుట్టు, కంటి ఆరోగ్యం వంటి అంశాల్లో కూడా గుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక 14 రోజుల పాటు గుడ్డును ప్రతిరోజూ తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు. మొదటగా మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుడ్లలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడులో అసిటైల్కోలిన్ అనే న్యూరోట్రాన్స్మిటర్ తయారీలో సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహకరిస్తుంది. రెండవది, కొలెస్ట్రాల్ సమతుల్యం మెరుగుపడే అవకాశం ఉంటుంది. గుడ్లు కొలెస్ట్రాల్ పెంచుతాయని భావన ఉన్నప్పటికీ, చాలా మందిలో ఇవి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలని పెంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె ఆరోగ్యానికి ఉపయోగకరం. మూడవది, కంటి ఆరోగ్యానికి గుడ్లు మేలు చేస్తాయి. గుడ్ల పచ్చసొనలో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి హానికరమైన బ్లూ లైట్ నుంచి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలికంగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. నాలుగవది, జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్లు సహాయపడతాయి. గుడ్లలో సల్ఫర్ కలిగిన అమినో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కెరాటిన్ అనే ప్రోటీన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో జుట్టు బలంగా, చర్మం ఆరోగ్యంగా, గోర్లు దృఢంగా మారుతాయి. ఇలా 14 రోజుల పాటు గుడ్లు తీసుకోవడం వల్ల శరీరంలో అనేక మంచి మార్పులు జరుగుతాయి. ఇక గుడ్లు తినని వారు కూడా ప్రత్యామ్నాయంగా కొన్ని ఆహారాలను తీసుకోవచ్చు. వెజిటేరియన్ల కోసం సోయా ఆధారిత ఆహారాలు మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు. టోఫు, టెంపె, ఎడమామే వంటి పదార్థాలు గుడ్లకు దగ్గరైన ప్రోటీన్ వనరులుగా పనిచేస్తాయి. సమతుల ఆహారంలో భాగంగా గుడ్లను తీసుకుంటే అవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో గుడ్లు ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.


## వేసవి తాపాన్ని తగ్గించే జల్ జీరా!

ఎండా కాలం వచ్చిందంటే చాలు దాహంతో అల్లాడిపోతుంటాం. ఈ సమయంలో కృత్రిమమైన కూల్ డ్రింక్స్, సోడాలను తాగే బదులు ఓ గ్లాస్ జల్ జీరా తాగి చూడండి. ఇది దాహం తీర్చడమే కాదు..మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. ముఖ్యంగా




ఇందులోని జీలకర్ర జీర్ణరసాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే శరీరానికి అవసరమైన ఇనుమూ అందుతుంది. పీరియడ్స్ సమయంలో వచ్చే పొత్తికడుపు నొప్పి, తిమ్మిర్ల నుంచి ఈ పానీయం ఉపశమనం కలిగిస్తుంది. ఇక, ఇందులోని నల్ల ఉప్పు... శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందిస్తుంది. అందుకే, ఎండలో తిరిగి ఇంటికి రాగానే ఒక గ్లాసు జల్ జీరా తాగి చూడండి. ఆ అలసట తక్షణమే మాయమవుతుంది. వేయించిన జీలకర్ర, కొద్దిగా అల్లం ముక్క, పుదీనా ఆకులు, పచ్చిమిర్చి (అవసరమైతే) కలిపి మెత్తగా రుబ్బాలి. ఈ మిశ్రమాన్ని చల్లనినీటిలో కలిపి, తగినంత నల్లఉప్పు, ఆమ్‌చూర్ పొడి, నిమ్మరసం కలపాలి. చివరగా కొద్దిగా బూందీ చల్లు కుంటే సరి. రుచికరమైన జల్ జీరా తయారైనట్లే. సహజ సిద్ధమైన ఈ పానీయం పెయిన్ కిల్లర్‌లానూ పనిచేస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా తక్కువ కెలొరీలు ఉండి, ఆకలిని నియంత్రించడంలో సహాయపడటం వల్ల బరువు తగ్గాలనుకునే మహిళల కు మంచి ఎంపిక.

## ముఖంపై వాపుతో ఇబ్బంది పడుతున్నారా?



ఇంటర్నెట్‌లో ప్రస్తుతం రిలాక్సింగ్ ఫేస్ మసాజ్ వీడియోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. అలాగే ముఖంలో వచ్చే ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గిస్తాయని చెప్పే హెర్బల్ షాట్స్ కూడా చాలామంది ఉపయోగిస్తున్నారు. ఇన్‌ఫ్లమేషన్ అనేది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ గాయాలు లేదా ఇన్‌ఫెక్షన్లకు ప్రతిస్పందనగా వచ్చే సహజ ప్రక్రియ. అయితే ఇది ఎక్కువ కాలం కొనసాగితే హృదయ రోగాలు, మధుమేహం, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. అదే విధంగా ముఖంపై వచ్చే ఇన్‌ఫ్లమేషన్ వల్ల ఎర్రబడటం, వాపు, పఫ్‌నెస్ వంటి లక్షణాలు కనిపించి రూపాన్ని ప్రభావితం చేస్తాయి. ముఖంపై ఇన్‌ఫ్లమేషన్ ఎక్కువకాలం కొనసాగితే ఇన్‌ఫ్లమేజింగ్ అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల కొల్లాజెన్, ఎలాస్టిన్ వంటి ముఖ్యమైన ప్రోటీన్లు దెబ్బతిని చర్మం ముందుగానే ముడతలు పడటం, వదులుగా మారటం, చర్మ రంగు అసమానంగా మారటం జరుగుతుంది. మొటిమలు, రోజేసియా, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలు కూడా ఇన్‌ఫ్లమేషన్‌తో సంబంధం కలిగి ఉంటాయి. ఈ పరిస్థితులు చర్మాన్ని ఎర్రగా, ఉబ్బుగా చేసి నిస్సత్తువగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇన్‌ఫ్లమేటరీ స్పందనల వల్ల కళ్ల చుట్టూ నీరు నిల్వ అవడంతో ముఖం అలసటగా కనిపిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్ నుండి తక్షణ ఉపశమనం కోసం కొన్ని సులభమైన మార్గాలు ఉన్నాయి. చల్లని కంప్రెస్ ఉపయోగించడం వల్ల రక్తనాళాలు కుంచించుకుని వాపు తగ్గుతుంది. మంచులో ముంచిన వస్త్రం, చల్లని స్పూన్ లేదా చిల్ మాస్క్‌ను 10–15 నిమిషాలు పెట్టుకోవచ్చు. నిద్రపోతున్నప్పుడు తలను కొంచెం ఎత్తుగా ఉంచితే రాత్రివేళ ముఖంలో ద్రవం నిల్వ కాకుండా ఉంటుంది. అలాగే మృదువైన లింఫాటిక్ మసాజ్ చేయడం ద్వారా అదనపు ద్రవం బయటకు వెళ్లేందుకు సహాయపడుతుంది. ఆహారం, జీవనశైలి మార్పులు కూడా ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గించడంలో కీలకంగా పని చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా–3 ఫ్యాటీ ఆమ్లాలు ఉన్న ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, నట్స్, గింజలు, చేపలు, సంపూర్ణ ధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్ తగ్గించడం అవసరం. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగడం ద్వారా శరీరంలోని విషాలు బయటకు వెళ్లి చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మానసిక ఒత్తిడి కూడా ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతుంది. అందువల్ల ధ్యానం, యోగా, లోతైన శ్వాసాభ్యాసాలు వంటి పద్ధతులను పాటించడం ద్వారా ఒత్తిడిని నియంత్రించవచ్చు.

## మొక్కల పెంపకంతో ఉత్తేజం!




మొక్కల పెంపకంతో ఇంటికి అందమే కాదు, మనకీ అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు నిపుణులు అవేంటంటే... మొక్కలకు నీళ్లు పోయడం, కలుపు తీయడం, మట్టి మార్చడం వంటివి చేయడం వల్ల మనకు శారీరక వ్యాయామం జరిగి వేళకు ఆకలి వేస్తుందట. అంతేకాదు, తిన్న ఆహారం సవ్యంగా జీర్ణం అవుతుంది అంటున్నాయి అధ్యయనాలు. తోటపని చేస్తున్నంతసేపు ఎండలో ఉండటం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ డి అందుతుంది. దీంతో మెలనిన్ ఉత్పత్తి పెరిగి నిద్రలేమి సమస్య ఉండదు.. ఊబకాయం అదుపులో ఉంటుంది. అంతేకాదు, మొక్కలతో సమయం గడపడం వల్ల ఒత్తిడి తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుందనీ ఇప్పటికే చాలా అధ్యయనాల్లో వెల్లడైంది కూడా. కొరియా, నెదర్లాండ్స్, నార్వే వంటి దేశాల్లో డిమెన్షియా రోగులపై జరిపిన అధ్యయనాల్లో మొక్కలతో సమయం గడిపిన వాళ్లలో జ్ఞాపకశక్తి పెరిగిందని తేలింది. అందుకే అక్కడ చికిత్సలో భాగంగా పేషెంట్లతో కొన్నిరోజులు తోటపనులు కూడా చేయిస్తుంటారు. మానసిక సమస్యలతో ఇబ్బంది పడేవాళ్లకి హార్టీకల్చర్ థెరపీ బాగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఇళ్లు, స్కూళ్లు, ఆఫీసుల్లో వీలైనన్ని మొక్కల్ని పెంచమని సలహాలు ఇస్తున్నారు. మరి మీరూ పెంచేస్తారా ఇంటి తోటని!

## పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణక్రియకే కాదు..

### ఈ ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా తప్పనిసరి!

ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..!ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం



కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్–మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్–మసిల్ యాక్సిస్ అనేది జీర్ణవ్యవస్థ (గాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది.గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్న వారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.కండరాలకు శక్తిని ఇస్తుంది..ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది. సాదారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు (మైక్రోబయోమ్) ఉంటాయి. వీటిలో రోసిబ్యూరియా వంటి మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారు, వ్యాయామం తక్కువ చేసినా కూడా సహజంగా బలంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు.పేగుల ఆరోగ్యం మెరుగైతే..పేగుల ఆరోగ్యం మెరుగైతే కండరాల శక్తి కూడా మెరుగవుతుంది. అందుకే కొన్ని అలవాట్లు పాటించడం ద్వారా గట్ మసిల్ యాక్సిస్‌ను మెరుగుపరుచుకోవచ్చు. దీని కోసం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇది మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది మైక్రోబయోమ్ వైవిధ్యాన్ని పెంచుతుంది. ప్రోబయోటిక్స్, ప్రీబయోటిక్స్ ఆహారంలో చేర్చాలి. ఇవి పేగుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. కండరాల పెరుగుదల కేవలం ప్రోటీన్ షేక్స్ లేదా బరువులు ఎత్తడంపైనే ఆధారపడదు. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా కండరాల బలం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## వేసవి కాలంలో అమృతం 'చెరకు రసం'..

వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరాన్ని చల్లబరచేందుకు చాలా మంది సహజంగానే చల్లని పానీయాలవైపు మొగ్గు చూపుతారు. నిమ్మరసం (నీంబూ పానీ), చల్లని లస్సీలు వంటి సంప్రదాయ పానీయాలు తక్షణ ఉపశమనం ఇస్తాయని భావిస్తారు. ఈ జాబితాలో చెరకు రసం (షుగర్‌కేన్ జ్యూస్) కూడా ప్రముఖంగా ఉంటుంది. ఇది సహజంగా తీయగా, తాజాగా అనిపించడంతోపాటు శరీరాన్ని చల్లబరుస్తుందని చాలామంది నమ్మకం. అయితే తీవ్రమైన ఎండలో ఇది నిజంగా హీట్ స్ట్రోక్‌ను నివారిస్తుందా? శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందిస్తుందా? అనే విషయాలపై చెరకు రసం గురించి కొన్ని అపోహలు ఉన్నాయి. వాటిని వైద్యులు వివరిస్తున్నారు. హైడ్రేషన్ జరుగుతుందా..హీట్ స్ట్రోక్ అనేది శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించలేని ప్రమాదకర పరిస్థితి. ఇది ముఖ్యంగా డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ లోపం వల్ల వస్తుంది. చెరకు రసం తాగితే చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్‌ను నివారించడానికి అవసరమైన ముఖ్య పోషకాలను అందించదు. చెరకు రసం ఎలక్ట్రోలైట్ డ్రింక్‌లా పనిచేస్తుందని ఒక పెద్ద అపోహ ఉంది. వాస్తవానికి చెమట ద్వారా



శరీరం ఒక లీటర్‌కు సుమారు 900 మిల్లీగ్రాముల సోడియంను కోల్పోతుంది. కానీ ఒక గ్లాస్ చెరకు రసంలో కేవలం 11–17 మిల్లీగ్రాముల సోడియం మాత్రమే ఉంటుంది. సోడియం శరీరంలో నీటిని నిల్వ ఉంచడంలో కీలకం. ఇది తక్కువగా ఉంటే హైడ్రేషన్ పూర్తిగా జరగదు. అందుకే చెరకు రసం తాగడం అంటే అసలు శరీరాన్ని హైడ్రేట్ చేయడం కాకుండా చక్కెర నీరు తాగినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికంటే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మరసం తాగడం ఎంతో మేలు చేస్తుంది.అధికంగా చక్కెర..ఇంకో ముఖ్య అంశం చక్కెర పరిమాణం. ఒక గ్లాస్ చెరకు రసంలో సుమారు 25 నుంచి 40 గ్రాముల వరకు చక్కెర ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే ఇది మరింత ప్రభావం చూపుతుంది. తాత్కాలికంగా శక్తి ఇచ్చినా, దీర్ఘకాలికంగా హైడ్రేషన్‌కు పెద్దగా సహాయపడదు. హైజీన్ కూడా చెరకు రసం విషయంలో పెద్ద సమస్యగా మారుతుంది. రోడ్డుపై అమ్మే జ్యూస్ స్టాళ్లు ఎక్కువసేపు ఎండలో ఉంటాయి. యంత్రాలు సరిగ్గా శుభ్రం చేస్తారని నమ్మకం ఉండదు. వాడే ఐస్ కూడా శుద్ధి చేసిన నీటితో తయారై ఉండదు. ఈ కారణాల వల్ల ఈ.కోలి, టైఫాయిడ్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళ్లు బెటర్..అయితే వేసవిలో ఏం తాగాలి? అంటే.. నిపుణుల సూచన ప్రకారం సాదాసీదా నీరు అత్యుత్తమం. దానికి నిమ్మరసం, కొంచెం ఉప్పు కలిపితే శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు అందుతాయి. శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా సహాయపడే పానీయాలపై దృష్టి పెట్టడం అవసరం. చెరకు రసం తాగితే తక్షణంగా చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్ నివారణకు లేదా సరైన హైడ్రేషన్‌కు విశ్వసనీయ పరిష్కారం కాదు. తక్కువ సోడియం, ఎక్కువ చక్కెర, హైజీన్ సమస్యల కారణంగా దీన్ని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. వేసవిలో సరైన హైడ్రేషన్ కోసం నిమ్మరసం, ఉప్పు కలిపిన నీరు వంటి సులభమైన పానీయాలు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## ఏబీసీ జ్యూస్, గ్రీన్ జ్యూస్..

### ఇవి శరీరానికి ఏవిధంగా మేలు చేస్తాయి..?



వేసవి కాలంలో జ్యూసింగ్ ఒక ట్రెండ్ మాత్రమే కాకుండా ఇప్పుడు అనేక మందికి తప్పనిసరి అలవాటుగా మారింది. ఎర్రటి రంగులో కనిపించే దీ (ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్) జ్యూస్ అయినా, గాఢమైన ఆకుపచ్చ రంగులో ఉండే గ్రీన్ జ్యూస్ అయినా.. రెండూ జీర్ణక్రియకు మంచివని భావిస్తారు. అయితే ఈ జ్యూసులు నిజంగా గట్ మైక్రోబయోమ్ (జీర్ణ వ్యవస్థలోని మంచి బ్యాక్టీరియా)కు ఎంతవరకు ఉపయోగపడతాయి? ప్రస్తుతం నగర జీవనశైలిలో పెరుగుతున్న జీర్ణ సమస్యలు, బ్లోటింగ్ (కడుపు ఉబ్బరం) నుంచి ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ వరకు ఈ రెండు జ్యూసుల మధ్య ఉన్న తేడాలను అర్థం చేసుకోవడం అవసరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మొదటగా దీ జ్యూస్ అంటే ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్ కలయిక. ఇది ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ప్రచారం పొందింది. మరోవైపు గ్రీన్ జ్యూస్ అనేది పాలకూర, కేల్, దోసకాయ, సెలరీ వంటి ఆకుకూరలతో తయారవుతుంది. దీనిలో కొద్దిగా నిమ్మరసం లేదా అల్లం కూడా కలుపుతారు.రక్త ప్రసరణ మెరుగుదలకు..ఒకటి భూమిలో పెరిగే వేరుజాతి పదార్థాలపై ఆధారపడితే, మరొకటి ఆకుకూరలలోని క్లోరోఫిల్, నీటి శాతం ఎక్కువగా ఉండే పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. దీ జ్యూస్ గట్ ఆరోగ్యానికి ప్రీ–బయోటిక్ శక్తిగా పనిచేస్తుంది. ఆపిల్‌లో ఉండే పెక్టిన్ అనే ఫైబర్ మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతుంది. బీట్‌రూట్‌లోని బెటలైన్స్ యాంటీ ఆక్సిడెంట్స్‌గా పనిచేసి రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి, తద్వారా జీర్ణ వ్యవస్థకు ఆక్సిజన్ సరఫరా బాగుంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ విటమిన్ గా మారి జీర్ణాశయంలోని పొరను రక్షిస్తుంది. ఈ కారణంగా దీ జ్యూస్ నెమ్మదిగా జీర్ణమయ్యే వారికి, తక్కువ ఎనర్జీ ఉన్న వారికి, లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలనుకునేవారికి ఉపయోగపడుతుంది.జీర్ణ సమస్యలు తగ్గేందుకు..ఇక గ్రీన్ జ్యూస్ ప్రధానంగా శరీరాన్ని చల్లబరచే, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గించే లక్షణాలతో ఉంటుంది. ఆకుకూరలలోని క్లోరోఫిల్ శరీరంలో టాక్సిన్స్‌ను తగ్గించి ఆల్కలైన్ బ్యాలెన్స్‌ను మెరుగుపరుస్తుంది. పాలకూరలో ఉండే మెగ్నీషియం కండరాలను రిలాక్స్ చేసి పొట్ట కండరాల నొప్పులను తగ్గిస్తుంది. దోసకాయ, సెలరీ వంటి పదార్థాలు శరీరానికి ఎలక్ట్రోలైట్స్ అందించి హైడ్రేషన్ పెంచుతాయి. అల్లం జీర్ణక్రియను వేగవంతం చేసి గ్యాస్, ఆసిడ్ రిఫ్లక్స్ సమస్యలను తగ్గిస్తుంది. గ్రీన్ జ్యూస్ ముఖ్యంగా బ్లోటింగ్, ఆసిడిటీ సమస్యలతో బాధపడేవారికి ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, జ్యూసింగ్‌లో ఒక ముఖ్యమైన లోపం ఫైబర్ తగ్గిపోవడం. పండ్లు, కూరగాయలను జ్యూస్ చేస్తే వాటిలోని పల్ప్ తొలగిపోతుంది.

## యూనియన్ బ్యాంక్ లాభం 5,316 కోట్లు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.5,316 కోట్ల ఏకీకృత నికర లాభాలను ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ. 4,985 కోట్లతో పోలిస్తే 6.6 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.32,752.67 కోట్ల నుంచి రూ.31,851.15 కోట్లకు పడిపోయినట్లు వెల్లడించింది. ఏడాది క్రితం 3.6 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ గత త్రైమాసికానికిగాను 2.82 శాతానికి దిగొచ్చింది. అలాగే నికర ఎన్‌పీఏ 0.63 శాతం నుంచి 0.48 శాతానికి తగ్గింది. మరోవైపు, గతఏడాదికిగాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకూ రూ.5 డివిడెండ్‌ను బోర్డు ప్రతిపాదించింది.




# ఆజాద్ మరో ఇంజినీరింగ్ యూనిట్ ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి

తెలంగాణను కేవలం తయారీ కేంద్రంగా కాకుండా 'గ్లోబల్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లోని 'ఆజాద్–సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్'లో బేకర్ హ్యూస్ కోసం ప్రత్యేకంగా 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరిశ్రమల కోసం




ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బేకర్ హ్యూస్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ 'మేక్ ఇన్ ఇండియా' ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌ను ఎంచుకోవడం తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని చెప్పారు. ఒకప్పుడు రక్షణ పరిశోధనా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే నిలయమైన హైదరాబాద్.. నేడు ప్రైవేట్ రంగంలోనూ ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిందన్నారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో.. జాతీయ భద్రత కోసం అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆ దిశగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేసి.. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు.

# భారీ నష్టాల్లో సూచీలు.. నిఫ్టీ 20,500కు పడుతుందా?

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా– ఇరాన్ మధ్య చర్చలపై అనిశ్చితి, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు గరిష్ఠ స్థాయి వద్ద కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. రూపాయి క్షీణత, ఎఫ్ఐఐల విక్రయాలు దేశీయ సూచీలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 1000 పాయింట్లకు పైగా పతనం కాగా.. నిఫ్టీ 24వేల పాయింట్ల దిగువన ట్రేడవుతోంది.మధ్యాహ్నం 12.30 గంటల సమయానికి సెన్సెక్స్ 977 పాయింట్ల నష్టంతో 76,686.62 కొనసాగుతోంది. నిఫ్టీ 265.90 పాయింట్ల నష్టంతో 23,907.15 వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, టీసీఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా స్టాక్స్ ప్రధానంగా ట్రేడవుతున్నాయి.అంచనాలు సవరించిన జేపీ మోర్గాన్‌ప్రముఖ అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ జేపీ మోర్గాన్ భారత స్టాక్ మార్కెట్ రేటింగ్‌ను 'ఓవర్ వెయిట్' నుంచి



'న్యూట్రల్'కు తగ్గించింది. మార్కెట్‌లో పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బేరిష్ ట్రెండ్ కొనసాగితే నిఫ్టీ–50 20,500 పాయింట్లకు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుత స్థాయిల నుంచి సుమారు 15 శాతం క్షీణించొచ్చని పేర్కొంది.

# ఇరాన్ చాబహార్ పోర్ట్‌లో.. వాటాలు విక్రయించనున్న భారత్..?



ఇరాన్‌లోని చాబహార్ పోర్టు ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకొన్నాయి దాదాపు పదేళ్లు కావొస్తున్నా మౌలిక సదుపాయాల కల్పన పనులు ఓ కొలిక్కి రాలేదు. టెహ్రాన్‌పై అమెరికా ఆంక్షలతో భారత్ ఆ ప్రాజెక్టునే దిలించుకోవాలనుకుంటుదనే వార్తలు వస్తున్నాయి. చాబహార్ పోర్టు ప్రాజెక్టును ఇరాన్ సంస్థకు విక్రయించేందుకు సిద్ధమవుతోందని ఆంగ్ల మీడియా కథనాలను బట్టి తెలుస్తోంది. ఈ పోర్ట్‌కు సంబంధించి అగ్ర రాజ్యం ఇచ్చిన మినహాయింపులు ఈ ఏడాది 2026 ఏప్రిల్ 26తో ముగియనున్న నేపథ్యంలో ఈ కథనాలు వచ్చాయి. ఇండియా పోర్ట్స్ గ్లోబల్ చాబహార్ ఫ్రీజోన్ లో ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ కు ఉన్న వాటాను తిరిగి ఇరాన్ సంస్థకే విక్రయించేలా ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలుస్తోం ది. ఇరాన్ దక్షిణ తీరంలోని చాబ హార్ నౌకాశ్రయం అభివృద్ధి ప్రాజెక్టు లో భారత్ ప్రధాన భాగస్వామి. మధ్య ఆసియా దేశాలతో భారత్ వాణిజ్యం జరిపేందుకు ఈ పోర్టు ప్రధాన మార్గంగా ఉంది. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్గానిస్థాన్‌కు భారత్ అందించే ఆహార ధాన్యాలను ఈ మార్గంలోనే పంపిస్తున్నారు. ఈ పోర్టు అభివృద్ధి, నిర్వహణలో మన దేశానిదే కీలక పాత్ర. ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టింది. దీనికి సంబంధించి భారత్– ఇరాన్‌ల మధ్య 2016లోనే ఒప్పందం కుదిరింది.సమయం మించిపోతోంది: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలుప్రస్తుతం ట్రంప్ ఆంక్షల కత్తి వేలాడుతున్న నేపథ్యంలో చాబహార్ పోర్టు ప్రాజెక్టులో తన భాగస్వామ్యంపై భారత్ వివిధ అవకాశాలను పరిశీలిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఈ ప్రాజెక్టులో తన ప్రత్యక్ష ప్రమేయాన్ని ముగించే దిశగా.. గతంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం దాదాపు 120 మిలియన్ డాలర్లను బదిలీ చేసే ప్రక్రియలో ఉందని ఆ వార్తల సారాంశం. ఈ ప్రాజెక్టు నుంచి భారత్ వైదొలగాలని చూస్తోందనే కథనాలపై గతంలోనే విదేశాంగశాఖ కూడా స్పందించింది. దీనిపై అమెరికాతో సంప్రదింపులు జరుగుతున్నాయని వెల్లడించింది. మరిప్పుడు అమెరికా మినహాయింపులు రెండు రోజుల్లో ముగియనున్నాయి.

## అమెజాన్ ఇండియా రూ.2,800 కోట్ల పెట్టుబడి




ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి, దేశ వ్యాప్తంగా తన కార్యకలాపాల నెట్‌వర్క్‌ను విస్తరించడానికి రూ.2,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. వ్యాపార విస్తరణ, ఏఐ ఆధారిత డిజిటలీకరణ, ఎగుమతుల వృద్ధి, ఉద్యోగ కల్పన వంటి ఇతర చర్యలపై దృష్టి సారిస్తూ, 2030 నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్ల (సుమారు రూ.3.26 లక్షల కోట్ల)కు పైగా పెట్టుబడి పెడతామని గతంలో కంపెనీ ప్రకటించిన ప్రణాళికలో భాగంగానే తాజా పెట్టుబడి ఉంది. భారతదేశం అంతటా వినియోగదారులకు నిమిషాలు, గంటలు, రోజుల్లో సేవలు కొనసాగించేందుకు తన ప్రధాన, క్విక్ కామర్స్ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు అమెజాన్ తెలిపింది. ప్రాజెక్ట్ ఆశ్రయ్‌లో మరింత పెట్టుబడితో పాటు ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలను విస్తరిస్తామని.. వైద్య, ప్రమాద బీమాను మెరుగుపరుస్తామని పేర్కొంది. 10,000 మంది ఉద్యోగులకు, 2 లక్షలకు పైగా కమ్యూనిటీ సభ్యులు ప్రభుత్వ సామాజిక భద్రతా ప్రయోజనాలు పొందేందుకు వీలు కల్పిస్తామని అమెజాన్ వెల్లడించింది. రూ.2,000 కోట్లకు కొనసాగింపుగా..2025లో కంపెనీ పెట్టిన రూ.2,000 కోట్ల పెట్టుబడికి కొనసాగింపుగా తాజా పెట్టుబడి ఉంది. ఆ పెట్టుబడితో దేశ వ్యాప్తంగా 17 కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు, 6 సార్టేషన్ కేంద్రాలు, 75 లాస్ట్–మైల్ డెలివరీ స్టేషన్లను ప్రారంభించినట్లు వివరించింది.

# జోరుగా డాలర్ బిలియనీర్లు

## 2031నాటికి 51% పెరిగి దేశంలో 313 మందికి చేరవచ్చు


### నైట్ ఫ్రాంక్ 20వ వెల్త్ రిపోర్ట్‌లో అంచనా



వచ్చే ఐదేండ్లలో దేశంలో సంపన్నుల సంఖ్య భారీగా పెరుగనుందని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఓ తాజా నివేదికలో అంచనా వేసింది. 2031నాటికి భారత్‌లో అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (నికరంగా రూ.282 కోట్లు, ఆపై సంపద కలిగినవారు– డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి మారకం విలువ ప్రకారం 30 మిలియన్ డాలర్లు, అంతకుమించి సొమ్మున్నవారు) సంఖ్య 26 శాతం ఎగబాకి 25,217 మందికి చేరవచ్చని గురువారం విడుదల చేసిన తమ 20వ వెల్త్ రిపోర్ట్ 2026 ఎడిషన్‌లో పేర్కొన్నది.అలాగే డాలర్ బిలియనీర్లు (రూ.9,400 కోట్లు సంపద కలిగినవారు–100 కోట్ల డాలర్ల సొమ్మున్నవారు) 51 శాతం ఎగిసి 313 మందికి పెరుగవచ్చన్నది. టెక్నాలజీ, ఇండస్ట్రియల్స్, డెట్ –ఈక్విటీ, ఫారెక్స్, డెరివేటివ్స్, ఈటీఎఫ్, ప్రైమరీ, సెకండరీ మార్కెట్స్ వ్యాప్తంగా పెరుగుతున్న సంపద సృష్టే తమ అంచనాలకు కారణమని వివరించింది. కాగా, ప్రస్తుతం (ఈ ఏడాది ఆరంభంలో) భారత్‌లో అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ) 19,877 మంది ఉన్నారని, డాలర్ బిలియనీర్ల సంఖ్య 207గా ఉన్నదని నైట్ ఫ్రాంక్ ఈ సందర్భంగా తెలియజేసింది.అనిశ్చిత పరిస్థితుల్లోనూ..భౌగోళిక–రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పటికీ, వడ్డీరేట్ల పెరుగుదలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నా, ఆర్థిక ఒడిదుడుకులు చోటుచేసుకుంటున్నా.. ప్రపంచంలో సంపద సృష్టి నాటకీయంగా పెరుగుతూనే ఉన్నదని ఈ రిపోర్టులో నైట్ ఫ్రాంక్ అభిప్రాయపడటం గమనార్హం. కాగా, 2021లో 5,51,435గా ఉన్న ప్రపంచ యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ జనాభా.. ఇప్పుడు 7,13,626కు చేరింది. ఇక అమెరికాలో ఇప్పుడు 914 మంది డాలర్ బిలియనీర్లున్నారని, చైనాలో 485 మంది ఉన్నట్టు నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. ఆ తర్వాత స్థానం భారత్‌దే (207)నని స్పష్టం చేసింది.

## ఇన్ఫీలో 20 వేల ఉద్యోగాలు

దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో సంస్థ రూ.8,501 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.7,033 కోట్ల లాభంతో పోలిస్తే 20.8 శాతం వృద్ధిని కనబరిచినట్టు సంస్థ వెల్లడించింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 13.4 శాతం ఎగబాకి రూ.46,402 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది.కిందటేడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.40,925 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20 వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకోబోతున్నట్టు ప్రకటించింది. ఈ నియామకాలను క్యాంపస్, ఇతర యూనివర్సిటీల నుంచి చేపట్టనున్నట్టు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి జయేశ్ సంఘరాజ్కా తెలిపారు. మరోవైపు, గతేడాది నాలుగో త్రైమాసికంలో 8,400 మంది సిబ్బంది సంస్థ నుంచి వైదొలుగుడంతో మొత్తం సంఖ్య 3,28,594కి పడిపోయారు.







## లోపాలు బయటపడడం మంచికేహర్మన్‌ప్రీత్



టీ20 ప్రపంచకప్ సమీపిస్తుండగా.. జట్టులోని లోపాలు బయటపడుతుండడం తమ మంచికే అని భారత మహిళల క్రికెట్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ అభిప్రాయపడింది. దక్షిణాఫ్రికా చేతిలో వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓడి అయిదు టీ20ల సిరీస్‌ను భారత జట్టు చేజార్చుకున్న నేపథ్యంలో హర్మన్ స్పందించింది. "గత టీ20 ప్రపంచకప్ తర్వాత మేం చాలా టీ20 సిరీస్‌లు గెలిచాం. ఈ ఒక్క సిరీస్‌లోనే మా ప్రణాళికలను సమర్థంగా అమలు చేయలేకపోయాం. తప్పులు, లోపాలు ప్రపంచకప్‌లో కాకుండా ఈ దశలో బయటపడడం మంచికే. మేం పాఠాలు నేర్చుకుని, పుంజుకోవడానికి ఇది సరైన సమయం. ఒక సారథిగా నేను ప్రతి విషయాన్నీ సానుకూలంగానే తీసుకుంటా. సిరీస్‌లో ఇంకా రెండు మ్యాచ్‌లు ఉన్నాయి. వాటిలో మెరుగైన ప్రదర్శన చేయడానికి మాకింకా అవకాశముంది'' అని హర్మన్ చెప్పింది. మూడో టీ20లో హర్మన్‌ప్రీత్ కౌర్ (66; 38 బంతుల్లో 7x4, 3x6), షెఫాలి వర్మ (64; 46 బంతుల్లో 8x4, 2x6) మెరుపులతో భారత్ 4 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు చేసినా ఓటమి తప్పలేదు.

# ఎల్‌క్లాసికో ఏకపక్షం.. ముంబైపై చెన్నై ఘనవిజయం




ఐపీఎల్‌లో ఐదుసార్లు చాంపియన్లు చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ మధ్య వాంఖడేలో గురువారం జరిగిన పోరులో సీఎస్‌కేనే విజయం వరించింది. క్రికెట్ అభిమానులు 'ఎల్‌క్లాసికో'గా పిలుచుకునే ఈ పోరును చెన్నై మొదట బ్యాట్‌తో తర్వాత బంతితో సత్తాచాటి పూర్తిగా ఏకపక్షంగా మార్చేసింది. సీఎస్‌కే నిర్దేశించిన 208 పరుగుల ఛేదనలో స్పిన్నర్లు అకీల్ హోసేన్ (4/17) నాలుగు వికెట్ల ప్రదర్శనకు తోడు నూర్ అహ్మద్ (2/23) స్పిన్ మాయాజాలానికి విలవిల్లాడిన ముంబై.. 19 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. దీంతో 103 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన చెన్నై ఐదో స్థానానికి ఎగబాకగా, ముంబై ఐదో ఓటమితో ఎనిమిదో స్థానంలో ఉంది. తిలక్ వర్మ (37), సూర్యకుమార్ (36) మినహా మిగిలినవారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. మొదట టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన చెన్నై.. శాంసన్ (54 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకంతో కదం తొక్కడంతో నిర్ణీత ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 207 పరుగులు చేసింది. ఘజన్‌ఫర్ (2/25), అశ్వని (2/37) చెరో రెండు వికెట్లు తీశారు. 11/3. భారీ ఛేదనలో 3 ఓవర్లకు ముంబై స్కోరది. తొలి ఓవర్లోనే అకీల్.. డానిష్‌ను ఔట్ చేసి వికెట్ల పతనానికి శ్రీకారం చుట్టగా రెండో ఓవర్లో ముకేశ్.. ప్రమాదకర డికాక్ (7)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. తన రెండో ఓవర్లో అకీల్.. నమన్‌నూ డకౌట్ చేయడంతో ముంబై ఆత్మరక్షణలో పడింది. అప్పట్నుంచి ఆ జట్టు లక్ష్యం దిశగా అడుగులు వేయలేకపోయింది. పవర్ ప్లేలో సూర్య, తిలక్ క్రీజులో ఉన్నా ఆ జట్టు చేసింది 29 పరుగులే. సుమారు 9 ఓవర్ల పాటు క్రీజులో ఉన్న వీరిద్దరూ పెద్దగా బ్యాట్ ఝుళిపించలేకపోవడంతో సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోయింది. అకీల్ తన రెండో స్పెల్‌కు బౌలింగ్‌కు వచ్చి ముంబై ఓటమిని ఖరారు చేశాడు. అతడు విసిరిన 11వ ఓవర్లో ఐదో బంతికి తిలక్‌ను బోల్తా కొట్టించి 73 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి ముగింపు పలికాడు. నూర్ 13వ ఓవర్ వరుస బంతుల్లో హార్దిక్ (1), రూథర్‌ఫర్డ్‌ను వెనక్కిపంపాడు. అకీల్ తన ఆఖరి ఓవర్లో సూర్యను కూడా ఔట్ చేయడంతో చెన్నై విజయం ఖాయమైంది. ఆ తర్వాత ముంబై బ్యాటర్ల పోరాటం ఆ జట్టు స్కోరుబోర్డును వంద పరుగుల మార్కును దాటించడం కోసమే సాగింది. ఈ సీజన్‌కు ముందు భారీ అంచనాలతో చెన్నైకి ట్రేడ్ అయి తొలి మూడు మ్యాచ్‌లలో విఫలమైనా తర్వాత దుమ్మురేపుతున్న చేట (శాంసన్).. ముంబైతో మ్యాచ్‌లోనూ కదం తొక్కి ఈ సీజన్‌లో రెండో శతకం బాదాడు. మిగిలిన బ్యాటర్లలో ఎవరూ 25 పరుగుల మార్కును దాటకపోయినా సంజూకు అండగా నిలిచి సీఎస్‌కే భారీ స్కోరు చేయడంలో అతడికి తోడ్పాటు అందించారు. మూడు బౌండరీలు, ఓ సిక్స్‌తో జోరు మీద కనిపించిన కెప్టెన్ రుతురాజ్ (22)ను ఘజన్‌ఫర్ మూడో ఓవర్లోనే వెనక్కి పంపినా పవర్ ప్లేలో సంజూ జోరుకు ముంబై అడ్డుకట్ట వేయలేకపోయింది.

# తండ్రికి బర్త్‌డే విషెస్.. కేక్ రుచిచూడని అర్జున్ తెందుల్కర్



క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ ఇవాళ 53వ ఏడాదిలోకి అడుగుపెట్టాడు. సచిన్‌కు ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులు, ప్రముఖులు, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. ముంబయిలోని సచిన్ నివాసం వద్ద అభిమానులు పెద్దఎత్తున వేడుకలకు హాజరయ్యారు. వారి సమక్షంలో సచిన్ కేక్ కట్ చేశాడు. అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ సరదాగా గడిపాడు. సచిన్ తనయుడు అర్జున్ తెందుల్కర్ కూడా బర్త్‌డే విషెస్ చెప్పాడు. ప్రస్తుతం అర్జున్ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టుతో ఉన్నాడు. ఆన్‌లైన్‌లోనే సచిన్‌కు శుభాకాంక్షలు చెప్పిన అర్జున్ కేక్‌ను మాత్రం తినలేదు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, అలా అతడు తినకపోవడానికి ఓ కారణముంది. ప్రస్తుతం అర్జున్ 'ఆఫ్ షుగర్' డైట్‌లో ఉన్నాడు. దీంతో కేకు రుచి కూడా చూడలేదు. స్పోర్ట్స్ ఐకాన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు "మా స్పోర్ట్స్ ఐకాన్ సచిన్ తెందుల్కర్‌కు బర్త్‌డే విషెస్. ప్రపంచ క్రికెట్‌కు మీరు అందించిన భాగస్వామ్యం అద్భుతం. ఎన్నో తరాలకు స్ఫూర్తిగా నిలిచారు. మీ అద్భుత ఆటను చూడటం మా అదృష్టం. మీ సానుభూతి క్యారెక్టర్, మానవత్వం అనిర్వచనీయం. సమాజంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందనడంలో సందేహం లేదు'' అని ఐసీసీ ఛైర్మన్ జై షా పోస్టు చేశారు. "అంతర్జాతీయంగా 664 మ్యాచులు. మొత్తం 34,357 పరుగులు. వంద సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్. ఐసీసీ వన్డే ప్రపంచ కప్ విజేత జట్టులో సభ్యుడు. లెజెండరీ క్రికెటర్ సచిన్ తెందుల్కర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు'' – బీసీసీఐ "హ్యాపీ బర్త్‌డే పాజీ.. నీతో కలిసి మైదానం పంచుకోవడం గొప్ప గౌరవం. అంతకంటే ఎన్నో అంశాలు నేర్చుకోవడం పెద్ద విషయం. క్రమశిక్షణ, మానవత్వం, ప్రేమ నిరంతరం మమ్మల్ని ప్రభావితం చేశాయి.

## నేటి నుంచే థామస్, ఊబర్ కప్



ప్రతిష్ఠాత్మక బీడబ్ల్యూఎఫ్ థామస్, ఊబర్ కప్‌లకు వేళైంది. డెన్మార్క్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ శుక్రవారం నుంచి మొదలుకానుంది. 2022 లో థామస్ కప్ విజేతగా నిలిచిన భారత జట్టు.. ఆ విజయాన్ని పునరావృతం చేయాలనే పట్టుదలతో ఉండగా ఊబర్ కప్‌లో అమ్మాయిలు ఏ మేరకు సత్తాచాటుతారనేది ఆసక్తికరం. థామస్ కప్ 2024 ఎడిషన్‌లో క్వార్టర్స్ చేరిన భారత్.. చైనా చేతిలో ఓడింది. గ్రూప్ 'ఏ'లో కెనడా, ఆస్ట్రేలియా, చైనాతో తలపడనున్న భారత్.. నేడు కెనడాతో జరుగబోయే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనుంది. సింగిల్స్ విభాగాల్లో 2022 విజయంలో కీలకంగా వ్యవహరించిన హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్, శ్రీకాంత్‌తో పాటు యువ సంచలనం ఆయుష్ శెట్టి బరిలో ఉన్నారు. డబుల్స్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్ సాత్విక్, చిరాగ్ ద్వయం గాయంతో కోలుకుని బరిలోకి దిగుతుంది. ఎంఆర్ అర్జున్, హరిహరన్ సైతం బ్యాకప్‌గా ఉన్నారు. నేడు కెనడా మ్యాచ్‌తో థామస్ కప్ వేటను ఆరంభించనున్న భారత్.. 28న ఆస్ట్రేలియాతో 30న చైనాతో ఆడుతుంది. ఇక ఊబర్ కప్‌లో భాగంగా గ్రూప్–ఏలో ఆతిథ్య డెన్మార్క్, ఉక్రెయిన్, చైనాతో భారత్ తలపడుతుంది.

## ప్రాచి, వంశిక పసిడి గురి


ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్ల పతక జోరు దిగ్విజ యంగా కొనసాగుతున్నది. గురువారం మహిళల 50మీటర్ల రైఫిల్–3 పొజిషన్ విభాగంలో యువ షూటర్ ప్రాచి గైక్వాడ్ పసిడి పతకంతో మెరిసింది. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన ఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ప్రాచి 354.6 పాయింట్లతో స్వర్ణం కైవసం చేసుకోగా, దర్యా చుప్రెస్ (354.4), ఎలెనా క్రెటీనినా (343.3) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. అంతకుముందు జరిగిన అర్హత రౌండ్‌లో 578 పాయింట్లతో భారత్ తరఫున ఏకైక షూటర్ ఫైనల్లోకి ప్రవేశించిన ప్రాచి..ప్రత్యర్థులకు దీటైన పోటీనిచ్చింది. మూడు రౌండ్లలో అంతకంతకు ఆధిక్యాన్ని పెంచు కుంటూ అగ్రస్థానం దక్కించు కుంది.మరోవైపు మహిళల జూనియర్ 10మీటర్ల ఎయిర్ పిస్టల్ తుది పోరులో భారత్‌కు చెందిన వంశిక చౌదరి (241.3) స్వర్ణ గురితో అదరగొట్టగా, సెజా ల్ కాంబ్లీ (239.6) రజత పతకాన్ని ముద్దాడింది.

# సిరీస్ బంగ్లా వశం.. మూడో వన్డేలో కివీస్ ఓటమి




సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను బంగ్లాదేశ్ 2–1తో దక్కించుకుంది. తొలి వన్డేలో ఓడినప్పటికీ రెండో మ్యాచ్‌లో పుంజుకున్న ఆ జట్టు.. గురువారం సిరీస్ విజేతను నిర్ణయించేందుకు జరిగిన మూడో పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటి 55 రన్స్ తేడాతో ప్రత్యర్థిని చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్ చేస్తూ నజ్ముల్ హోసేన్ శాంతో (105) శతకానికి తోడు లిటన్ దాస్ (76) రాణించడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 265 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో 24 ఓవర్లకు 107/3తో మెరుగ్గానే కనిపించిన కివీస్.. ముస్తాఫిజుర్ (5/43) పేస్‌కు కుదేలై 44.5 ఓవర్లలో 210 పరుగులకే కుప్పకూలింది. డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్ (75), నిక్ కెల్లీ (59) పోరాటం సరిపోలేదు.

# నైట్‌రైడర్స్ స్టేడియంలో ఒలింపిక్స్ క్రికెట్ పోటీలు




శతాబ్దకాల నిరీక్షణ అనంతరం లాస్‌ఏంజెల్స్‌లో జరుగబోయే 2028 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకున్న క్రికెట్‌ను విశ్వవ్యాప్తం చేసే పనులకు ఐసీసీ శ్రీకారం చుట్టింది. ఒలింపిక్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లను ఆడించేందుకు గాను కాలిఫోర్నియాలో పొమొనలో ఉన్న నైట్‌రైడర్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ఇందుకోసం సిద్ధం చేస్తున్నది.బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ యజమానిగా ఉన్న లాస్ ఏంజెల్స్ నైట్‌రైడర్స్ జట్టు.. అమెరికాలో జరిగే మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లో తమ హోం మ్యాచ్‌లను ఇక్కడే ఆడింది. ఇదే వేదికపై విశ్వక్రీడల్లో క్రికెట్ పోటీలను నిర్వహించనున్నారు. ఇందు కు గాను ఈ నెల 22న మైదానాన్ని పునర్నిర్మించే పనులకు ఐసీసీ శ్రీకారం చుట్టింది. ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సంజోగ్ గుప్తా, నైట్‌రైడర్స్ సీఈవో వెంకీ మైసూర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వుదయం సినిమా

MOVIE TIME!

## హీరోయిన్ల జీవనశైలి చాలా ఖరీదైనది



టాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ నిధి అగర్వాల్ ప్రస్తుతం ఒక సరైన బ్రేక్ కోసం ఆశగా ఎదురుచూస్తోంది. 'ఇస్మార్ట్ శంకర్' వంటి మాస్ హిట్ తర్వాత ఆమె కెరీర్ ఒక్కసారిగా ఊపందుకుంటుందని అందరూ భావించారు. కానీ, దురదృష్టవశాత్తూ ఆమె చేసిన ప్రయత్నాలేవీ ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కించుకుంటున్నా, బాక్సాఫీస్ వద్ద అవి ఫ్లాపులుగా మిగిలిపోతుండటంతో నిధికి అదృష్టం కలిసి రావడం లేదనే చెప్పాలి. ఇటీవల ప్రభాస్ సరసన 'ది రాజా సాబ్', పవన్ కళ్యాణ్ సరసన 'హరి హర వీర మల్లు' వంటి ప్రతిష్టాత్మక చిత్రాల కోసం ఆమె ఎంతో కష్టపడింది. అయితే, ఈ ప్రాజెక్టుల ఆశించినంత స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి. దీంతో కెరీర్ స్లో అవ్వడంతో ఆమె ప్రస్తుతం కథల ఎంపికలో ఆచి తూచి అడుగులు వేస్తోంది.

## కొణికి లక్స్
### స్కిన్ కేర్ ప్రారంభం

**హెయిర్ స్టైల్ చేయడంలో తెలుగు చిత్ర పరిశ్రమలో ఎంతో ఫేమస్ అయిన రామ్ కొణికి ఇప్పుడు కొత్తగా "కొణికి లక్స్" పేరిట స్కిన్ కేర్ ప్రారంభించడం జరిగింది. టాలీవుడ్ స్టార్ నటులకు, సెలెబ్రిటీకు హెయిర్ స్టైల్ చేయడంలో ఇప్పటికే ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నా రామ్ కొనికి ఇప్పడు డెర్మటాలజిస్ట్ డాక్టర్ అలేఖ్య రెడ్డి గారు నేతత్వంలో ఆమెతో కలిసి ఎంతో నైపుణ్యం ఉన్న వారి చేత ఎంతో ఆధునిక టెక్నాలజీ తో సర్టిఫైడ్ పరికరాల ద్వారా పర్సనల్ కేర్ తీసుకుని ప్రోటోకాల్ ప్రకారం స్కిన్ కేర్ తీసుకునే దిశగా హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్ 45లో నటి అనన్య నాగళ్ళ గారి చేతుల మీదగా సలూన్ కొణికి వద్దనే ప్రారంభించడం జరిగింది.**



అనన్య నాగళ్ళ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈరోజు 500 సినిమాలలో హెయిర్ స్టైలిస్ట్ గా చేసిన రామ్ కొణికి గారి కొణికి సెలూన్ కి వచ్చేసాను. అయితే ఇంత కాలం నుండి హెయిర్ స్టైలిస్ట్ గా చేసిన రామ్ గారు ఇప్పుడు స్కిన్ కేర్ మొదలు పెట్టారు. కొణికి లక్స్ తో ఇక నుండి చర్మానికి సంబంధించిన అన్ని క్లినికల్ ట్రీట్మెంట్స్ నిపుణులైన వైద్యుల నేతృత్వంలో స్కిన్ సంబంధిత అన్ని ట్రీట్మెంట్స్ చేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ తో పాటు ఇతర నగరాలలో కొణికి సెలూన్ ఎంతో విజయవంతంగా కొనసాగటం మనం చూస్తున్నాము. విదేశాలలో ఉండే అత్యుత్తమ ఆధునిక పరికరాలతో టెక్నాలజీ ఉపయోగించి అన్ని రకాల స్కిన్ కేర్ ట్రీట్మెంట్స్ చేస్తారు" అని అన్నారు.

## అశ్య ఫుడ్స్ ప్రొడక్ట్ లాంచ్



ఆహారం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అది ఎప్పుడూ డిమాండ్ బిజినెస్. అందుకే ఆహారంలో వాడే ప్రతి పదార్థాన్ని కల్తీ చేస్తున్నారు. ఈ రోజుల్లో కల్తీ లేని ఆహార పదార్థాలు దొరకడం కష్టం ఐపోయింది. ఇలాంటి సమయంలో అశ్య ఫుడ్స్ వారు స్వచ్ఛమైన కల్తీ లేని ఆహార పదార్థాలను మన ముందుకు తీసుకొస్తున్నారు. కల్తీలేని ఆహారాన్ని అందించాలి అనే ఆలోచన నుంచి పుట్టిందే అశ్య ఫుడ్స్. ఫౌండర్ శశిధర్ రెడ్డి కూతురు అశ్య పేరుమీద ఈ ప్రొడక్ట్స్ మార్కెట్ లోకి తీసుకొస్తున్నట్టు తెలుస్తుంది. మొదటగా ఆరు ప్రొడక్ట్స్ ని మాత్రమే పరిచయం చేస్తున్నారు. త్వరలో మరొక 22 ప్రొడక్ట్స్ ని మార్కెట్లోకి తీసుకొస్తారని తెలుస్తోంది.

నటుడు, రియల్ హీరో సోనుసూద్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న అశ్య ఫుడ్స్ ప్రొడక్ట్స్ ను ఫౌండర్ శశిధర్ రెడ్డి, కోఫౌండర్ హర్షిత వెలివాల మార్కెట్ కు పరిచయం చేస్తున్నారు. అందులో భాగంగా కారంపొడి, ఉప్పు, పసుపు, మిరియాలు, జిలకర, కిన్వా ప్రొడక్ట్స్ ను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ ప్రొడక్ట్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఫిలిమ్స్ డైరెక్ట్ వారు ఈ ఈవెంట్ ను ఆర్గనైజ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంపెనీ బ్రాండ్ అంబాసిడర్ సోనుసూద్, ఐఏఎస్ భవాని శ్రీ, డాక్టర్ గురువారెడ్డి, డా.. నాజర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, రాజ్యసభ మెంబర్ వద్దిరాజు రవిచంద్ర, ఐపీఎస్ ఆఫీసర్ రాజీవ్ త్రివేది, రోబోటిక్ సర్జన్ పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని, హై కోర్టు జడ్జ్ విజయ్ సేన్ రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కింగ్‌లో దీపిక



షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ 'కింగ్'. ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా జరుగుతోన్న షూటింగ్ షెడ్యూల్‌లో ఆమెపై యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం.

రెండోసారి తల్లి కానున్నట్లు దీపిక ఇటీవల ప్రకటించారు. దీంతో ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను తగ్గిస్తారని అంతా అనుకున్నారు. దానికి భిన్నంగా ఏప్రిల్ 21, 22 తేదీల్లో దీపిక భారీ యాక్షన్ సీన్స్ చేశారట. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ఈ పోరాట సన్నివేశాలు రూపొందించినట్లు సమాచారం. త్వరలోనే 8 మందితో కూడిన ఫైట్ సన్నివేశాన్ని కూడా సిద్ధార్థ్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

ఇసుకలో ఈ ఫైట్ తీయనున్నారట. షారుక్, దీపిక ఇద్దరూ కలిసి ఈ ఫైట్ చేయనున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మరోవైపు ఈ సినిమా విడుదలను డిసెంబర్ 24కే ఖరారు చేస్తూ టీమ్ తాజాగా కొత్త వీడియోను పంచుకుంది. దీంతో అనుకున్న సమయానికి సినిమా వస్తుందా? రాదా? అనే వార్తలకు చెక్ పడింది. క్రిస్మస్‌కు కింగ్ సందడి షురూ అంటూ అభిమానులు ఆ వీడియోను పంచుకుంటున్నారు.

## ఆర్సీ పురంలో అనుటెక్స్ ప్రారంభం
### కుటుంబ ఫ్యాషన్‌కు మరో మైలురాయి




కుటుంబ ఫ్యాషన్‌లో విశ్వసనీయ బ్రాండ్‌గా పేరుగాంచిన అనుటెక్స్ తన విస్తరణలో భాగంగా ఆర్సీ పురంలో నూతన షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మానస వారణాసి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ బ్రాంచ్ ద్వారా సంప్రదాయం, నాణ్యత, అందుబాటు ధరల సమ్మేళనాన్ని మరో ప్రాంతానికి చేరువ చేస్తోంది. 1970 నుంచి విశ్వాసానికి చిరునామా గా అనుటెక్స్ నిలుస్తుంది అని మా ప్రయాణం ఐదు దశాబ్దాలకుపైగా వినియోగదారుల విశ్వాసాన్ని సొంతం చేసుకుంది. నాణ్యత, నమ్మకం అనే విలువలపై నిర్మితమైనది అనుటెక్స్‌పై ఉంచిన నమ్మకం ఈ బ్రాండ్‌ను స్థానిక రిటైల్ రంగంలో ఒక ల్యాండ్‌మార్క్ గా నిలబెట్టింది.

**ప్రారంభోత్సవ ఆఫర్లు**

ఈ నూతన ప్రారంభాన్ని పురస్కరించుకుని అనుటెక్స్ ప్రత్యేక ప్రారంభ ఆఫర్లు, ఆకర్షణీయ డిస్కౌంట్లను అందిస్తోంది. గత 56 ఏళ్లుగా తమపై విశ్వాసం ఉంచిన వినియోగదారులకు సంస్థ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ప్రతి ఒక్కరూ ఆర్సీ పురం షోరూమ్‌ను సందర్శించి ఈ ప్రత్యేక వేడుకలో భాగస్వాములు కావాలని ఆహ్వానించింది.

## జెట్లీ ఎంటర్‌టైనర్



టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ) హేమలత పెద్దామల్లు నిర్మించిన ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తోంది. మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా కథానాయికగా తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేస్తున్నారు. వెన్నెల కిషోర్, అజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'జెట్లీ' మే 1న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రితేష్ రానా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'జెట్లీ' జర్నీ ఎప్పుడు మొదలైంది?**

2020లో కోవిడ్ సమయంలో జయేంద్ర అనే రచయితతో కలిసి ఈ కథను డెవలప్ చేశాను. అప్పటి నుంచే ఈ సినిమా చేయాలని అనుకుంటున్నాం. ఫైనల్‌గా గత నవంబర్‌లో ప్రారంభించి, ఇప్పుడు రిలీజ్‌కు తీసుకువస్తున్నాం.

**జెట్‌లీని మొదట పెద్ద హీరోతో ఇంటెన్స్ థ్రిల్లర్‌గా చేయాలనుకున్నారట?**

పూర్తిగా థ్రిల్లర్ కాకుండా, కొంత హ్యూమర్ ఉన్న థ్రిల్లర్‌గా చేయాలని అనుకున్నాం. షూటింగ్ మొత్తం ఫ్లైట్‌లోనే జరుగుతుంది. అది ఒక ఎక్స్‌పెరిమెంట్. కొందరితో మాట్లాడినప్పుడు ఈ టైంలో అలాంటి ఎక్స్‌పెరిమెంట్ అవసరమా అనే అభిప్రాయాలు వచ్చాయి. తర్వాత సత్యతో ఈ సినిమా చేయాలని అనిపించింది. 'మత్తు వదలరా' తర్వాత నాకు ఆ బడ్జెట్, మార్కెట్ స్కోప్ వచ్చింది. సత్యకి తగ్గట్టు క్యారెక్టర్ మార్చి తెరకెక్కించాం.

**సత్యకి కథ చెప్పినప్పుడు ఆయన రియాక్షన్?**

మొదట ఈ కథ చెప్పినప్పుడు ఆయన పాత్ర ఫ్లైట్ అటెండర్. తర్వాత 'నువ్వే హీరో' అని చెప్పినప్పుడు షాక్ అయ్యారు. మొదట రిస్క్ అన్నారు. కానీ నేను దీన్ని ఎలా తీస్తానో వివరంగా చెప్పిన తర్వాత చాలా ఎక్సైట్ అయ్యారు. ఆయన క్యారెక్టర్‌లో సీరియస్‌నెస్, హ్యూమర్, సస్పెన్స్.. అన్నీ ఉంటాయి.

**జెట్‌లీ టైటిల్ జస్టిఫికేషన్?**

జెట్ లీ అనే నటుడు ఉన్నారు. అలాగే కథ జెట్ లో జరుగుతుంది కాబట్టి ఇంట్రస్టింగ్ గా ఉంటుందని 'జెట్ లీ' అనే టైటిల్ పెట్టాం.

**హీరో సత్యా? వెన్నెల కిషోరా?**

అది మీరు సినిమా చూసిన తర్వాతే తెలుస్తుంది

**షూటింగ్ జర్నీ గురించి?**

ఈ సినిమా దాదాపు 80% ఫ్లైట్‌లోనే జరుగుతుంది. ఫ్లైట్ సెట్ వేసాం. ఎకానమీ, బిజినెస్ క్లాస్, కార్గో, కాక్పిట్ ఇలా ఒకే ఫ్లోర్‌పై ఐదు సెట్లు వేశాం. నేను తీసిన సినిమాల్లో ఇది చాలా టఫ్ మూవీ. దుబాయ్ నుంచి కొచ్చికి ల్యాండ్ అయ్యే జర్నీలో జరిగే కథ ఇది. యాక్షన్, థ్రిల్, హ్యూమర్..అన్నీ కలిపి మంచి ఎంటర్‌టైనర్.

## గాయపడ్డ సింహం
### 'ప్రేమకి పులిహోర' రిలీజ్



డిఫరెంట్ ఎంటర్టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం'తో అలరించబోతున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. ఇప్పటికే ఎంటర్టైనింగ్ ట్రైజర్, పాటలతో స్ట్రాంగ్ బజ్ సృష్టించింది. ఇప్పుడు మేకర్స్ ఫోర్త్ సింగిల్ ప్రేమకి పులిహోర రిలీజ్ చేశారు.

## ఓ అందాల రాక్షసి
### రీ-రిలీజ్‌కు థియేటర్లు ఇవ్వలేదు : షెరాజ్ మెహదీ



తెలుగు సినిమా పరిశ్రమలో చిన్న సినిమాలకు థియేటర్లు దక్కడం లేదని నటుడు-దర్శకుడు షెరాజ్ మెహదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు ఫిలిం చాంబర్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ, తన దర్శకత్వంలో తానే హీరోగా నటించిన 'ఓ అందాల రాక్షసి' సినిమా రీరిలీజ్‌కు కూడా థియేటర్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు .

ప్రేక్షకుల అభ్యర్థన మేరకు ఏప్రిల్ 24న ఈ చిత్రాన్ని రీరిలీజ్ చేయాలని నిర్ణయించినప్పటికీ, ముఖ్యంగా నైజాం ప్రాంతంలో ఒక్క థియేటర్ కూడా ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. "మా సినిమాకు ఈసారి కూడా థియేటర్లు ఇవ్వడం లేదు. ఇది చిన్న సినిమాలపై జరుగుతున్న అన్యాయం" అన్నారు.

తెలుగు సినిమా థియేటర్ వ్యవస్థ కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమైందని షెరాజ్ మెహదీ ఆరోపించారు. "నలుగురు రాక్షసుల చేతుల్లో సినిమా థియేటర్లు ఉన్నాయి. చిన్న సినిమాలు విడుదల కాకుండా అడ్డుకుంటున్నారు. దీనిపై నేను లీగల్‌గా పోరాటం చేస్తాను" అని స్పష్టం చేశారు.

చిన్న సినిమాల నిర్మాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని, ఇలాంటి పరిస్థితులు కొనసాగితే చిన్న సినిమా నిర్మాణం పూర్తిగా ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.

**నాకు ఏమైనా జరిగితే వాళ్లే బాధ్యులు**

తనకు వ్యక్తిగతంగా తీవ్ర మానసిక ఒత్తిడి ఎదురవుతోందని చెప్పిన షెరాజ్ మెహదీ, "నాకు ఏమైనా జరిగితే దిల్ రాజు, సురేష్ బాబు, బిజిలి, సునీల్ వంటి వారే కారణం అవుతారు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఇక ఐనాక్స్, ఏషియన్ థియేటర్ వ్యవస్థలో కూడా ముందుగా హామీ ఇచ్చినా థియేటర్లు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.

## తళుక్కుమన్న శృతి హాసన్



**వుదయం సినిమా :** లోక నాయకుడు కమల్ హాసన్ గారాలపట్టి శృతిహాసన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె కేవలం నటిగా మాత్రమే కాకుండా సింగర్‌గా కూడా మంచి గుర్తింపును సంపాదించుకుంది. తన ప్రతిభతోనే ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న శృతి, ప్రేక్షకుల్లో మంచి క్రేజ్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం 'పెద్ది' చిత్రంలో శృతిహాసన్ స్పెషల్ సాంగ్ చేయబోతుందనే వార్తలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. ఈమె రెడ్ కలర్ శారీ ధరించి, దానికి తగిన స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోయింది. ముఖ్యంగా తన నడుము అందాలు హైలైట్ అయ్యేలా స్టైలిష్ స్టిల్స్ ఇస్తూ అందరినీ ఆకట్టుకుంది.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.